www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

శనివారం | 20-12-2025 | పేజీలు: 14 | వెల (Price) : Rs. 6.50 | సంపుటి (Volume) : 23 సంచిక (Issue) : 284 | శ్రీ విశ్వావసునామసంవత్సరం, దక్షిణాయనం, హేమంతఋతువు, మార్గశిరమాసం, బహుళపక్షం, తిథి: అమావాస్య ఉ.7.12 తదుపరి పాడ్యమి, నక్షత్రం: మూల రా.1.22 తదుపరి పూర్వాషాఢ, వర్జ్యం:ఉ.7.41-9.27, రా.11.35-1.22, దుర్ముహూర్తం: ఉ.6.43-8.11, అమృతఘడియలు: రా.6.17-8.03, రాహుకాలం: ఉ. 9.00-10.30, సూర్యోదయం: 6.43, సూర్యాస్తమయం: 5.41 | గుంటూరు సిటీ

Guntur | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

పరకామణిని ప్రక్షాళన చేయండి

ఏఐ తదితర సాంకేతికతలను వినియోగించండి



రెండు దశల్లో సంస్కరణలు చేపట్టండి.. టీటీడీకి హైకోర్టు కీలక ఆదేశాలు

భద్రతా చర్యలపై 2 వారాల్లో, ఏఐ వాడకంపై 8 వారాల్లో నివేదిక సమర్పించండి

పాలకమండలికి స్పష్టీకరణ.. నిందితుడి 'ఆస్తుల' వివరాలివ్వండి : ఏసీబీకి ఆదేశం

తదుపరి విచారణ ఈ నెల 26కు వాయిదా

13



కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో చంద్రబాబు

ఢిల్లీలో అమిత్‌షా, నిర్మల, సీఆర్ పాటిల్, సోనోవాల్, పురీ, ఖట్టర్‌లతో వరుస భేటీలు

అభివృద్ధి బాటపట్టేందుకు సాయం చేయండి

విద్య, స్కిల్, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, హౌసింగ్, రోడ్లకు పూర్వోదయ నిధులివ్వండి

సాస్కీ కింద 10 వేల కోట్లు కేటాయించండి

ఉద్యాన హబ్‌గా సీమ.. 41 వేల కోట్లివ్వండి

బడ్జెట్‌లో హార్టీకల్చర్ ప్యాకేజీ ప్రకటించండి

నల్లమలసాగర్ ప్రాజెక్టుకు సహకరించండి

బెజవాడ, విశాఖ మెట్రోలను ఆమోదించండి

రాష్ట్రంలోని 65 లక్షల ఎల్‌పీజీ కనెక్షన్లను 'ఉజ్వల' పథకం పరిధిలోకి తీసుకురండి

కేంద్ర మంత్రులకు చంద్రబాబు విజ్ఞాపనలు

అమిత్‌షాతో తాజా రాజకీయాలపైనా చర్చ

అమరావతి ఇక ఆగదు

గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతాం

క్రెడాయ్ సదస్సులో చంద్రబాబు స్పష్టీకరణ

ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాం..

ఆదుకోండి!

భారీగా నిధులివ్వండి: సీఎం చంద్రబాబు

"సీమను ఉద్యాన హబ్‌గా మార్చేందుకు మూడేళ్లలో రూ.41 వేల కోట్ల ఆర్థిక సాయం అందించండి. 2026-27 బడ్జెట్‌లో సీమకు హార్టీకల్చర్ డెవలప్‌మెంట్ ప్యాకేజీని ప్రకటించండి.

రాజధాని నిర్మాణానికి రుణ సహకారం అందించిన తరహాలోనే నల్లమలసాగర్ ప్రాజెక్టుకు కూడా కేంద్రం చేయూతనందించాలి. 2026-27 బడ్జెట్‌లో ఆర్థిక సహాయం చేయండి."

\- ఆర్థిక మంత్రి నిర్మలతో చంద్రబాబు



కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలతో సమావేశమైన సీఎం చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల

న్యూఢిల్లీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తీవ్ర ఆర్థిక ఒత్తిడికి లోనవుతున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో పయనించేందుకు భారీ ఎత్తున నిధులివ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని అభ్యర్థించారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా పలువురు కేంద్ర మంత్రులతో వరుస భేటీలు నిర్వహించారు. కీలక ప్రాజెక్టులకు నిధుల మంజూరు కోరారు. తాజ్ హోటల్లో అమిత్‌షాను చంద్రబాబు కలిశారు. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. విశాఖలో ఇటీవల నిర్వహించిన పెట్టుబడుల సదస్సుకు వచ్చిన సానుకూల స్పందన, రూ.లక్షల కోట్లతో కుదుర్చుకున్న ఎంవోయూల గురించి కూడా తెలియజేశారు. జగన్ విధ్వంసక పాలనతో కుదేలైన రాష్ట్రాన్ని

మిగతా 12వ పేజీలో...

జాతీయ ప్రయోజనాల కోసమే
ప్రాజెక్టులు కడుతున్నాం!

కేంద్రం సంపూర్ణంగా సహకరించాలి 12

ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ

పోలవరం-నల్లమలసాగర్‌పైనే ప్రధాన చర్చ

ఈ ప్రాజెక్టుపై తెలంగాణ, ఇతర రాష్ట్రాలు అభ్యంతరం చెబుతున్నాయన్న సీఆర్ పాటిల్

కడలిపాలయ్యే జలాలనే వాడుకుంటాం

దీనివల్ల ఇతర రాష్ట్రాలకు నష్టమేంటన్న బాబు



'ఉపాధి'.. ఉసూరు

ఏపీ స్పీడ్‌కు కొత్త స్కీమ్ బ్రేకులు

ఎంజీ నరేగా స్థానంలో జీ రామ్ జీ

పేరుతోపాటు ప్రయోజనాల్లోనూ మార్పులు

ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు.. విభజన తర్వాతా ఏపీకి ఊరటనిచ్చిన స్కీం

గ్రామాలు అభివృద్ధి 'బాట'లోకి..

సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు, అంగన్వాడీ భవనాలు మినీ గోకులాల రూపంలో శాశ్వత ఆస్తులు

కరువు పనులు దొరకడంతో వలసలు తగ్గుముఖం

12 ఏళ్లలో రూ. 87 వేల కోట్ల ప్రయోజనం

పైసా వాటా లేకుండా రూ.52 వేల కోట్ల వేతనాలు

ఇప్పుడు రాష్ట్ర వాటా 40 శాతం భరించాల్సిందే..

(అమరావతి, ఆంధ్రజ్యోతి)

కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రాం రాం చెప్పేసింది. దాని స్థానంలో గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ (జీ రామ్ జీ) పథకాన్ని తీసుకొచ్చింది. పేరుతోపాటు అమలు తీరూ మారింది. ఇది ఏపీకి శరాఘాతమే అని నిపుణులు పేర్కొంటున్నారు. 'ఉపాధి హామీ'లో కేంద్రం నూరు శాతం వేతనాలను భరించేది. ఇప్పుడు అందులో 40 శాతం రాష్ట్రాలు భరించాలని చెప్పడంతో, ఈ పథకం మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఈ పథకం వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల్లో అత్యంత ఉపయోగకరమైన ఉపాధి హామీ పథకం మన రాష్ట్రానికి కల్పతరువనే చెప్పాలి. మొదట మన రాష్ట్రంలోనే ఉపాధి హామీ పథకాన్ని అనంతపురం జిల్లాలో 20 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం

మిగతా 11వ పేజీలో...

నరేగా ఆత్మను తీసేశారు

కొత్త చట్టంలో పనికి హామీ లేదు.. చెల్లింపులకు బాధ్యత లేదు

ఇకపై కేంద్రం ఇష్టం.. ఎవరికెన్ని నిధులివ్వాలో నిర్ణయం వారిదే

రాజకీయంగా దుర్వినియోగమయ్యే ప్రమాదం 11

రాష్ట్రాలపై భారం.. 125 రోజుల పని పక్కదారి పట్టించే ఎత్తుగడ

సామాజిక ఆర్థికవేత్త జీన్ ద్రేజ్

'యూపీఏ'లో నరేగా రూపకర్త ఈయనే



[ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ]



హలో లోకేశ్ కార్యక్రమంలో విద్యార్థులతో సెల్ఫీ తీసుకుంటున్న మంత్రి

జనవరిలో జాబ్ క్యాలెండర్ 13

ఉద్యోగాలు సాధించడానికి అకడమిక్స్‌తో ఇండస్ట్రీ అనుసంధానం

నైతిక విలువలపై చట్టం తెచ్చే యోచన చేస్తున్నాం

విద్యావంతులు, యువకులు రాజకీయాల్లోకి రావాలి

'హలో లోకేశ్'లో విద్యార్థులతో మంత్రి ముఖాముఖి

చట్టాన్ని ఉల్లంఘించినవారిని వదిలిపెట్టం

టీడీపీలో అలక జబ్బు ఉంది.. ఎమ్మెల్యేతో ఇబ్బందులు ఉంటే నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోండి

అప్పటికీ పరిష్కారం కాకపోతే నాకు చెప్పండి: లోకేశ్

ప్రజలు మెచ్చాలి

జనసేన ఎమ్మెల్యేలకు పవన్ ఉద్బోధ

నిత్యం ప్రజలకు దగ్గరగా ఉంటూ సమస్యలు పరిష్కరించండి

నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

9 మంది ఎమ్మెల్యేలతో డిప్యూటీ సీఎం ముఖాముఖి

అమరావతి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గాల్లో అభివృద్ధి, ఉపాధికి ఉన్న అవకాశాలను గుర్తించి వాటిని ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో మనం చేసిన అభివృద్ధి.. నియోజకవర్గ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోవాలనే తపనతో పని చేయాలన్నారు. పనితీరు ప్రజలు మెచ్చేలా ఉండాలని దిశానిర్దేశం చేశారు. జనసేన ఎమ్మెల్యేలతో ముఖాముఖి సమావేశాల్లో భాగంగా శుక్రవారం ఆయన 9 మందితో భేటీ అయ్యారు. వారి నియోజకవర్గాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నడుస్తున్న ప్రాజెక్టులపై చర్చించారు. 'నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఏం కావాలో తెలుసుకోవడానికి అధిక ప్రాధాన్యమివ్వాలి. అర్జీల పరిష్కారానికి పెద్ద పీట వేయాలి. ప్రతి నియోజకవర్గం ఆర్థికంగా బలోపేతం కావాలి. మౌలిక వసతుల కల్పనతో పారిశ్రామికాభివృద్ధికి అనువైన వాతావరణం కల్పించాలి. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలన సంబంధిత అంశాలతో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలి. జన సైనికులు, వీర మహిళలతో ఎప్పటికప్పుడు

మిగతా 12వ పేజీలో...

నదుల అనుసంధానంలో నల్లమల సాగర్

23న ఎన్‌డబ్ల్యూడీఏ భేటీలో ప్రతిపాదించనున్న రాష్ట్రం!

12




అమరజీవి జలధార పోస్టరును ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ 14

అమరజీవి జలధార

వాటర్‌గ్రిడ్‌కు పొట్టిశ్రీరాములు పేరు

నేడు పెరవలిలో పవన్ శంకుస్థాపన



విశాఖ రుషికొండ ఐటీ సెజ్‌లో ప్రారంభానికి సిద్ధమవుతున్న టీసీఎస్ క్యాంపస్

టీసీఎస్ వచ్చేస్తోంది!

జనవరి నెలాఖరులోగా విశాఖలో ప్రారంభం

తొలుత రెండువేల మంది ఉద్యోగులతో ఆపరేషన్స్

మిలీనియం టవర్లలో ఇంటీరియర్ పనులు పూర్తి

ఒకేరోజు తాత్కాలిక కార్యాలయం ప్రారంభం.. శాశ్వత క్యాంపస్ భూమి పూజకు సన్నాహాలు

2027 చివరికి శాశ్వత క్యాంపస్ అందుబాటులోకి

విశాఖపట్నం, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో కాగ్నిజెంట్ తర్వాత మరో ఐటీ దిగ్గజ సంస్థ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. సంక్రాంతి పండుగ ముగిసిన తరువాత జనవరి నెలాఖరులోగా కార్యాలయం ప్రారంభించడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) సిద్ధమవుతోంది. కాగ్నిజెంట్ కంటే ముందే ఈ సంస్థకు భవనం, భూమి కేటాయించినా అనివార్య కారణాలతో ఆపరేషన్లు ఆలస్యమయ్యాయి. టీసీఎస్‌కు శాశ్వత క్యాంపస్ కోసం రుషికొండ ఐటీ పార్కులోని హిల్-3పై రాష్ట్ర ప్రభుత్వం 21.6 ఎకరాలను కేటాయించింది. ఒక ఎకరం 99 పైసల చొప్పున ఇచ్చింది. ఆ ఆఫర్ చూసి కాగ్నిజెంట్ ముందుకొచ్చింది. వెనుక వచ్చినా ముందే కార్యకలాపాలు మొదలుపెట్టింది. టీసీఎస్ తన శాశ్వత క్యాంపస్‌ను 2027 చివరికి పూర్తిచేయాలని లక్ష్యంగా

మిగతా 11వ పేజీలో...

బంగ్లాదేశ్‌లో మళ్లీ అల్లర్లు

భారత వ్యతిరేక రాడికల్ సంస్థ ఇంక్విలాబ్ మంచ్ కన్వీనర్ హాదీ హత్యతో తీవ్ర ఉద్రిక్తతలు

పలు మీడియా సంస్థలపై అల్లరిమూకల దాడి

అవామీలీగ్ ఆఫీసులపై దాడులు, విధ్వంసం

హిందూ యువకుడిని కొట్టి చంపి.. చెట్టుకు వేలాడదీసి మృతదేహానికి నిప్పు 2



ఢాకాలో భారత్‌కు వ్యతిరేకంగా నిరసనకారుల ప్లకార్డు ప్రదర్శన

అధిష్ఠానం నా వైపే..

ఐదేళ్లూ నేనే సీఎం!

రెండున్నరేళ్ల తీర్మానం లేదు.. నా పదవికి ధోకా లేదు

కర్ణాటకలో బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు

ముఖ్యమంత్రి మార్పుపై ప్రకటన కోరిన విపక్ష సభ్యులపై సిద్దరామయ్య ఆగ్రహం 2

సభలో డిప్యూటీ సీఎం లేని సమయంలో వ్యాఖ్యలు

సీఎంతో ఒప్పందం నిజమే: డీకే శివకుమార్

14

మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే!

ఖరగ్‌పూర్-కటక్-విశాఖపట్నం-అమరావతి

446 కి.మీ. మేర నిర్మించేందుకు ప్రతిపాదన

రాష్ట్రమంతా 'ముస్తాబు'

నేటి నుంచి స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో అమలు

విద్యార్థుల శుభ్రతకు అందమైన కార్యక్రమం 11

పాఠశాలల్లో ప్రతి తరగతి గదిలో అద్దం, దువ్వెన

'గ్రీన్‌కార్డు లాటరీ' సస్పెండ్

వలసలపై అమెరికా అధ్యక్షుడి కఠిన నిర్ణయం 2

ఇటీవలి బ్రౌన్ వర్సిటీ కాల్పులకు గ్రీన్ కార్డుదారుడే కారణమని అనుమానం

నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ బిల్లుపై అధ్యక్షుడి సంతకం

తమిళనాడులో 97,00,000 ఓట్ల తొలగింపు!

రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 5.43 కోట్లు

ముసాయిదా జాబితా విడుదల

గుజరాత్‌లో 73 లక్షల ఓట్ల తొలగింపు: ఈసీ

గోదావరి పుష్కరాలకు రూ. 3 వేల కోట్లు!

ఏడాదిన్నర ముందుగానే ఏర్పాట్లకు సన్నాహాలు

6 జిల్లాల్లో పనులు.. 500లకు పైగా స్నాన ఘాట్లు

13

అవివాహితులైతే ఒప్పు.. వివాహితులైతే తప్పు

- సహజీవనంపై అలహాబాద్ హైకోర్టు తీర్పు
- సమాజానికి నచ్చనంత మాత్రాన చట్ట వ్యతిరేకం కాదని వ్యాఖ్య



ప్రయాగ్‌రాజ్, డిసెంబరు 19: సహజీవనం (లివ్ ఇన్ రిలేషన్‌షిప్)పై స్పష్టత ఇస్తూ అలహాబాద్ హైకోర్టు రెండు తీర్పులు వెలువరించింది. వివాహం కాని మేజర్లు కలిసి జీవిస్తే అది చట్ట వ్యతిరేకం కాదని, విడాకులు తీసుకోకుండా వివాహితులు అదే పని చేస్తే నేరంగా పరిగణించాల్సి ఉంటుందని తెలిపింది. సహజీవనం చేస్తున్న 12 మంది అవివాహిత మహిళలకు రక్షణ కల్పించాలని పోలీసులను ఆదేశించగా, మరో జంటకు మాత్రం ఆ సౌకర్యాన్ని నిరాకరించింది. ఈ సందర్భంగా సహజీవనం పరిధులను నిర్ణయిస్తూ జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ ధర్మాసనం వేరువేరు తీర్పులు ఇచ్చింది. సహజీవనం చేస్తున్న తమను కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించాలని పోలీసులను కోరినా పట్టించుకోవడం లేదంటూ 12 మంది మహిళలు విడివిడిగా దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయమూర్తి విచారణ జరిపారు. వారికి భద్రత కల్పించాలని ఆయా జిల్లాల పోలీసు అధికారులను ఆదేశిస్తూ సహజీవనంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరికీ నచ్చనంత మాత్రాన ఈ విధానాన్ని చట్టవ్యతిరేకమైనదిగా భావించలేమని తెలిపారు. "మానవ జీవన హక్కును అన్నింటికన్నా ఉన్నత స్థానంలో నిలపాల్సిన అవసరం ఉంది. వివాహం చేసుకోలేదన్న కారణంతో భారత రాజ్యాంగం పౌరులందరికీ ప్రసాదించిన ఈ ప్రాథమిక హక్కును వీరికి నిరాకరించకూడదు" అని పేర్కొన్నారు. "వారు మేజర్లు. వివాహం చేసుకోకుండానే కలిసి జీవించాలని అనుకుంటున్నారు. వారి నిర్ణయంపై తీర్పు చెప్పడం కోర్టుల పని కాదు" అని తెలిపారు. సహజీవనాలను సమాజం ఆమోదించక పోగా, నేరంగా పరిగణిస్తుందన్న విషయాన్ని న్యాయమూర్తి అంగీకరించారు. "అయితే పాశ్చాత్య భావాలను స్వాగతించడానికి భారత దేశం ఎల్లప్పుడూ తలుపులు తెరిచే ఉంటుంది. లివ్ ఇన్ రిలేషన్‌షిప్ కూడా అలాంటి భావజాలమే. ఇది కొందరికి ఇది అనైతికత ప్రవర్తన. మరికొందరికి మాత్రం అనుకూల జీవనానికి ఆమోదయోగ్యమైన మార్గం" అని జస్టిస్ వివేక్ కుమార్ సింగ్ వ్యాఖ్యానించారు.



జస్టిస్ వివేక్ సింగ్

మొదటి భార్యకు విడాకులివ్వకుండా కుదరదు

మరో కేసులో ఇదే న్యాయమూర్తి తీర్పు చెబుతూ విడాకులు తీసుకోకుండా వివాహితులు సహజీవనం చేస్తే అది చట్ట వ్యతిరేకమవుతుందని తెలిపారు. తమకు పోలీసు రక్షణ కల్పించాలంటూ సహజీవనం చేస్తున్న ఓ జంట చేసిన వినతిని తిరస్కరించారు. ఈ జంటలో పురుషునకు ఇది వరకే పెళ్లి జరిగింది. భార్య కూడా ఉంది. తాము మేజర్లమయినందున సహజీవనం చేస్తున్నామని, రక్షణ కల్పించాలని కోరారు. ఈ వాదనతో న్యాయమూర్తి ఏకీభవించలేదు. "వ్యక్తిగత స్వేచ్ఛ సంపూర్ణమైనదేమీ కాదు. భార్యకు ఉన్న చట్టబద్ధ హక్కులను తీసివేయలేరు" అని స్పష్టం చేశారు. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా సహజీవనం చేయడం కుదరదని, అలాంటి పరిస్థితుల్లో పోలీసు రక్షణ కల్పించలేమని తెలిపారు.

లోకం తీరు





స్పీకర్ ఓం బిర్లా ఇచ్చిన తేనీటి విందులో మోదీ, రాజ్‌నాథ్, ప్రియాంక

చివరి రోజూ గందరగోళమే!

- పార్లమెంటు ఉభయ సభలు నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 19: పార్లమెంటు శీతాకాల సమావేశాలు శుక్రవారం ముగిశాయి. ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడినట్లు లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ చైర్మన్ రాధాకృష్ణన్ ప్రకటించారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిబంధనలను రాష్ట్రాలకు నష్టం కలిగించే విధంగా మార్చినందుకు నిరసనగా విపక్షాలు శుక్రవారం సభా కార్యక్రమాలను జరగనీయలేదు. దాంతో ఉభయ సభలను నిరవధికంగా వాయిదా వేశారు. ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు సహా 8బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా శుక్రవారం అధికార, విపక్షానికి తేనీటి విందు ఏర్పాటు చేశారు. మూడు రోజుల విదేశీ యాత్ర ముగించుకొని వచ్చిన ప్రధాని ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రాహుల్‌జర్మనీ పర్యటనలో ఉండటంతో కాంగ్రెస్ తరపున ప్రియాంక హాజరయ్యారు.

నేషనల్ హెరాల్డ్ కేసు తీర్పుపై హైకోర్టుకు ఈడీ

న్యూఢిల్లీ, డిసెంబరు 19: నేషనల్ హెరాల్డ్ కేసుపై ట్రయల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ ఈడీ శుక్రవారం ఢిల్లీ హైకోర్టులో అప్పీలు చేసింది. ఆరోపణలకు సంబంధించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులపై ఎఫ్ఐఆర్ నమోదు కాకుండానే ఈడీ వారిపై ఛార్జిషీటు దాఖలు చేసిందని, ఇది చెల్లదని పేర్కొంటూ ట్రయల్ కోర్టు ఈ నెల 16న కేసును కొట్టివేసింది. ఈడీ ఛార్జిషీటును పరిగణనలోకి తీసుకోలేదు. ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని ఈడీ హైకోర్టులో సవాలు చేసింది.

ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..150 విమానాలు రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 19: దేశ రాజధాని న్యూఢిల్లీ, పరిసర ప్రాంతాలను శుక్రవారం పొగమంచు కమ్మేసింది. న్యూఢిల్లీ-ఎన్‌సీఆర్, నొయిడా, ఘజియాబాద్ ప్రాంతాల్లో 100 మీటర్ల దూరంలో ఉన్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి రోడ్డు రవాణాతోపాటు విమానయానంపై తీవ్ర ప్రభావం చూపింది. న్యూఢిల్లీ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించాల్సిన 152 సర్వీసులు శుక్రవారం రద్దు అయ్యాయి.

నల్సార్ వర్సిటీ ప్రొఫెసర్‌గా మాజీ సీజే గవాయ్



న్యూఢిల్లీ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో ఉన్న నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాలో మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్ రాజ్యాంగ న్యాయసూత్రాలు, సామాజిక భాగస్వామ్యంపై ఏర్పరచిన డా.బీఆర్ అంబేడ్కర్ చైర్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. నల్సార్ ఉప కులపతి శ్రీకృష్ణదేవరావు శుక్రవారం ఢిల్లీలో జస్టిస్ గవాయ్‌కు నియామక పత్రాలను అందజేశారు.

'ఎక్స్'లో ప్రధాని మోదీ హవా!

న్యూఢిల్లీ, డిసెంబరు 19: సోషల్ మీడియాలో ప్రధాని మోదీ హవా స్పష్టంగా కొనసాగుతోంది. 'ఎక్స్' సంస్థ తాజాగా చేపట్టిన 'మోస్ట్ లైక్డ్' ఫీచర్‌లో.. భారత్‌లో గత నెల రోజుల వ్యవధిలో అత్యధిక లైకులు సాధించిన 10 పోస్టుల్లో ఎనిమిది ప్రధాని ఎక్స్ ఖాతాలోనివే కావడం విశేషం. ఏ ఇతర రాజకీయ నేత పోస్టులు కూడా టాప్-10 జాబితాలో చోటు దక్కించుకోలేకపోవడం గమనార్హం. అత్యధిక లైకులు సాధించిన పోస్టుల్లో.. ఇటీవల భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోదీ భగవద్గీతను బహుమతిగా ఇవ్వడంపై చేసిన పోస్టు మొదటి స్థానంలో నిలిచింది. దీనికి 67 లక్షల వ్యూస్‌తో పాటు 2.31 లక్షలకు పైగా లైకులు వచ్చాయి.

మధ్యకోస్తాపై పొగమంచు పంజా..!

విశాఖపట్నం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఉత్తర భారతాన్ని తలపించేలా శుక్రవారం కోస్తాలోని పలు ప్రాంతాల్లో దట్టంగా పొగమంచు కురిసింది. ముఖ్యంగా మధ్య కోస్తాలోని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పొగమంచు రవాణా వ్యవస్థపై ప్రభావం చూపింది. తెల్లవారుజామున ఐదున్నర నుంచి ఉదయం పది గంటల వరకూ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గన్నవరం ఎయిర్‌పోర్టులో శుక్రవారం ఉదయం 5.30 గంటలకు విజిబులిటీ 600 మీటర్లు ఉండగా.. ఆరు గంటలకల్లా అది 50 మీటర్లకు పడిపోయింది. గంటన్నర తర్వాత మెరుగైంది. విశాఖ విమానాశ్రయంలో ఉదయం 6.30 గంటలకు 700 మీటర్ల విజిబులిటీ నమోదైంది. కాగా... అల్లూరి జిల్లా డుంబ్రిగుడలో 4.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరో నాలుగైదు రోజులపాటు రాష్ట్రంలో పొగమంచు, చలి తీవ్రత ఉంటాయని వాతావరణ అధికారి సముద్రాల జగన్నాథకుమార్ తెలిపారు.



మహేశ్ బ్యాంకు బోర్డు సభ్యులతో కలెక్టర్ హరిచందన

'మహేశ్ బ్యాంకు' చైర్మన్‌గా మురళీమనోహర్

హైదరాబాద్ సిటీ/బర్కత్‌పుర, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఏపీ మహేశ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు చైర్మన్‌గా మురళీమనోహర్ పలోడ్, వైస్ చైర్మన్‌గా గోవింద్ నారాయణ్ రాఠీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం నాడు హైదరాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ హరిచందన దాసరి సమక్షంలో ఈ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు మురళీమనోహర్, గోవింద్ మాత్రమే నామినేషన్లు వేయడంతో, సభ్యులందరి మద్దతుతో వీరి ఎన్నిక ఏకగ్రీవమైంది.

ఢిల్లీలో ఓ మాట... గల్లీలో మరో మాట: పల్లా

విశాఖపట్నం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): 'పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ)పై జగన్ రాజకీయ నాటకం ఆడుతున్నారు. ఢిల్లీలో ఓ మాట, గల్లీలో మరో మాట మాట్లాడడం జగన్ నైజం' అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. 'పీపీపీకి మద్దతిస్తే అరెస్టు చేస్తామనడం ప్రజాస్వామిక వ్యవస్థపై ప్రత్యక్ష దాడి. ఢిల్లీలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఎదుట పీపీపీ మోడల్‌కు వైసీపీ ఎంపీలు మద్దతు పలికారు. రాష్ట్రానికి వచ్చాక దానికి వ్యతిరేకంగా ఫేక్ ఉద్యమాలు చేస్తున్నారు. ఇది జగన్ రాజకీయ నాటకానికి నిదర్శనం. పారిశ్రామికవేత్తలను బెదిరించడం జగన్ అరాచకత్వానికి పరాకాష్ఠ అని అన్నారు.

'గ్రీన్‌కార్డు లాటరీ' సస్పెండ్

నేచురలైజ్డ్ అమెరికన్ల పౌరసత్వాల తొలగింపునకు అధికారులకు టార్గెట్లు

- వలసలపై ట్రంప్ మరో కఠిన నిర్ణయం

వాషింగ్టన్, డిసెంబరు 19: అమెరికాకు ఇతర దేశాల పౌరుల వలసలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్.. మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రీన్‌కార్డు లాటరీ విధానాన్ని సస్పెండ్ చేశారు. అధ్యక్షుడి ఆదేశంతో గ్రీన్‌కార్డు లాటరీ ప్రోగ్రామ్‌ను నిలిపేయాలని అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్)కు ఆదేశాలిచ్చినట్లు హోంలాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోయెమ్ గురువారం ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఇటీవల బ్రౌన్ యూనివర్సిటీ తోపాటు ప్రఖ్యాత మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఐటీ)లో కాల్పులు చోటుచేసుకున్నాయి. బ్రౌన్ వర్సిటీ కాల్పుల్లో ఇద్దరు విద్యార్థులు మరణించగా, 9 మంది గాయపడ్డారు. ఎంఐటీలో ఓ ప్రొఫెసర్ చనిపోయారు. ఈ కాల్పులకు పాల్పడింది పోర్చుగల్‌కు చెందిన నెవిస్ వాలెంటీ (48) అని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆ తర్వాత అతడు కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు గ్రీన్‌కార్డు లాటరీ ప్రోగ్రామ్ ద్వారానే గ్రీన్‌కార్డు సంపాదించి అమెరికాలో శాశ్వతంగా నివాసం ఉంటున్నట్లు గుర్తించారు. ఈ ఘటన నేపథ్యంలోనే ట్రంప్ ఈ ప్రోగ్రామ్‌ను సస్పెండ్ చేసినట్లు భావిస్తున్నారు.

ఏమిటీ గ్రీన్‌కార్డు లాటరీ ప్రోగ్రామ్?

అమెరికాలో శాశ్వతంగా నివాసం ఉండేందుకు విదేశీయులకు ఇచ్చేదే ఈ గ్రీన్‌కార్డు. అయితే, కొన్ని దేశాల పౌరుల వద్దనే ఈ కార్డులు అధికంగా ఉన్నాయని గుర్తించిన అమెరికా ప్రభుత్వం.. ఆ దేశంలో తక్కువ పౌర ప్రాతినిధ్యం ఉన్న దేశాలకు ఈ కార్డులు అధికంగా జారీచేసేందుకు ఈ లాటరీ



ప్రోగ్రామ్‌ను తీసుకొచ్చింది. 'డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్'లో భాగంగా ఏటా 50 వేల గ్రీన్‌కార్డులను లాటరీ ద్వారా జారీచేస్తుంటారు. వీటిని పొందేవారిలో అధికంగా ఆఫ్రికా దేశాలవాళ్లు ఉంటారు. లాటరీలో పేరు వచ్చినవాళ్లు నిర్ణీత సమయంలోపు గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ లాటరీ విధానాన్ని ట్రంప్ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. లాటరీ వల్ల అమెరికాకు ఉపయోగపడే నిపుణులకు కాకుండా.. విద్రోహ చర్యలకు పాల్పడే వారికి కార్డులు దక్కుతున్నాయని వాదిస్తున్నారు.

పౌరసత్వాల తొలగింపునకు టార్గెట్

విదేశీ పౌరులు అమెరికాలోకి అడుగు పెట్టకుండా కఠిన ఆంక్షలు విధిస్తున్న ట్రంప్.. అమెరికా పౌరుల పౌరసత్వాలను కూడా తొలగించే చర్యలు ప్రారంభించారు. 'నేచురలైజ్డ్ అమెరికన్స్'కు సంబంధించిన పౌరసత్వ దరఖాస్తులను పునఃపరిశీలించి, నెలకు 100 నుంచి 200 వరకు పౌరసత్వాలను రద్దు చేయాలని ట్రంప్ ప్రభుత్వం ఇమిగ్రేషన్ లిటిగేషన్ కార్యాలయాలకు మంగళవారం ఆదేశాలు జారీచేసినట్లు న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రచురించింది.

హెచ్1బీ కోసం లంచాలిస్తున్న భారతీయులు: మహవాష్ సిద్ధిఖీ

హెచ్1బీ వీసాలు దక్కించుకొనేందుకు భారతీయులు లంచాలు ఇస్తున్నారని భారత సంతతి అమెరికా దౌత్య అధికారి మహవాష్ సిద్ధిఖీ ఆరోపించారు. చెన్నైలోని అమెరికా కాన్సులేట్‌లో జూనియర్ అధికారిణిగా పనిచేస్తున్నప్పుడు తనకు ఈ అనుభవం ఎదురైందని చెప్పారు. హెచ్1బీ వీసాల దుర్వినియోగాన్ని అడ్డుకొనేందుకు మొత్తం ఆ వీసాల జారీనే నిలిపేసి నిబంధనలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని వలసల వ్యతిరేక మేధో సంస్థ సెంటర్ ఫర్ ఇమిగ్రేషన్ స్టడీస్‌కు రాసిన లేఖలో సూచించారు. ఇదిలా ఉండగా, 2026 సంవత్సరానికి సంబంధించిన నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ బిల్లుపై అధ్యక్షుడు ట్రంప్ గురువారం సంతకం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా ఆధిపత్యానికి చెక్ పెట్టేందుకు భారత్‌తో నిరంతరం సంప్రదింపులు జరిపే వ్యవస్థను ఏర్పాటుచేసి, నిర్వహించాలని అమెరికా విదేశాంగ మంత్రికి సూచించే నిబంధన ఈ చట్టంలో పొందుపర్చారు.

నేచురలైజ్డ్ అమెరికన్స్ అంటే.. విదేశాల్లో పుట్టి చట్టబద్ధంగా అమెరికా పౌరసత్వం పొందినవారు. ఈ రకం పౌరులు ప్రస్తుతం అమెరికాలో 2.6 కోట్ల మంది ఉన్నారు. 2024 సంవత్సరంలోనే 8 లక్షల మంది అమెరికా పౌరులుగా ప్రమాణం చేశారు. వీరిలో కూడా మెక్సికో, భారత్, ఫిలిప్పైన్స్, డొమినిక్ రిపబ్లిక్, వియత్నాంలలో పుట్టినవారే అధికం.

బెట్టింగ్ యాప్ కేసులో యువీ, సోనూసూద్ ఆస్తుల జప్తు

- జాబితాలో రాబిన్ ఉతప్ప, నేహా శర్మ ఊర్వశి రౌతేలా, మిమి చక్రవర్తి కూడా..
- రూ.7.9 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్





న్యూఢిల్లీ, డిసెంబరు 19: బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్పతో పాటు బాలీవుడ్ నటులు సోనూసూద్, నేహా శర్మ ఆస్తుల్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) జప్తు చేసింది. ఈ జాబితాలో ఊర్వశి రౌతేలా తల్లి, టీఎంసీ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా కూడా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే వీరిని ఈడీ విచారించగా.. తాజాగా రూ.7.9 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. వాటిలో యువీకి చెందిన రూ.2.5 కోట్లు, ఊర్వశి రౌతేలా తల్లికి సంబంధించిన 2.02 కోట్లు, నేహ శర్మ 1.26 కోట్లు, సోనూసూద్ కోటి, మిమి చక్రవర్తి 59 లక్షలు, హజ్రా 47 లక్షలు, రాబిన్ ఉతప్పకు చెందిన రూ.8.26 లక్షల విలువైన స్థిర, చరాస్తులున్నాయి. చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లతో ముడిపడి ఉన్న ఈ మనీ లాండరింగ్ కేసు విలువ రూ.1,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారిక వర్గాలు తెలిపాయి. 1ఎక్స్‌బెట్ యాప్ నిర్వాహకులపై పలు రాష్ట్రాల పోలీసులు నమోదు చేసిన కేసుల ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లకు చెందిన రూ.11.16 కోట్ల విలువైన ఆస్తులను కూడా అటాచ్ చేసిన సంగతి తెలిసిందే..

బంగ్లాదేశ్ మళ్లీ అగ్నిగుండం

విద్యార్థి నాయకుడు హాదీ హత్యతో తీవ్ర ఉద్రిక్తతలు

- హిందూ యువకుడిని కొట్టి చంపిన మూకలు
- చెట్టుకు వేలాడదీసి మృతదేహానికి నిప్పు

ఢాకా, న్యూఢిల్లీ, డిసెంబరు 19: బంగ్లాదేశ్ మరోసారి అగ్నిగుండమైంది. ఢాకాలో ఈ నెల 12న గుర్తు తెలియని వ్యక్తుల కాల్పుల్లో గాయపడిన భారత వ్యతిరేక రాడికల్ సంస్థ ఇంక్విలాబ్ మంచ్ కన్వీనర్, విద్యార్థి నాయకుడైన షరీఫ్ ఉస్మాన్ హాదీ(32) గురువారం సింగపూర్‌లో మృతి చెందడంతో బంగ్లాదేశ్‌లో పలు చోట్ల తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆందోళనకారులు చత్తోగ్రామ్‌లోని భారత అసిస్టెంట్ హైకమిషన్ కార్యాలయాన్ని ముట్టడించారు. భారత్‌తో పాటు మాజీ ప్రధాని షేక్ హసీనాకు చెందిన అవామీలీగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పలు మీడియా సంస్థల కార్యాలయాలకు నిప్పు పెట్టారు. షేక్ హసీనా తండ్రి, బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముజిబీర్ రహమాన్ నివాసం(మ్యూజియం)తో పాటు, అవామీలీగ్ కార్యాలయాలను ధ్వంసం చేశారు. దైవదూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఓ హిందూ యువకుడిని కొట్టి చంపి చెట్టుకు వేలాడదీసి నిప్పుపెట్టారు. ఢాకా, చిట్టగాంగ్, రాజ్‌షాహి తదితర జిల్లాల్లో హైవేలను దిగ్బంధించారు. అల్లరిమూకలు పలు మీడియా సంస్థలపై దాడులు చేశాయి. ఢాకాలోని కవ్రాన్ బజార్‌లో ఉన్న డెయిలీ స్టార్ పత్రికా కార్యాలయానికి దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది తీవ్రంగా శ్రమించి 25 మంది జర్నలిస్టులను కాపాడారు. ఆందోళనకారులు బెంగాలీ పత్రిక ప్రోథోమ్ అలో కార్యాలయంపై కూడా దాడికి పాల్పడ్డారు. న్యూఏజ్ పత్రిక ఎడిటర్ కబీర్‌పై దుండగులు దాడి చేయడంతో బంగ్లాదేశ్‌లోని పలు మీడియా సంస్థలు తమ కార్యకలాపాలను శుక్రవారం నిలిపివేశాయి.

దైవ దూషణకు పాల్పడ్డాడని..

దైవదూషణకు పాల్పడ్డాడంటూ ఢాకాలో ఆందోళనకారులు దీపూ చంద్రదాస్ అనే హిందూ యువకుడిని కొట్టి చంపారు. అనంతరం మూమెన్‌సింగ్ హైవేపై ఓ చెట్టుకు వేలాడదీసి నిప్పుపెట్టారు. మరోవైపు హిందూ యువకుడిపై మూకదాడి, హత్య ఘటనను బంగ్లాదేశ్ ప్రభుత్వం ఖండించింది. ఆందోళనకారులు హింసాత్మక చర్యలకు పాల్పడవద్దని సూచించింది. అటు బంగ్లాదేశ్‌లో భారత హైకమిషన్ అడ్వైజరీ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని భారతీయులకు సూచించింది. అత్యవసర సాయం కోసం హైకమిషన్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించింది.



షరీఫ్ ఉస్మాన్ హాదీ(ఫైల్)



ఢాకాలో రోడ్లపైకి వచ్చిన ఆందోళనకారులు

పోలీసుల అదుపులో షూటర్ ఫైసల్ కరీం

భారత్‌ను తీవ్రంగా వ్యతిరేకించే షరీఫ్ ఉస్మాన్ హాదీ ఇటీవల గ్రేటర్ బంగ్లా పేరిట భారత ఈశాన్య రాష్ట్రాలను, పశ్చిమబెంగాల్‌ను కలిపి మ్యాప్ రూపొందించి ప్రదర్శించడం కలకలం రేపింది. గత ఏడాది జులైలో షేక్ హసీనాను గద్దె దించిన విద్యార్థుల ఉద్యమంలో హాదీది కీలక పాత్ర. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జరిగే ఎన్నికల్లో ఢాకా-8 నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న హాదీపై ఈ నెల 12న ఢాకాలో పట్టపగలే ఫైసల్ కరీం అనే యువకుడు కాల్పులు జరిపినట్లు పోలీసులు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన హాదీని మెరుగైన వైద్యం కోసం సింగపూర్‌కు తరలించినా లాభం లేకుండా పోయింది. కరీంను, అతడికి సహకరించిన పలువురిని పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. సుమారు 20 మందికి హాదీపై కాల్పుల ఘటనతో సంబంధం ఉందని పోలీసులు తెలిపారు.

తమిళనాడులో 97 లక్షల ఓట్ల తొలగింపు!

- రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 5.43 కోట్లు
- ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల
- గుజరాత్‌లో 73 లక్షల ఓట్ల తొలగింపు: ఈసీ

న్యూఢిల్లీ, డిసెంబరు 19: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తమిళనాడులో 97,37,832 మంది ఓటర్ల పేర్లను తొలగించినట్లు ఆ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చనా పట్నాయక్ తెలిపారు. తమిళనాడు ఓటర్ల ముసాయిదా జాబితాను ఆమె శుక్రవారం విడుదల చేశారు. తొలగింపుల అనంతరం రాష్ట్రంలో మొత్తం ఓటర్ల సంఖ్య 5,43,76,755కు చేరిందని చెప్పారు. వీరిలో పురుషులు 2.66 కోట్ల మంది కాగా, మహిళా ఓటర్లు 2.77 కోట్ల మంది ఉన్నారని పేర్కొన్నారు. ఎస్ఐఆర్ చేపట్టడానికి ముందు రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య దాదాపు 6.41 కోట్లు అని చెప్పారు. తాజాగా తొలగించిన వారిలో 26.94 లక్షల మంది మృతి చెందగా, 66.44 లక్షల మంది ఓటర్లు శాశ్వతంగా వేరే చోటుకు మారడం లేదా వలస వెళ్లారని, మరో 3,39,278 మంది పేర్లు ఒకటి కంటే ఎక్కువచోట్ల నమోదయ్యాయని (డూప్లికేట్) అర్చన వెల్లడించారు. మరోవైపు, కేరళ, ఉత్తర ప్రదేశ్(యూపీ) రాష్ట్రాల్లో చేపట్టిన ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ గడువును పొడిగించాలన్న డిమాండ్లను సానుభూతితో పరిగణించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి(ఈసీ) సుప్రీంకోర్టు సూచించింది. ఈ వ్యవహారంపై ఈ నెల 31లోగా నిర్ణయం తీసుకోవాలని కోరింది.

అధిష్ఠానం నా వైపే.. ఐదేళ్లూ నేనే సీఎం!

- రెండున్నరేళ్ల తీర్మానం లేదు
- శాసనసభలో సిద్దరామయ్య



బెంగళూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): 'అధిష్ఠానం నా వైపే ఉంది. నేనే ఐదేళ్ల సీఎంగా ఉంటా. రెండున్నరేళ్ల తీర్మానం అనేది లేదు. నాకు రాజకీయ నిరాసక్తత అనేది ఉండదు. ఇప్పుడూ నేనే, భవిష్యత్తులో నేనే సీఎం' అని కర్ణాటక సీఎం సిద్దరామయ్య కుండ బద్దలు కొట్టారు. బెళగావిలో జరుగుతున్న శాసనసభ శీతాకాల సమావేశాల చివరి రోజు శుక్రవారం డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సభలో లేని సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉత్తర కర్ణాటక సమస్యలపై సభలో చర్చకు సీఎం వివరణ ఇస్తున్న సమయంలో ప్రతిపక్ష నేత అశోక్‌తోపాటు పలువురు సీఎం మార్పు అంశాన్ని ప్రస్తావించారు. 'ఐదేళ్లు మీరే సీఎం అని ప్రకటించండి' అని డిమాండ్ చేశారు. దీంతో సీఎం సిద్దరామయ్య ఆగ్రహానికి గురయ్యారు. బీజేపీ కర్ణాటకలో ఎప్పటికీ అధికారంలోకి రాదన్నారు. తన పదవికి ఢోకా లేదన్నట్టు వ్యాఖ్యలు చేశారు. అంతలోనే అశోక్ మాట్లాడుతూ.. 'మీరు సీఎంగా 2023లో ప్రమాణం చేసినప్పుడు.. రెండున్నరేళ్లు అని రాసి ఇచ్చారేమో ఒకసారి పరిశీలించుకోండి' అని సూచించారు. అందుకు సీఎం స్పందిస్తూ, 'మేం బాగున్నాం. మాది హైకమాండ్ పార్టీ. అధిష్ఠానం నావైపు ఉంది. వారు ఏం తీర్మానం చేస్తారో దాని ప్రకారం నడుచుకుంటాం' అని తెలిపారు. సీఎం వ్యాఖ్యలపై ప్రతిపక్ష బీజేపీ సభ్యుడు సునీల్ కుమార్‌తోపాటు పలువురు స్పందించారు. 'తొలుత నేనే సీఎం అన్నారు. ఇప్పుడు అధిష్ఠానం నిర్ణయం అంటున్నారు' అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లు అని ఎక్కడా చెప్పలేదని, అటువంటి తీర్మానం ఏదీ లేదన్న సిద్దరామయ్య.. నేడు, రేపు ముఖ్యమంత్రిని తానే అని స్పష్టం చేశారు.

ఒప్పందం నిజమే: డీకే

సిద్దరామయ్యతో తనకు ఒప్పందం జరిగిందని, అందుకు అనుగుణంగా ఇద్దరం కలసి అధిష్ఠానాన్ని ఒప్పించామని డిప్యూటీ సీఎం శివకుమార్ తెలిపారు. ఉత్తరకన్నడ జిల్లా గోకర్ణ ఆలయంలో ఆయన శుక్రవారం పూజలు నిర్వహించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. సిద్దరామయ్య ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగరని తానెప్పుడూ చెప్పలేదన్నారు. అధిష్ఠానం నిర్ణయం మేరకు ఆయన సీఎం అయ్యారని తెలిపారు. అధిష్ఠానం సూచనలకు అనుగుణంగా చర్చలు జరిపి కలసి ముందుకెళ్తామని స్పష్టంచేశారు.

'బోండీ బీచ్' హంతకుడు ఆరుసార్లు భారత్‌కు రాక!

చివరిసారిగా 2018లో వచ్చివెళ్లిన సాజిద్

న్యూఢిల్లీ/హైదరాబాద్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆస్ట్రేలియాలోని సిడ్నీలో బోండీ బీచ్‌లో కాల్పులు జరిపి 15మంది మృతికి కారణమైన సాజిద్ అక్రమ్ భారత పర్యటనలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన సాజిద్ 1998లో డిగ్రీ పూర్తయ్యాక విద్యార్థి వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. 2000 సంవత్సరంలో అక్కడే యూరప్‌కు చెందిన వెనెసాను వివాహం చేసుకొని పార్ట్‌నర్ వీసా పొందాడు. ఆస్ట్రేలియాలో పర్మినెంట్ రెసిడెన్సీ(పీఆర్) వీసా కోసం సాజిద్ 27 సార్లు దరఖాస్తు చేసుకున్నా.. పొందలేకపోయాడు. అతనికి రెసిడెంట్ రిటర్న్ వీసా మాత్రమే లభించింది. ఆస్ట్రేలియాకు వెళ్లాక సాజిద్ ఐదుసార్లు భారత్‌కు వచ్చి వెళ్లినట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. తొలిసారి 2003లో భార్య వెనెసాతో కలిసి భారత్‌కు వచ్చిన సాజిద్.. ఇక్కడ ముస్లిం పర్సనల్ లా ప్రకారం ఆమెను మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. 2004లో తన కుమారుడిని బంధువులకు చూపించేందుకు వచ్చాడు. 2006లో తన తండ్రి మరణించడంతో వచ్చాడు. తిరిగి 2012లోనూ భారత్‌కు వచ్చివెళ్లాడు. ఇక చివరిసారిగా 2018లో హైదరాబాద్‌లో తనకు వారసత్వంగా వచ్చిన ఆస్తులను విక్రయించేందుకు వచ్చాడు. తద్వారా వచ్చిన డబ్బుతో సాజిద్ ఆస్ట్రేలియాలో ఇల్లు కొనుగోలు చేశాడు.

మల్లన్న సేవలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్



శ్రీశైల మల్లన్న ఆలయంలో కుటుంబ సభ్యులతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్

శ్రీశైలం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ శుక్రవారం దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకోవడం తన పూర్వ జన్మ సుకృతమని, ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. దేవస్థానంలో కొలువై ఉన్న శక్తిపీఠంతో పాటు శివయ్య ఆశీస్సులు పొందడం ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. అనంతరం 'జై భారత్.. జై హింద్..' అంటూ సీఈసీ నినదించారు. అంతకుముందు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వివేక్ యాదవ్, నంద్యాల కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఈఓ శ్రీనివాసరావు తదితరులు సీఈసీ జ్ఞానేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం తెల్లవారుజామున జరిగే ప్రత్యేక పూజల్లో జ్ఞానేశ్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొంటారని ఆలయ అధికారులు వెల్లడించారు.

ప్రమాదంలో వ్యక్తి బ్రెయిన్ డెడ్

» అవయవదానం చేసిన కుటుంబసభ్యులు



శ్రీనివాసులురెడ్డి

వి.కోట, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి అవయవాలను కుటుంబీకులు దానం చేశారు. చిత్తూరు జిల్లా వి.కోట మండలం చింతల ఎల్లాగరంకు చెందిన శ్రీనివాసులురెడ్డి (61) సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తూ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. బెంగళూరులో నివాసం ఉంటున్న ఆయన కారులో కర్ణాటకలోని రాజుపేటరోడ్డు వద్దకు చేరుకున్నారు. తర్వాత అక్కడి నుంచి మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి బయల్దేరాడు. ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ప్రమాదవశాత్తూ ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. శ్రీనివాసులురెడ్డికి తలకు గాయాలై అపస్మారక స్థితికి చేరుకోగా వెంటనే చికిత్స నిమిత్తం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. నాలుగు రోజులుగా చికిత్సకు ఆయన స్పందించడం లేదని, బ్రెయిన్ డెడ్ అయినట్టు వైద్యులు ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన అవయవాలను దానం చేయడానికి కుటుంబీకులు అంగీకరించారు. శ్రీనివాసులురెడ్డి కళ్లు, గుండె, మూత్రపిండాలు, కాలేయం, ప్యాంక్రియాస్‌లను వైద్యులు సేకరించారు. గురువారం రాత్రి పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాన్ని అప్పగించినట్టు కుటుంబీకులు తెలిపారు.

ఈ-డిప్‌లో టోకెన్లు రాలేదా!

» 2 నుంచి 8 వరకు ఏ రోజైనా శ్రీవారిని దర్శించుకోవచ్చు

» వైకుంఠద్వార దర్శన రిజిస్ట్రేషన్ భక్తులకు టీటీడీ మెసేజ్‌లు

తిరుమల, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ-డిప్ విధానంలో టోకెన్లు రాకపోయినప్పటికీ జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు ఎప్పుడైనా శ్రీవారి దర్శనం చేసుకోవచ్చంటూ టీటీడీ భక్తులకు మెసేజ్‌లు పంపుతోంది. ఈ నెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు తిరుమలలో పది రోజుల పాటు వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్నాయి. 30న వైకుంఠ ఏకాదశి, 31న ద్వాదశి, జనవరి 1వ తేదీకి సంబంధించిన మూడు రోజుల సర్వదర్శన టోకెన్లను నవంబరు 27వ తేదీన ఈ-డిప్ విధానంలో విడుదల చేసింది. 2వ తేదీన 1.76 లక్షల మందిని ఈ-డిప్ ద్వారా ఎంపిక చేసింది. రిజిస్ట్రేషన్ చేసుకుని టోకెన్లు పొందలేకపోయిన మిగిలిన భక్తులు జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు ఎప్పుడైనా తిరుమలకు వచ్చి సర్వదర్శనం క్యూలైన్‌లో వెళ్లి స్వామిని దర్శనం చేసుకోవచ్చు. ఈ విషయాన్ని ఆయా భక్తుల ఈ మెయిళ్లు, సెల్‌ఫోన్ నెంబర్లకు టీటీడీ మెసేజ్ పంపుతోంది.

ANDHRA PRADESH POWER DEVELOPMENT COMPANY LIMITED

E-PROCUREMENT NOTIFICATION

APPDCL- invites Tenders for the following supplies at SDSTPS through APGENCO e-Procurement Platform.

1.	610002127	Supply of various sizes of seamless CS pipes for wet ash system of AHP/Stage-I&II/SDSTPS.
2.	610002136	Supply of APH Baskets of Type: Vertical Inverted 50 Tri-sector, Model: VI-76(88") SMR Tri-sector for Unit-I&II Boilers at SDSTPS.

For Further details, please visit: www.apgenco.gov.in OR https://etender.apgenco.gov.in **Sd/- CHIEF GENERAL MANAGER**

DIPR RO No.4687PP/CL/ADVT/1/1/2021-22, Date:19.12.2025

NATIONAL CENTRE FOR SUSTAINABLE AQUACULTURE (NaCSA)

(MPEDA, Ministry of Commerce & Industry, Govt. of India)
3rd Floor, Integrated Office Complex, R.S. No. 130 of Agriculture Market Committee, Narasayya Agraharam, Bhimavaram, West Godavari District, Andhra Pradesh - 534 201. Phone: 08816-235064, 235065. E-mail: nacsa@mpeda.gov.in

WALK-IN INTERVIEW

NaCSA invites eligible candidates to attend a Walk-in Interview for the position of NaCSA Cluster of Excellence (NaCE) Coordinator on temporary basis in the state of Andhra Pradesh on 6th January 2026; 10.30 AM at the 3rd Floor, Integrated Office Complex, R.S. No. 130 of Agriculture Market Committee, Narasayya Agraharam, Bhimavaram, West Godavari District, Andhra Pradesh - 534 201.

For details, please visit:
www.mpeda.gov.in or www.nacsampeda.org.in

SAINIK SCHOOL, KORUKONDA

An Autonomous Body under Ministry of Defence, Government of India Dist. Vizianagaram (A.P) Pin : 535214, Phone : 08922-246150. Website : www.sainikschoolkorukonda.org

RECRUITMENT OF LAB ASSISTANT PHYSICS ON CONTRACTUAL BASIS FOR A PERIOD OF ONE YEAR

Applications in (Prescribed format) complete in all respects along with DD Rs.500/- (UR) & Rs.250/- (SC/ST (Bank Code No.2791) (Non-refundable) drawn in favour of "Principal, Sainik School Korukonda" payable at SBI, Sainik School Korukonda branch must reach Principal, Sainik School Korukonda within 21 DAYS from the date of publication of the advertisement in Employment News.
Details of the advertisement are available in Employment News and our school website www.sainikschoolkorukonda.org.

Principal, Sainik School Korukonda

SAINIK SCHOOL, KORUKONDA

An Autonomous Body under Ministry of Defence, Government of India Dist. Vizianagaram (A.P) Pin : 535214, Phone : 08922-246150. Website : www.sainikschoolkorukonda.org

CANCELLATION NOTICE
WALK - IN - INTERVIEW
TWO TGT MATHEMATICS ON CONTRACTUAL BASIS FOR A PERIOD OF ONE YEAR

REFERENCE IS MADE TO THE ADVERTISEMENT PUBLISHED ON **09TH DECEMBER 2025 IN THE ANDHRA JYOTHI & TIMES OF INDIA, WALK-IN-INTERVIEW** FOR **TWO TGT MATHEMATICS ON CONTRACTUAL BASIS** ON **22 DEC 2025** IS HEREBY CANCELLED DUE TO ADMINISTRATIVE REASONS

Principal, Sainik School Korukonda

నిజామ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

(రాష్ట్ర చట్టం క్రింద నెలకొల్పబడిన విశ్వవిద్యాలయం)
పంజాగుట్ట, హైదరాబాద్ 500082, తెలంగాణ, ఫోన్: 040-23489000/9244, 040-23396552, ఫ్యాక్స్: 040-23310076, వెబ్‌సైట్: www.nims.edu.in

Rc.No.Plng II/20/2024/TCU/Newspapers తేది: .12.2025

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ తెలిపిన ఎక్విప్‌మెంట్స్/ ఐటమ్స్ కోసం NIMS వెబ్‌సైట్ (www.eprocurement.telangana.gov.in) ద్వారా ప్లానింగ్ సెక్షన్ నుండి బిడ్లు కోరబడుచున్నవి: 1) **బయోకెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్‌కు ఎక్విప్‌మెంట్ జెల్ ఎలక్ట్రోఫోర్సిస్ సేకరణ, 2) సర్జికల్ దయాథెర్మి సేకరణ, 3) బెంచ్‌టాప్ నెక్స్ట్ జనరేషన్ సీక్వెన్సర్ సేకరణ.** పూర్తి టెండరు స్పెసిఫికేషన్లు, అనుబంధములు, సవరణ, ముందస్తు అర్హతాప్రమాణాలు, గడువు తేదీలు, రెగ్యులర్ అప్‌డేట్లు మరియు టెండరులో పాల్గొనుటకు పైన ఇవ్వబడిన వెబ్‌సైట్‌ను దర్శించవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది. **సం/- ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్**

DIPR RO No.12250-PP/CL/ADVT/1/2025-26, తేది: 19.12.2025

Bharat Petroleum Corporation Limited
(A Govt. of India Enterprise)
Shaping The Future

మార్కెటింగ్ డీ-అరోమటైజ్డ్ సాల్వెంట్స్ కోసం రీ-సెల్లర్ నియామకం – ఐ & సి బిజినెస్ యూనిట్

మరిన్ని వివరాల కోసం, దయచేసి మా వెబ్‌సైట్ www.bharatpetroleum.in ను ఈ క్రింది మార్గంలో సందర్శించండి - Tenders->View Tenders->New Tenders->Select Department->I&C. వెబ్‌సైట్‌లో ఇచ్చిన వివరణాత్మక ప్రకటన ప్రకారం సరిగ్గా నింపిన దరఖాస్తులను **12.01.2026 17:00 గంటలకు** లేదా అంతకు ముందు సమర్పించాలి.దరఖాస్తుదారులు BPCL స్మార్ట్‌లైన్ – 1800 22 4344 కు సంప్రదించవచ్చు లేదా స్థానానుసారం సంబంధించిన సంప్రదింపు సమాచారం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

Bharatgas | MAK LUBRICANTS | Bharat Petroleum Aviation Service | Industrial & Commercial
Energising Lives, Energising Naya Bharat

కార్యదర్శి కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ
డి.నం. 12-467-9, మోక్షసాయి ప్లాజా, సర్వీస్ రోడ్, తాడేపల్లి, గుంటూరు జిల్లా-522501

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

No.25 to 29/APSWREIS/TECH/2766307/2025 **తేది:19.12.2025**

టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడ్ చేసుకోవడం 22.12.2025న ప్రారంభమవుతుంది మరియు ఆఖరి తేదీ **e-Procurement.gov.in** లో చూడవచ్చును. APSWRSకు ఐటమ్‌ల సరఫరా చేయుటకు అర్హులైన నమోదిత బిడ్డర్ల యొక్క నమోదిత కంపెనీలు/సంస్థల నుండి ఐదు (5) పనుల కొరకు టెండర్లు కోరబడుచున్నవి. వీటి అంచనా వ్యయం 11.00 లక్షల నుండి 163 లక్షల వరకు ఉంటుంది. **i)** 14 బెంచ్ మార్క్ పాఠశాలల్లో మెషనైజ్డ్ వంటగది పరికరాల సరఫరా మరియు స్థాపన (4వ పిలుపు), **ECV:** రూ.135.00 లక్షలు; **ii)** స్టెయిన్‌లెస్ స్టీల్ 4-విభాగాల థాలీ ప్లేట్లు, గ్లాసులు మరియు కటోరాల సరఫరా (3వ పిలుపు), **ECV:** రూ. 163.00 లక్షలు మరియు **iii)** లైబ్రరీ పుస్తకాలు (2వ పిలుపు), **ECV:** రూ.11.00 లక్షలు, **iv)** రాష్ట్రంలోని అన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లోని RO ప్లాంట్ల మరమ్మత్తు & నిర్వహణ (AMC), **ECV:** రూ.120 లక్షలు, **v)** రాష్ట్రంలోని అన్ని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లోని పనిచేయని డెస్క్‌టాప్‌లు, ల్యాప్‌టాప్‌లు మరియు ప్రింటర్ల పునరుద్ధరణ (AMC), **ECV:** రూ.100 లక్షలు. తదుపరి వివరాలు **http://tenders.apeprocurement.gov.in** లో చూడవచ్చును మరియు సంప్రదింపు నం.0863-2347445. **గమనిక:** ఏవైనా మార్పులు/సవరణలు ఉన్నచో, అవి పైన పేర్కొన్న ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ ద్వారా మాత్రమే తెలియజేయబడతాయి.

సం/- కార్యదర్శి, APSWREIS, తాడేపల్లి

DIPR RO.No: 4684PP/CL/ADVT/1/1/2021-22, తేది:19.12.2025

भारतीय कपास निगम लिमिटेड
THE COTTON CORPORATION OF INDIA LTD.
(A Government of India Undertaking)
Branch Office: Kapas Bhavan, 4/2, Ashok Nagar, P.B.227, Guntur-522002, AP
Tele.No.0863-2233472, Fax No.0863-2357472, E-mail:guntur@cotcorp.com
Website: www.cotcorp.org.in, Ministry Website: www.ministryoftextiles.gov.in

పత్తి రైతులకు విజ్ఞప్తి

2025-26 పత్తి సీజన్‌లో కాటన్ కార్పొరేషన్ లిమిటెడ్ **(CCI)** ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభించబడింది. పత్తి రైతుల హక్కులను రక్షించడానికి కార్పొరేషన్ తన పరిధిలోని జిల్లాల్లో మొత్తం **30** కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసింది అని పత్తి రైతులకి తెలియజేయుచున్నాము. కాటన్ కార్పొరేషన్ లిమిటెడ్ పత్తి పంట సంవత్సరం **2025-26** కనీస మద్దతు ధర **(MSP)** పథకంతో పత్తి అమ్మడానికి **Kapas Kisan App** ని అభివృద్ధి చేసింది. **Kapas Kisan App** గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ **iOS** లో అందుబాటులో ఉంది. ప్రస్తుతం ముమ్మరంగా దేశవ్యాప్తంగా **Kapas Kisan App** ద్వారా సుమారు **5** లక్షల క్వింటాల పత్తి కొనుగోలు రోజువారీగా జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో **Kapas Kisan App** రాష్ట్ర ప్రభుత్వ **CMAPP** తో అనుసంధానం చేయబడింది.

అందువలన రాష్ట్రంలోని పత్తి రైతులకూ అభ్యర్థన ఏంటంటే వారు **Kapas Kisan App** డౌన్‌లోడ్ చేసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యొక్క **CMAPP** పోర్టల్‌లో నమోదు చేసిన తమ మొబైల్ నంబర్ **OTP** ద్వారా లాగిన్ చేయగలరు. లాగిన్ అయిన తర్వాత భారతీయ పత్తి సంస్థకు **(CCI)** పత్తి అమ్మడానికి సమీప కేంద్రంలో తమ స్లాట్ బుక్ చేసుకుని కనీస మద్దతు ధర **(MSP)** లాభాన్ని పొందగలరు. నాణ్యత ప్రమాణల ప్రకారం పత్తిలో తేమ **8%** కంటే ఎక్కువ కాకపోతే రైతులకు **MSP** యొక్క మొత్తం చెల్లింపు ఇవ్వబడుతుంది. కానీ తేమ **8%** కంటే ఎక్కువగా **12%** వరకు ఉన్నచో, **8%** మించిపోయిన తేమ ఉంటే సారూప్యంగా **MSP** చెల్లింపు తగ్గించబడుతుంది. అందువలన పత్తి రైతులు **CCI** కి మద్దతు ఇస్తూ ఆరబెట్టిన పత్తి మాత్రమే కేంద్రానికి తీసుకురావాలని సూచన ఇస్తోంది. తద్వారా అదనపు తేమ కారణంగా ఏమైనా తగ్గింపులు చేయకుండా ఉంటాయి. ఏ పరిస్థితులలోనైనా పత్తిలో తేమ **12%** కంటే ఎక్కువ ఉండకూడదు. ఏ విధమైన సహాయం అవసరమైనా, రైతులు గుంటూరులోని శాఖ కార్యాలయానికి **WhatsApp** హెల్ప్‌లైన్ నంబర్ **7659954529** ద్వారా సంప్రదించవచ్చు.

శాఖాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నెం.06/టి.ఓ/2025-26, తేది:15.12.2025

పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ నిధుల క్రింద మంజూరైన 3 పనులకు **అంచనా విలువ: రూ.91.00 లక్షలకు** ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు స్వీకరణ తేది:22.12.2025 నుండి 05.01.2026, మ.3 గం.ల వరకు. తదుపరి వివరాలను **www.tender.apeprocurement.gov.in**లో పొందవచ్చును.

సం/-కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ (ఐ) డివిజన్, నరసాపురము

DIPR RO No.18460/CL/ADVT/1/1/2021-22, Dt.19.12.2025

INTEGRATED TRIBAL DEVELOPMENT AGENCY
SEETHAMPETA,ParvathipuramManyam District -532443
Email: poitda.spt@gmail.com

Bid No.56/2025/E, **dated:17-12-2025**

SHORT TENDER THROUGH AP E-PROCUREMENT

Sealed quotations are invited from the reputed supplying agencies/Authorised dealers for supply of Turmeric Seed to ITDA, Seethampeta.The tender schedule including cost and submission particulars etc., are here under

Cost of e.Tender Schedule	Submission of bids starting and closing dates	Last date and time for submission of bids	Date of opening of Technical bids and Price bids
Rs.10,000/-	20-12-2025 (2.00 PM) to 18-1-2026 (Up to 5.00 PM)	18-1-2026 (up to 5.00 PM)	Technical Bid: 19-1-2026 at 11.00 AM Price Bid: 19-1-2026 at 1.00 PM

The tender schedule can be downloaded from AP E- Procurement portal from 20-12-2025 from 2.00 PM onwards. EMD and EoI document charges shall be ONLINE as per the norms of AP E- Procurement Portal.

Sd/-**PawarSwapnilJagannath,**
Project Officer,
ITDA,Sethampeta

NATIONAL EDUCATION SOCIETY FOR TRIBAL STUDENTS (NESTS)
An autonomous organization under Ministry of Tribal Affairs, Govt. of India
Gate No. 5, Jeevan Tara Building, Parliament Street, New Delhi-110001

NOTIFICATION

Eklavya Model Residential Schools Staff Selection Examination (ESSE)–2025

NESTS has announced the recruitment of Teaching and **Non-Teaching staff** for Eklavya Model Residential Schools (EMRSs) through ESSE-2025. The Tier-I Examination for the posts of Hostel Warden, Staff Nurse (Female), **Junior Secretariat Assistant (JSA) & Lab Attendant** will be held on **21 December 2025.**

Candidates are advised to download their admit cards from the link provided below:

https://examinationservices.nic.in/AdmitCardService/Admitcard/Login?appre fno=102992511

The candidates are advised to visit **"www.nests.tribal.gov.in"** for future updates.

Issued by NESTS

राष्ट्रीय बौद्धिक दिव्यांगजन सशक्तिकरण संस्थान (दिव्यांगजन)
జాతీయ బుద్ధిమాంద్యుల (దివ్యాంగ్‌జన్) సాధికారత సంస్థ
दिव्यांगजन सशक्तिकरण विभाग, सामाजिक न्याय और अधिकारिता मंत्रालय, भारत सरकार
దివ్యాంగుల (దివ్యాంగ్‌జన్) సాధికారత శాఖ
సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం
मनोविकास नगर, सिकंदराबाद / మనోవికాస్ నగర్, సికింద్రాబాద్-500009, తెలంగాణ
ISO 9001: 2015 సంస్థ
ISO 9001 Registered

दूरभाष : 040-27751741-745, फैक्स नं. : 040-27750198
ईमेल : Nimhacademics@gmail.com, वेबसाइट : niepid.nic.in,

ISITEP: B.A, B.ED - స్పెషల్ & ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్‌లో 4 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్-2025-26 కొరకు ప్రవేశ ప్రకటన

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న జాతీయ బుద్ధిమాంద్యుల (దివ్యాంగజన్) సాధికారత సంస్థ **(NIEPID)** 1984 నుండి బుద్ధిమాంద్యుల రంగంలో శిక్షణ, పరిశోధన మరియు సేవలలో మార్గనిర్దేశం చేస్తున్న ప్రముఖ సంస్థగా ఉన్నది. ఈ సంస్థ **2025-26** విద్యా సంవత్సరానికి దేశంలోనే తొలిసారిగా తమ ప్రతిష్టాత్మక నాలుగు సంవత్సరాల **ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో** ప్రవేశం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతోంది.

ప్రోగ్రామ్ సమాచారం

RCI ఆమోదిత ఇంటిగ్రేటెడ్ స్పెషల్ అండ్ ఇన్‌క్లూజివ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ **(ISITEP)** అనే **నాలుగు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్స్‌ను** ఈ సంస్థ అందిస్తోంది. ఇది మిడిల్ స్టేజ్ వద్ద **B.A (సైకాలజీ), మరియు B.Ed స్పెషల్ & ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ (ID)** లో విద్యార్థులకు మార్గం చూపిస్తుంది.

దరఖాస్తుల సమయం:
దరఖాస్తు ప్రారంభ తేది: **08.12.2025**
దరఖాస్తు ముగింపు తేది: **26.12.2025**

అర్హత ప్రమాణాలు
- విద్యార్హత: గుర్తింపు పొందిన బోర్డు నుండి 10+2 లేదా తత్సమానం
- కనీస మార్కులు: 10+2లో 50% మార్కులు లేదా తత్సమానం (SC/ST/PWD వారికి 45%)
- సీట్ల సంఖ్య: **20**

పూర్తి అడ్మిషన్ ప్రకటన, కాంప్రిహెన్సివ్ ఫీజు స్ట్రక్చర్, సవివర దరఖాస్తు ప్రక్రియ, ఎంపిక ప్రక్రియ, అవసరమైన డాక్యుమెంట్లు మరియు ఈ ప్రోగ్రామ్ కు సంబంధించిన అన్ని ఇతర సంబంధిత వివరాల కొరకు, అభ్యర్థులు సంస్థ అధికారిక వెబ్‌సైట్ **www.niepid.nic.in** దర్శించవలసిందిగా అభ్యర్థించడమైనది.

ఏవైనా విచారణల కొరకు
సంప్రదించండి: **nimhacademics@gmail.com** లేదా **9347222351**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

నెం.11/టి.ఓ/2025-26, **తేది:17.12.2025**

ర.భ. శాఖ విజయవాడ సర్కిల్, యన్‌టిఆర్ జిల్లాలోని చిన్న వంతెన పునర్‌నిర్మించుట కొరకు మొత్తం 01 పనికి టెండర్లు కోరబడుచున్నవి. 01 పనికి అంచనా విలువ: రూ.98.00 లక్షలు. టెండర్లు స్వీకరించు తేదిలు: 20.12.2025 నుండి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.

సం/- పర్యవేక్షక ఇంజనీరు, (ర.భ) సర్కిల్, విజయవాడ

DIPR RO No.18458/CL/ADVT/1/1/2021-22, Dt:19/12/2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్రకటన

నెం.2, నిట్ నెం.110 టు 114/ఏ.టి.ఓ/2025-26 **తేది:16.12.2025**

సూపరింటెండింగ్ ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు జిల్లాలోని PMABHIM గ్రాంట్ నందు 5 పనులకు అంచనా విలువ: రూ.194.00 లక్షలు చేపట్టుటకు www.apeprocurement.gov.in ఫ్లాట్ ఫారం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు స్వీకరణ తేది: 20.12.2025 నుండి 27.12.2025, మ.3.30గం. వరకు.

సం/- పర్యవేక్షక ఇంజనీరు, పంచాయతీరాజ్ సర్కిల్, ఏలూరు

DIPR RO.No: 18463/CL/ADVT/1/1/2021-22, తేది:19.12.2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా (ప్రా) శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ ప్రకటన

నెం.184 నుండి 190/2025-26 **తేది:15.12.2025**

కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగం, పొదిలి పరిధిలో SBM గ్రాంట్ క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. 7 పనులకు అంచనా విలువ: రూ.99.00 లక్షలు. టెండర్లు ది.22.12.2025 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్.9100121663.

సం/- కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స (ప్రా) విభాగం, పొదిలి

DIPR RO.No: 18462/CL/ADVT/1/1/2021-22, తేది:19.12.2025

SRI VENKATESWARA INSTITUTE OF MEDICAL SCIENCES
(A UNIVERSITY ESTABLISHED BY AN ACT OF A.P. STATE LEGISLATURE)
TIRUMALA TIRUPATI DEVASTHANAMS, TIRUPATI

e-PROCUREMENT TENDER NOTICE

SVIMS is inviting e-Tenders for supply of raw water to the three sumps at various locations in the SVIMS premises through tractor and tanker and/or lorry and tanker. For more details, please visit the website https://tender.apeprocurement.gov.in.
For further inquiries, contact phone numbers **0877-2286231 & 2287777 Extn-2227**

DONATE LIBERALLY TO "SVIMS GENERAL DONATION SCHEME" SVIMS ACCOUNT NO: 62121045670, SBI, IFSC CODE: SBIN0020926, "80G BENEFITS AVILABLE TO THE SCHME

Roc.No.AD(GM)/264/Water Supply/SVIMS/2019, Dt:15.12.25 ***MEDICAL SUPERINTENDENT***

VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)

'E' Procurement Notice No.39/VMC/CDB/2025-26, Dt. 19-12-2025

Roads, Drain, Culvert, Water Supply, repairs & maintenance works (Total 59 works) Est. Amount Rs. 875.90 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen @ www.tender.apeprocurement.gov.in **Sd/- FOR COMMISSIONER**

INDIAN INSTITUTE OF SCIENCE EDUCATION AND RESEARCH, TIRUPATI
(An Autonomous Institute of National Importance under Ministry of Education, Govt. of India)

RECRUITMENT FOR VARIOUS NON-FACULTY POSTS

IISER Tirupati invites online applications from Indian nationals having an excellent academic record and relevant work experience for various Non-Faculty posts on a regular basis.

For detailed advertisement, please visit www.iisertirupati.ac.in >> Careers >> **Administration**".

The last date for submission of online applications is 17.00 Hrs. on February 02, 2026.

Advt.No. 24/2025/IISER-T/Rect./20.12.2025 Sd/- Registrar (i/c)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ఏ.పి.ఓపెన్ స్కూల్ సొసైటీ, గుంటూరు
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

RC. No. APOSS-14022(32)/4/2025-EXAM/INTER-APOSS. Dt.17-12-2025

ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్మీడియట్ (ఏ.పి.ఓ.ఎస్.ఎస్) పబ్లిక్ పరీక్షలు, మార్చి మరియు జూన్-2026 మరియు 2027 నిర్వహణ కొరకు, Printed/pre-printed Computer Stationery, Bar-Coded OMR Sheets, Control Bundle Slips, Practical OMR, OBE-OMRs, Sealing Stickers and miscellaneous items లను ముద్రించి సరఫరా చేయు సంస్థను ఎంపిక చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరబడుతున్నవి. అంచనా విలువ రూ. 30,00,000/-. టెండరు డాక్యుమెంట్ ను కొనుగోలు చేయు వ్యవధి 22.12.2025 ఉ. 10.00 గం. నుండి 05.01.2026 మ.12.00 గం. వరకు. పూర్తి వివరాలకు వెబ్ సైట్ చూడండి.
www.apeprocurement.gov.in
ఫోన్:8977645716

సం/- డైరెక్టర్,
ఏ.పి.ఓ.ఎస్.ఎస్

అంతరాయం లేని బ్యాంకింగ్ సేవల కోసం
మీ KYCని అప్-టు-డేట్ ఉంచండి



ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులేమీ లేకుంటే,
పత్రం/ఆన్‌లైన్ బ్యాంకింగ్/మొబైల్ బ్యాంకింగ్/ఎటిఎం/మీ మొబైల్ నంబర్/ఇమెయిల్ ద్వారా మళ్లీ ఒకసారి KYC కోసం స్వీయ - ప్రకటనను మీ బ్యాంకు లేదా బిజినెస్ కరస్పాండెన్స్ (బిసి ల) వద్ద సమర్పించండి.


ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులు జరిగి ఉంటే,
కొత్తగా మార్పు చేయబడిన వివరాలతో కూడిన ఏదైన ఒక పత్రం యొక్క కాపీని సమర్పించండి అవి: ఆధార్/ఓటరు ఐడి కార్డ్/ NREGA జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం.



మీరు మీ సమీప బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా కూడా మీ KYCని అప్-టు-డేట్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు సందర్శించండి,
https://rbikehtahai.rbi.org.in/KYC
అధికారక వాట్సాప్ నంబర్లు
99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in





కొల్లూరు డీసీఎంఎస్ వద్ద యూరియా స్లిప్పుల కోసం బారులు తీరిన రైతులు (పాత చిత్రం)

కుంభకోణ దీపం..

వెలిగించింది ఎవరు?

మెప్మాలో రూ.10 కోట్లకు పైగా రుణ స్కాం

- బోగస్ పొదుపు గ్రూపులతో భారీగా లబ్ధి
- వైరల్‌గా మహిళా నేతల ఆడియో
- సీఎంఎం దీప పోస్టింగ్ వెనుక ఉన్నది ఎవరు
- మెప్మా పీడీ నుంచి వివరాల సేకరణ

(గుంటూరు సిటీ, నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పేదరిక నిర్మూలకు కృషి చేయాల్సిన సంస్థ మెప్మా పేద మహిళలను ముంచేసింది. ఈ రుణ కుంభకోణం అధికార పార్టీ చుట్టూ తిరుగుతోంది. ఇద్దరు మహిళా నేతలు ఈ కుంభకోణంపై.. మాట్లాడుకున్న ఆడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీడీపీ నేతల పేర్లను కూడా అందులో ప్రస్తావించారు. దీంతో స్కాం అధికార పార్టీకి చుట్టుకుంది. రుణాల స్కాంలో సస్పెండ్ అయిన అధికారిని నరసరావుపేటలో పోస్టింగ్ వేయించడంలో కూడా ఒక టీడీపీ నేత కీలకంగా వ్యవహరించారు. మెప్మాలో జరిగిన కుంభ కోణాన్ని కలెక్టర్ కృతికా శుక్లా సీఎం చంద్ర బాబు నాయుడు దృష్టి తీసుకొచ్చిన విషయం తెలిసిందే.



పల్నాడు జిల్లా మెప్మా కార్యాలయం

అక్రమార్కుల ఆస్తులు జప్తు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించడంతో కుంభకోణానికి పాల్పడిన వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

ఆమే అసలు సూత్రధారి..

నల్లపాడు సొసైటీలో భారీ స్కాం చేసిన సీఎంఎం దీపను గతంలో సస్పెండ్ చేశారు. ఆమెపై కేసు కూడా నమోదైంది. టీడీపీ నేత సహకారంతో నరసరావుపేట మెప్మాలో సీఎంఎంగా ఆమె పోస్టింగ్ పొందారు. ఆమె ఇక్కడికి వచ్చినప్పటి నుంచి రుణాల కుంభకోణానికి పాల్పడినట్లు.. అధికారులు చెబుతున్నారు. ఆమెకు పోస్టింగ్ ఇవ్వడంపై టీడీపీ అధిష్టానం (మిగతా 8వ పేజీలో)

యూరియా.. రూ.450

- రబీ ఆరంభంలోనూ ఖరీఫ్ కష్టాలే
- రైతులను దోచుకుంటున్న వ్యాపారులు
- డీసీఎంఎస్ పాయింట్లు, సొసైటీల్లో నో స్టాక్
- డిమాండ్ మేర సరఫరా లేకపోవడంతో బ్లాక్
- గుళికలు, కలుపు మందుల అంటగడుతున్న వైనం

తెనాలి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సాగు పూర్తైంది. అనేక ప్రాంతాల్లో కోతలు ముగిసి నూర్పిళ్లు జరుగుతున్నాయి. రబీ సాగుకు రైతులు సిద్ధమయ్యారు. వరి కోతకోసిన రైతులు మొక్కజొన్న విత్తుతున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కిందున్న గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో ఇప్పటికే 80 శాతం రైతులు మొక్కజొన్న సాగు చేపట్టారు. మిగిలిన విస్తీర్ణంలో మినుము, పెసర వంటి అపరాలు, వేరుశనగ పంటలు వేస్తున్నారు. మొక్కజొన్న సాగుకు మొత్తంగా ఎకరాకు 4 బస్తాల యూరియా, డీఏపీ, పొటాష్ ఒక్కో బస్తా చొప్పున అవసరం ఉంది. అయితే రేపటి రోజున దొరుకుతుందో లేదోనని పంట కాలం మొత్తానికి కావాల్సిన యూరియాను ఇప్పుడే సమకూర్చుకునేందుకు రైతులు సిద్ధపడుతున్నారు. దీంతో అన్ని ప్రాంతాల్లోనూ యూరియాకు డిమాండ్ పెరిగింది. ఇందుకు తగినట్లుగా సొసైటీలు, ఆర్‌ఎస్‌కేలకు సరఫరా లేదు. పైగా ఎక్కువ శాతం వ్యాపారులకే ఇచ్చేస్తున్నారు. దీంతో అన్ని ప్రాంతాల్లో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. డీసీఎంఎస్ కేంద్రాల్లో చాలాచోట్ల నో స్టాక్ బోర్డులుండగా.. ఎక్కడైనా యూరియా ఉన్నా రాజకీయ సిఫార్సుల కావాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. కొన్నిచోట్ల (మిగతా 8వ పేజీలో)



యూరియా నిల్వలను తనిఖీ చేస్తున్న అధికారులు

వద్దన్నా కొనాల్సిందే..

రబీ సాగుకు ప్రస్తుతం యూరియానే అవసరం. మూడు యూరియా బస్తాలు కావాలంటే నానో ఎరువులతో పాటు గుళికలు, కలుపు మందులను వ్యాపారులు రైతులకు అంటగడుతున్నారు. తమకు అవసరం లేదన్నా యూరియా కావాలంటే కొనాల్సిందేనని వ్యాపారులు చెప్తున్నారు. పంట ఎదుగుదలకు ఉపయోగపడతాయని గ్రోమోర్ కేంద్రాల్లో గుళికలను అంటకడుతున్నారు. రూ.300లోపు ధర పలికే వాటిని రూ.వెయ్యిపైన దండుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. బాపట్ల జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో డీఏపీ వంటివి తప్పనిసరి చేస్తున్నారు. యూరియా కోసం అవసరంలేని క్రిమిసంహారకాలను భారంగానే తీసుకోక తప్పడంలేదని రైతులు వాపోతున్నారు.

యూరియా బస్తా ధర రూ.266.50. కాగా డిమాండ్‌కు తగినట్లు సరఫరా లేదు. ఇదే అవకాశంగా వ్యాపారుల దోపిడీకి దిగారు. ఒక్కో బస్తాకు వ్యాపారులు రూ.370 నుంచి రూ.450 వరకు వసూలు చేస్తున్నారు. ఖరీఫ్ సమయంలో పడినట్లుగానే రబీలోనూ రైతులు యూరియా కోసం కష్టాలు పడాల్సి వస్తోంది. డీసీఎంఎస్ కేంద్రాలు, పీఏసీఎస్‌లు, రైతు సేవా కేంద్రాలకు సరఫరా తక్కువగా ఉంది. ఎక్కడ చూసినా నో స్టాక్ బోర్డులే. చేసేదిలేక రైతులు బహిరంగ మార్కెట్‌పై ఆధారపడాల్సి వస్తోంది. వ్యాపారులు నిల్వలను బ్లాక్ చేసి రూ.180 నుంచి రూ.200 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. అధిక రేటు పెట్టినా కావాల్సినంత యూరియా దొరుకుతుందా.. అంటే ఆ పరిస్థితి కూడా కనిపించడంలేదు. యూరియా బ్లాక్ మార్కెట్, ధరల దోపిడీపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తూతూ మంత్రంగా హెచ్చరికలతో సరిపెడుతున్నారే కానీ దుకాణాలపై దాడులు, ధరల నియంత్రణ గురించి పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

తిరిగిచ్చిన పోలీసు అధికార్లు

- నంబర్లు పరిశీలిస్తున్న రవాణా శాఖ
- కొన్ని కార్లకు నంబరు ప్లేట్లు లేని వైనం

చోర్ గ్యాంగ్ కేసులో 12 కార్లు స్వాధీనం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

చోర్ గ్యాంగ్ నేరాలపై పోలీసు విచారణ కొనసాగుతోంది. పోలీసు కస్టడీలో నిందితులు ఐదుగురు, అదుపులోకి తీసుకున్న మరో ఇద్దరిని విచారిస్తున్నారు. వారిచ్చిన సమాచారం ఆధారంగా గ్యాంగ్ విక్రయించిన కార్లను స్వాధీనం చేసుకుంటున్నారు. గురు, శుక్రవారాల్లో 12 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒక పోలీసు అధికారి నుంచి కూడా కారును స్వాధీనం చేసుకున్నారు. ఆయనే స్వచ్ఛందంగా చోర్ గ్యాంగ్ వద్ద తీసుకున్న కారును కేసు విచారిస్తున్న పోలీసు అధికారులకు అప్పగించారు. కొన్ని కార్లకు నంబరు ప్లేట్లు కూడా లేవని చెబుతున్నారు. అయితే కొన్ని కార్లకు ఉన్న నంబర్లను నిర్ధారించేందుకు రవాణశాఖ అధికారులకు పోలీసులు పంపారు. ఛాసీస్ నంబర్లను కూడా పరిశీలిస్తున్నారు. పోలీసు అధికారులు మొత్తం 10 కార్లు తీసుకున్నట్లు సమాచారం. వీటిలో రెండు కార్లు వారు తిరిగి ఇచ్చినట్లు తెలిసింది. కార్ల చోరీ కేసు నరసరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేశారు. చిలకలూరిపేట సర్కిల్ పరిధిలో బైపాస్ రోడ్డు ప్రమాదం కేసు నమోదు చేశారు. ఈ కేసులో గ్యాంగ్‌లోని ఐదుగురిని సబ్ జైలు నుంచి కోర్టు ఉత్తర్వులతో పోలీసు కస్టడీకి తీసుకున్నారు. 22వ తేదీతో పోలీసు కస్టడీ గడువు ముగియనున్నది. దీంతో కార్ల విక్రయాల కేసు (మిగతా 8వ పేజీలో)



నరసరావుపేట రూరల్ పోలీసు స్టేషన్ ఆవరణలో పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ వకుల్‌జిందాల్, పక్కన సౌత్ డీఎస్పీ భానోదయ, ప్రత్తిపాడు సీఐ శ్రీనివాసరావు వెనుక నిందితులు

డిజిటల్ కేసులో.. ఐదుగురి అరెస్టు

- విశ్రాంత హెచ్‌ఎంను బెదిరించి రూ.42 లక్షలు కొట్టేసిన నేరగాళ్లు
- సైబర్ నేరగాళ్లకు బ్యాంకు వివరాలు అందించిన విశాఖ వైద్యుడు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ అరెస్టు పేరుతో కాకుమాను పరిధిలోని కొమ్మూరు గ్రామానికి చెందిన మోపర్తి మేరీ మంజులవాణి విశ్రాంత హెచ్‌ఎంను బెదిరించి రూ.42 లక్షలు కొట్టేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. విశాఖపట్నంలోని ఇంద్రప్రస్థ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ మరపు సురేష్ నాయుడు, పార్వతీపురం జిల్లా కొమరాడ మండలం చిన్నగంగరేగులవలసకి చెందిన సింహదారి సాయిశ్రీనివాస్, ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాకు చెందిన మోహిత్ శిఖర్వార్, అనకాపల్లి జిల్లా రాయవరం మండలం బంగారంపాలేనికి చెందిన కారె స్టీవెన్, నెల్లూరుకు చెందిన పొదల మోహన్‌లను అరెస్టు చేశారు ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితులను హాజరుపరిచి, కేసు వివరాలను ఎస్పీ వకుల్‌జిందాల్ వెల్లడించారు. ఈ ఏడాది అక్టోబరు 23న ముంబై సీఐడీ అధికారులమంటూ ఫోన్ చేసి మానవ అక్రమ రవాణా కేసులో మీ పేరు ఉంది.. డిజిటల్ అరెస్టు చేస్తున్నామని మంజులవాణిని భయభ్రాంతులకు గురిచేశారు. ఐదు రోజులు పాటు ఆమెను బెదిరించి రెండు దఫాలుగా రూ.42 లక్షలను రెండు ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. ఆ తర్వాత మోసపోయాననని గ్రహించిన ఆమె గత నెల 7న ఫిర్యాదు చేయడంతో కాకుమాను ఎస్ఐ ఏకనాథ్ కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు సౌత్ డీఎస్పీ భానోదయ, ప్రత్తిపాడు సీఐ జీ శ్రీనివాసరావు రంగంలోకి దిగి కేసు దర్యాప్తు చేపట్టారు. మంజులవాణి నగదు బదిలీ చేసిన రెండు ఖాతాల్లో ఒక ఖాతా విశాఖలోని డాక్టర్ మరపు సురేష్ నాయుడిదిగా గుర్తించారు. దీంతో పోలీసులు అక్కడకు వెళ్లి డాక్టర్ సురేష్ నాయుడ్ని విచారించి పాత్రధారులను గుర్తించారు. ఆస్పత్రి నిర్మాణానికి తీసుకున్న రుణంతో డాక్టర్ సురేష్‌నాయుడు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. డాక్టర్ వద్ద పనిచేసే నెల్లూరుకు చెందిన మోహన్, అతడి స్నేహితుడైన బెంగళూరులో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే లక్ష్మణ్‌లకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సాయి శ్రీనివాస్ అనే అతడు పరిచయం అయ్యాడు. కాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన ఓ సైబర్ ముఠా సాయిశ్రీనివాస్ ద్వారా మోహన్, లక్ష్మణ్ పరిచయమైంది. కరెంట్ అకౌంట్ ఉన్న ఖాతా వివరాలు ఇస్తే మూడు శాతం కమీషన్ ఇస్తామని వారు చెప్పడంతో డాక్టర్ సురేష్‌నాయుడు తన బ్యాంకు ఖాతా వివరాలను వారికి ఇచ్చాడు. దీంతో లక్ష్మణ్, సాయిశ్రీనివాస్ బెంగళూరు వెళ్లి ఆగ్రాకు చెందిన మోహిత్ శిఖర్వార్ ద్వారా సైబర్ ముఠాతో సంప్రదింపులు జరిపారు. తొలుత ఖాతాకు రూ.84 లక్షలు బదిలీ చేయించి మూడు శాతం డిజిటల్ కరెన్సీని డాలర్ రూపంలో అందించారు. ఈ మొత్తంలో రూ.44 లక్షలు మంజులవాణికి సంబంధించినదేనని పోలీసుల విచారణలో తేలింది. దీంతో కాకుమాను పోలీస్ బృందం బెంగ ళూరు, ముంబై, గురుగ్రామ్, ఆగ్రా, రాజస్థాన్ తదితర ప్రాంతాల్లో తిరిగి ఆధారాలు సేకరించి నిందితులను అరెస్టు చేసింది. వారి నుంచి 50 వేల నగదు, మూడు స్మార్ట్‌ఫోన్లు సీజ్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన మరికొంతమందిని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. కాంబోడియా నుంచి ఫోన్ కాల్స్ వచ్చాయని, అక్కడ నుంచే ఈ మొత్తం వ్యవహారం జరిగి ఉంటుందన్నారు. ఈ కేసును చేధించిన సీఐ జీ శ్రీనివాసరావు, ఎస్ఐ ఏకనాథ్, హెడ్‌కానిస్టేబుళ్లు జేజే నరసింహారావు, కే చిరంజీవి, కానిస్టేబుళ్లు ఎం అశోక్, ఖాజా కరీమా, ఐటీ కోర్ సీఐ మహమ్మద్ నిసార్‌భాష, హెడ్ కానిస్టేబుల్ రాజాకిశోర్, కానిస్టేబుళ్లు రాము, షేక్ ఇమామ్, యాసిన్, ఉపేంద్రసాయిలకు నగదు రివార్డులు, ప్రశంసాపత్రాలను అందజేసిన ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సౌత్ డీఎస్పీ భానోదయ తదితరులు పాల్గొన్నారు.



రైతుకు స్ప్రేయరు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

రైతులు, మహిళలకు ఉపకరణాలు

దత్తత గ్రామీణులకు పై డేటా సెంటర్ సాయం

మంగళగిరి సిటీ, డిసెంబు 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించిన పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్)లో భాగంగా పై డేటా సెంటర్ తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. సామాజిక సాధికారతలో భాగంగా పొన్నెకల్లు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు వృత్తి పరమైన ఉపకరణాలను శుక్రవారం అందజేశారు. మంగళగిరిలోని పై డేటా సెంటరులో జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ తమీమ్ అన్సారియా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రైతులకు పవర్ స్ప్రేయర్లు, మహిళలకు కుట్టుమిషన్లు, ఎలక్ట్రీషియన్లకు టూల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పై డేటా సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్యాణ్ ముప్పనేని, ఉపాధ్యక్షురాలు స్వప్న లోపల్లి, ముఖ్య ప్రణాళికా అధికారి పీ.శేషశ్రీ, సీనియర్ మేనేజర్ వీరంకి రామ్‌ప్రసాద్, బిజినెస్ అనలిస్ట్ ధరణి, సంకునాయుడు, కే.శుభాకర్, తాడికొండ నియోజకవర్గ యూనిట్ మేనేజర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు స్టీమ్ బియ్యం

- ఏప్రిల్ నుంచి కేంద్రాలకు పంపిణీకి చర్యలు
- మారీసుపేట కేంద్రంలో మంత్రి మనోహర్ ప్రకటన

తెనాలి అర్బన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఏప్రిల్ నుంచి స్టీమ్ బియ్యం పంపిణీ చేయనున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. మారీసుపేటలో శనివారం అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాలను సందర్శించి అక్కడ వినియోగిస్తున్న వస్తువులను పరిశీలించారు. కేంద్రాలకు పంపిణీ అవుతున్న పౌష్టికాహారాన్ని తనిఖీ చేశారు. చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం కిట్లు అందజేశారు. తొలుత అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడిన మంత్రి వారి ఇబ్బందులు తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరిగే విధంగా చూడాలని వారికి సూచించారు. బాలబాలికలు, మహిళలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఇచ్చే ఆలోచన ప్రభుత్వం చేస్తుందన్నారు. గత ప్రభుత్వం కమిషన్ల కోసం కక్కుర్తి పడి కేంద్రాలను పట్టించుకోలేదని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమం నూరుశాతం జరిగేలా తమ ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందని మంత్రి చెప్పారు. మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు, తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, సీడీపీవో విజయగౌరి, ఎంపీడీవో అత్తోట దీప్తి, ఎంఈవో లక్ష్మీనారాయణ, జాకీర్‌హుస్సేన్, తోటకూర వెంకటరమణరావు, రేణుక పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో వస్తువులను పరిశీలిస్తున్న మంత్రి మనోహర్



చిన్నారితో ముచ్చటిస్తున్న మంత్రి మనోహర్

ముఖ్యమంత్రిని మెప్పించలేదు

- కలెక్టర్ల సదస్సులో ఆకట్టుకోని గుంటూరు
- పీజీఆర్‌ఎస్‌లో మార్పులు.. తగ్గని అర్జీల సంఖ్య

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వినూత్నంగా చేపడుతున్న కార్యక్రమాలు ప్రభుత్వాన్ని మెప్పించలేకపోతున్నాయి. గత ఏడాదిన్నర కాలంలో ఐదు సార్లు ప్రజంటేషన్లను నివేదించినప్పటికీ అవి సీఎం చంద్రబాబుని ఆకట్టుకోలేకపోయాయి. తొలి మూడు కలెక్టర్ల సదస్సుకు గత కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి హాజరయ్యారు. 4, 5 కలెక్టర్ల సదస్సులో ప్రస్తుత కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొన్నారు. ఆయా కలెక్టర్లు సదస్సులో ప్రజంటేషన్లు ఇచ్చారు. అయితే వాటిలో ఏ విధానం కూడా రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు ఆమోదయోగ్యంగా లేదని ముఖ్యమంత్రి పక్కన పెట్టేశారు. కలెక్టర్లు వినూత్నంగా ఆలోచన చేసి ఉత్తమమైన విధానాలు అమలు చేయాలని, అవి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసేలా స్ఫూర్తిని నింపాలని సీఎం పదేపదే స్పష్టం చేస్తున్నారు. దీంతో కలెక్టర్ల సదస్సు తేదీ ఖరారైన తర్వాత ప్రజంటేషన్లను పంపుతున్నారు. వాటిని ప్రిన్సిపల్ సెక్రెటరీలతో కూడిన కమిటీ స్క్రూటినీ చేసి ఆరు జిల్లాల ప్రజంటేషన్లను ఎంపిక చేసి సదస్సులో వివరిస్తోన్నది. ఈ దఫా అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు, వైఎస్‌ఆర్ కడప, అనంతపురం కలెక్టర్ల ప్రజంటేషన్లు ఆకట్టుకోవడంతో వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో జరిగే పీజీఆర్‌ఎస్‌లో మార్పులు తెచ్చారు. శాఖల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేసి అర్జీల పరిష్కారమయ్యేలా చూస్తున్నారు. అయినా అర్జీల సంఖ్య తగ్గడం లేదు. ప్రజల సంతృప్తి మేరకు పరిష్కారం కావడం లేదన్న విమర్శలున్నాయి. వీటిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఈ దఫా కూడా గుంటూరు కలెక్టర్ ప్రజంటేషన్‌ను పక్కన పెట్టేసింది.



6

అమరావతిలో భారీగా పెట్టుబడులు

- రాజధానిలో మలేషియా బృందం



8

లాహిరి లాహిరి లాహిరిలో..

- సూర్యలంక తీరంలో పర్యాటకం కొత్త పుంతలు
- అతిథులకు కేరళ తరహా హౌస్‌బోట్ల అనుభవం
- ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఏపీటీడీసీ
- వచ్చే ఏడాది ప్రథమార్థంలో అందుబాటులోకి ...

క్రీడలతో యువతకు శారీరక, మానసిక దృఢత్వం

- మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన
- ప్రారంభమైన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌మీట్

6

కోల్డ్‌స్టోరేజ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



సురేంద్రబాబు, రాఘవయ్య

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ది గుంటూరు జిల్లా కోల్డ్ స్టోరేజ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 2025-27కు నూతన కార్యవర్గం ఎన్నికైంది. శుక్రవారం స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా వి.సురేంద్రబాబు, కార్యదర్శిగా కేవస్ రాఘవయ్య, కోశాధికారిగా ఆర్ వెంకటేశ్వర్లు, సహాయ కోశాధికారిగా కె.అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా వి.వెలగొండరెడ్డి, జగరాజ్‌భండారి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీగోపాలరావు, మానం శ్రీనివాస్ రెడ్డి, బి.వేరయ్య, ఎ.సుబ్బారావు, శ్రీపాల్ భండారిని ఎన్నుకున్నారు.

కుంభకోణ దీపం.. వెలిగించింది ఎవరు..?

(5వ పేజీ తరువాయి)

వివరాలు సేకరిస్తోంది. అయితే పోస్టింగ్‌కు అంగీకరించిన ముఖ్య నేత దీని నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీలోని ఓ నేత సిఫార్సు మేరకే అతనికి పోస్టింగ్ ఇచ్చినట్లు టీడీపీ అధిష్ఠానం నిర్ధారించింది. బోగస్ గ్రూపులు ఏర్పాటు చేసి బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు చెబుతున్నారు. రూ.10 కోట్ల నుంచి రూ.20 కోట్ల వరకు స్కాం జరిగి ఉంటుందన్న అంచనాగా ఉంది. అయితే గతంలో పొదుపు సభ్యులు చెల్లించిన సొమ్మును బ్యాంకు ఉద్యోగులు కొట్టేసినట్లు తెలిసింది. దీంతో బాధిత మహిళలు లబోదిబో మంటున్నారు. ఒక బ్యాంకులో రుణాలు తీసుకున్నట్లు సందర్భంలో అక్రమాలు వెలుగుచూసినట్లు సమాచారం. బ్యాంకు అధికారుల విచారణలో.. 100 నుంచి 140 బోగస్ గ్రూపుల సృష్టించి రుణాలు పొందినట్లు తేలిందంటున్నారు. సీఎంఓ దీప, పీవో ప్రణతి ఈ ఇద్దరూ.. ఉద్యోగుల స్కాంలో కీలకపాత్ర వహించినట్లు ప్రచారం జరుగుతోంది. రుణాల కుంభకోణంపై కలెక్టర్ కృతికా శుక్లా విచారణకు ఆదేశించారు. మెప్మా పీడీని శుక్రవారం కలెక్టరేట్‌కు పిలిపించి ఆయన వద్ద కలెక్టరేట్ వర్గాలు వివరాలు సేకరించారు. రుణాలు బ్యాంకులకు జమ చేయకపోవడంలో ఉద్యోగుల పాత్ర ఎంత? ఏఏ బ్యాంకుల్లో బోగస్ గ్రూపులు సృష్టించి రుణాలు తీసుకున్నారు అనే వివరాలను పీడీ వారికి అందజేసినట్లు సమాచారం. దీనిపై పోలీసు కేసు నమోదు చేయనున్నారు.

ద్విచక్ర వాహన దొంగ అరెస్టు

నరసరావుపేట లీగల్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో ఎనిమిది మోటార్ సైకిళ్లు చోరీ చేసి పాల్పడిన నిందితుడు, గుంటూరులోని రామిరెడ్డి నగర్‌కు చెందిన షేక్ ఇస్మాయిల్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు రెండో పట్టణ సీఐ హనీ సీహెచ్ ప్రభాకర్‌రావు తెలిపారు. గుంటూరు రోడ్డులో గల స్వర్గపురి వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడు పట్టుబడినట్లు ఆయన తెలిపారు. అతని నుంచి మూడు స్కూటీలు, మూడు పల్సర్ 220లు మొత్తం 8 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

క్రీడలతో యువతకు శారీరక, మానసిక దృఢత్వం

● మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ప్రసూన

● ప్రారంభమైన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్



క్రీడా జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న ప్రసూన తదితరులు

గుంటూరు(విద్య) డిసెంబరు19 (ఆంధ్రజ్యోతి): క్రీడలు యువతలో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించడంతో పాటు నాయకత్వ సమష్టి స్ఫూర్తి వంటి నైపుణ్యాలు పెంపొందిస్తాయని మహిళా శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వి.ప్రసూన అన్నారు. గుజ్జనగుండ్లలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. బాలికలు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించాలని, ఇందుకు ప్రభుత్వం చేయూత ఇస్తుందన్నారు. సాంకేతిక విద్య సంయుక్త సంచాలకులు వి.వి ద్వారా ప్రసంగిస్తూ విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం కల్పించడానికి ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయన్నారు. ఎస్‌వీ యూ ప్రాంతీయ సంచాలకులు ఏ నిర్మల్ కుమార్ ప్రియ, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జాస్తి ఉషారాణి మాట్లాడుతూ తుదిపోటీలు తిరుపతిలో నిర్వహిస్తారని వెల్లడించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు.

జీడీసీసీబీ కేసు.. పోలీసుల అదుపులో ప్రధాన నిందితురాలు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో రూ.22 కోట్ల కుంభకోణం కేసులో ప్రధాన నిందితురాలైన బ్రాంచ్ మేనేజర్ దేవరకొండ అరుణ కుమారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ కేసులో తొమ్మిదో నిందితుడైన దుమావత్ గోవింద్ నాయక్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. ఈ కేసులో రెండో నిందితురాలైన బ్యాంకు సీఈవో తొర్లికొండ కృష్ణవేణికి షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరైనట్లు తెలిసింది. కాగా కేసులో నిందితులైన నాటి బ్యాంకు చైర్మన్, వైసీపీ నాయకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు అలియాస్ లాల్‌పురం రాము పరారీలో ఉన్నారు. నాటి బ్రాంచ్ మేనేజర్ దేవరకొండ అరుణ్‌కుమారి (ఏ1), చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తొర్లి కొండ కృష్ణవేణి(ఏ2), నాటి అప్రైజర్ యర్రంశెట్టి ఈశ్వర ప్రసాద్ (ఏ3), నాటి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు అలియాస్ లాల్‌పురం రాము(ఏ4), బ్యాంకు డైరెక్టర్లు నల్లపాటి రామయ్య (ఏ5), కోట హరిబాబు (ఏ6), పట్టికొండ కోటేశ్వరావు (ఏ7), పీట వెంకటేశ్వర్లు (ఏ8), గోవిందనాయక్ (ఏ9), వెలిశెల ఏడుకొండలు(ఏ10), కూనిశెట్టి శివనవీన్ (ఏ11)లను నిందితులుగా పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు. మిగిలిన వారి కోసం గాలిస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు.

భారతీయ భాషల వినియోగం విస్తృతం చేయాలి

● ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ బి. తిరుపతి రావు

గుంటూరు(విద్య), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు భారతీయ భాషల వినియోగాన్ని మరింత విస్తృతంగా పెంచాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ బి. తిరుపతిరావు సూచించారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇంగ్లిష్, ఇతర భారతీయ, విదేశీ భాషల విభాగం ఆధ్వర్యంలో భారతీయ భాషా సమితి, విద్యా మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం సహకారంతో "భారతీయ భాషా పరివార్ భారతీయ భాషల అధ్యయనంలో పారడైమ్ షిఫ్ట్" అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభించారు. ప్రొఫెసర్ బి.తిరుపతి రావు మాట్లాడుతూ భారతదేశ భాషలకు సుమారు ఐదు వేల సంవత్సరాల సుదీర్ఘ సంస్కృతి, చరిత్ర ఉందన్నారు. ప్రపంచంలోని అనేక పాశ్చాత్య భాషలతో పోల్చితే భారతీయ భాషల వారసత్వం అత్యంత పురాతనమైనదని తెలిపారు. సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ స్టడీస్ ఇన్ క్లాసికల్ తెలుగు డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సంపత్ కుమార్ మాట్లాడుతూ స్థానిక భాషల్లో పరిశోధనలు జరగడం వల్ల జ్ఞానం సమాజానికి మరింత చేరువవుతుందన్నారు. కర్ణాటకలోని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బీమ్ రావ్ భోసాలే మాట్లాడుతూ డిజిటల్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక భాషా సాధనాల వినియోగం ద్వారా భారతీయ భాషలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభా గాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

కళాత్మకం.. యువజనోత్సాహం



జనపద నృత్యాలు ప్రదర్శిస్తున్న యువత



జానపద గీతాలు ఆలపిస్తున్న కళాకారులు

తాడేపల్లి టౌన్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని కేఎల్ యూనివర్సిటీలో జరుగుతున్న యువజనోత్సవాల్లో రెండో రోజు శుక్రవారం కళాకారులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిం చారు. జానపద నృత్యం, జానపద గీతాలలో వివధ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శనలిచ్చారు. వివిధ విభాగాల కింద నమోదు చేయించుకున్న యువతను ఆహ్వానించి, వారిని గ్రూపులుగా విభజించారు. నైపుణ్య పెంపునకు.. అనుభవులైన వక్తలతో ప్రేరణిచ్చేలా ప్రసంగాలిప్పించారు. సమకాలీన అంశాలపై ప్రసంగాలు, చర్చలు, చేపట్టారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ కమిషనర్ ఎస్ భరణిజ్యోతి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు శనివారం ముగియనున్నాయి. చివరి రోజు ముఖ్య అతిథులు బహుమతులు ప్రధానం చేయనున్నారు.

సూర్యలంకలో రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలు ప్రారంభం

బాపట్ల, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ 69వ స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ టోర్నమెంట్ సెలక్షన్ పోటీలు శుక్రవారం సూర్యలంక తీరంలో నిర్వహించారు. 13 జిల్లాలు నుంచి అండర్-14, 17, 19 బాలబాలికలు 300మందికిపైగా హాజరయ్యారు. పోటీలను జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా పాలసీని విజయంతంగా అమలు చేసి నిజమైన క్రీడాకారులకు న్యాయం చేసే దిశగా అడుగులు వేసిందన్నారు. అదేవిధంగా మెగా డీఎస్సీలో క్రీడా కోటా మూడుశాతం అమలు చేసి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి డి.శ్రీనివాస్ మాట్లాడుతూ రెండురోజుల పాటు నిర్వహించే ఈ క్రీడలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో పి.గ్లోరియా, ఉపవిద్యాశాఖాధికారి ఎస్‌వి.శివబాబు, ప్రధానోపాధ్యాయురాలు యువి సుధారాణి, జిల్లా స్కూల్‌గేమ్స్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, రాష్ట్రపరిశీలకులు రజనీనాయక్, శిరీష పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభించిన జేసీ భావన, డీఈఓ



విద్యార్థినులతో కరచాలనం చేస్తున్న డీఈఓ శ్రీనివాస్

ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలి

● జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి



మాట్లాడుతున్న సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి

పొన్నూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. పొన్నూరు ఆర్టీసీ డిపోను శుక్రవారం ఆయన సందర్శించారు. డిపోలో ప్రయాణికులకు అవసరమైన సౌకర్యాల గురించి ఆరా తీశారు. ప్రయాణికులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్త్రీశక్తి పథకంపై సమీక్షించారు. అనంతరం ఆర్టీసీ డిపోలో ఔట్‌సోర్సింగ్ కార్మికులకు అవసరమైన సామగ్రిని జోన్‌చైర్మన్ సురేష్‌రెడ్డి అధికారులు పంపిణీ చేశారు. ఆర్టీసీ అభివృద్ధికి సిబ్బంది సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ యువజనోత్సవాల్లో

ఏఎన్‌యూ విద్యార్థులు



యువజనోత్సవాల్లో ఏఎన్‌యూ విద్యార్థులు

ఏఎన్ యూ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత యువజనోత్సవాలకు ఏఎన్‌యూ విద్యార్థులు ఎంపికయ్యారు. చెన్నైలోని హిందుస్థాన్ విశ్వ విద్యాలయంలో శుక్రవారం ప్రారంభమైన దక్షిణభారత అంతర విద్యాలయాల యువజనోత్సవంలో తమ విద్యార్థులు పాల్గొన్నారని ఏఎన్యూ యువజనోత్సవం సమన్వయకర్త ఆచార్య మురళీ మోహన్ తెలిపారు. వర్సిటీ నుంచి మొత్తం 39 మంది విద్యార్థులు పాల్గొనగా.. సహాయకులుగా 11 మంది మేనేజర్లు వెంట వెళ్లారని చెప్పారు. మ్యూజిక్, ఫోక్, ట్రైబల్ డాన్స్, బృందావనం, ఎలక్యూషన్, డిబేట్, స్కిట్, కలోజ్, పోస్టర్ మేకింగ్ తదితర పోటీల్లో విద్యార్థులు పాల్గొంటున్నారని వివరించారు. ఈ పోటీలు ఈ నెల 23 వరకు జరుగుతాయని తెలిపారు.

అమరావతిలో భారీగా పెట్టుబడులు

● రాజధానిలో మలేషియా బృందం

తుళ్లూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని పర్యటనలకు మలేషియా బృందం అమరావతి చేరుకుంది. బృంద సభ్యులు మలేసియాలోని క్లాంగ్ నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులు, మలేసియా- ఆంధ్రా బిజినెస్ చాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్, ప్రెసిడెంట్ వైబీ తువాన్ గణపతిరావు వీరమన్, మలేసియాలో ప్రముఖ సంస్థ ధయయా మాజు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ఆసియా) గ్రూప్ డైరెక్టర్ సుబ్రమణ్యం పిళ్లై శుక్రవారం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం రాయపూడిలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ అమిలినేని భార్గవ్‌తేజ మలేసియా బృందంతో సమావేశమయ్యారు. అమరావతి నిర్మాణ పురోగతిని వారికి వివరించారు. 2026 జనవరి ప్రథమార్ధంలో అమరావతిలో తమ పెట్టుబడుల కార్యాచరణపై కార్యశాల నిర్వహిస్తామని మలేసియా బృంద సభ్యులు స్పష్టం చేశారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు తాము సంసిద్ధంగా ఉన్నామని సీఆర్‌డీఏ అధికారులకు వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి పొంగూరు నారాయణ.. అమరావతిని ప్రపంచ స్థాయిలో అత్యుత్తమ మౌలిక వసతులతో నిర్మించేందుకు కృషి చేస్తున్నారని, పెట్టుబడులు పెట్టేందుకు అనుకూల వాతవరణం ఉందని అడిషనల్ కమిషనర్ మలేసియా బృందానికి వివరించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.7.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	140, 149, 160
చికెన్ విత్ స్కిన్(కిలో)	268.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	278.00

పూర్వ డీఈవో గంగాభవాని..

అక్రమాలపై విచారణ

● విచారణ అధికారిగా మధుసూదనరావు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): హెచ్‌ఎంలు/స్కూల్ అసిస్టెంట్లు, సమాన క్యాడర్ల ప్రమోషన్లలో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం విచారణ అధికారిని నియమించింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో ఈ అక్రమాలు జరిగాయి. ఈ సమయంలో డీఈవోగా ఆర్‌ఎస్ గంగాభవాని ఉన్నారు. అలానే ఈ అక్రమాలతో సంబంధం ఉన్న అసిస్టెంట్ డైరెక్టర్ - 1 షేక్ సంధాని, సూపరింటెండెంట్ పి.నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ భాను ప్రశాంత్, అకౌంటెంట్ ప్రియాంక, ఎంఈఓ అబ్దుల్ ఖుద్దూస్, అన్నపూర్ణనగర్ ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం.మల్లికార్జునరావు, ఎస్‌జీటీ డి.నాగరాజకుమారిపై ఇప్పటికే ప్రభుత్వం విచారణ చేపట్టింది. వాళ్ల నుంచి వివరణ కూడా తీసుకుంది. ఇప్పుడు విచారణ అధికారిగా టెక్స్ట్ బుక్ ప్రెస్ డైరెక్టర్ డి.మధుసూదనరావుని నియమిస్తూ ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఏఎన్‌యూ పరీక్ష భవన్‌లో పాము కలకలం



పామును తీసుకెళ్తున్న స్నేక్ క్యాచర్ రమేష్

ఏఎన్‌యూ, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పరీక్ష భవనంలో శుక్రవారం పాము కలకలం రేపింది. పరీక్ష పేపరు పెట్టెల మధ్య పాము దర్శనమిచ్చింది. దీంతో ఒక్కసారిగా సిబ్బంది భయపడ్డారు. వెంటనే వారు స్నేక్ క్యాచర్ రమేష్‌కు సమాచారం ఇవ్వగా.. అతను పామును పట్టి బయటకు విడిచి పెట్టారు. దీంతో ఉద్యోగులు ఊపిరి పీల్చుకున్నారు.

నేటి నుంచి రాజధాని యువతకు నైపుణ్య శిక్షణ

తుళ్లూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): సీఆర్డీఏ అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ సంయుక్తంగా శనివారం నుంచి రాజధాని ప్రాంత యువతకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇవ్వనుంది. ఈ శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత రవాణ, భోజన వసతి కల్పిస్తున్నట్లు శుక్రవారం రాయపూడిలోని సీర్డీఆర్డీఏ ప్రధాన కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. అమరావతిలోని ఎస్‌ఆర్‌ఎం క్యాంపస్‌లో ఈ శిక్షణ జరుగుతుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకుని తరగతులకు హాజరు కావొచ్చు. పూర్తి వివరాలకు లైవ్‌లీహుడ్ స్పెషలిస్ట్ శంకర్‌ను 98484 24207(వాట్సాప్) నంబరు లేదా సీఆర్డీఏ సామాజిక సంక్షేమ విభాగ గ్రూప్ డైరెక్టర్ వెలుగోటి రాములు 8374234588 నంబరుకు సంప్రదించవచ్చు.

డిజిటల్ సేవా కేంద్రాలుగా టీడీపీ కార్యాలయాలు

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర వినూత్న కార్యక్రమం

పొన్నూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలు, సలహాలు, సూచనలు తెలుసుకునేందుకు పొన్నూరు నియోజకవర్గ పరిధిలో డిజిటల్ సేవా కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ శుక్రవారం తెలిపారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు తెలుగుదేశం పార్టీ కార్యాలయాలను సేవా కేంద్రాలుగా మారుస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ సేవల కోసం.. మండలాల వారీగా మొబైల్ నంబర్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. పెదకాకాని- 91542 43604, చేబ్రోలు-91542 43605, పొన్నూరు రూరల్-91542 43606, పొన్నూరు అర్బన్-91542 43607, గుంటూరు కార్యాలయం - 91542 43608 నంబర్లను ప్రజలు సంప్రదించాల్సిందిగా కోరారు. అలాగే ధూళిపాళ్లనరేంద్ర.ఇన్ వెబ్‌సైట్‌లో సమస్యలు తెలియజేయవచ్చని చెప్పారు. 08047360789 టోల్ ఫ్రీ నంబరు కూడా అందుబాటులో ఉంచారు.

43,733 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 38,183 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 43,733 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,161 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10000	17200
నెంబరు. 5	12000	15300
273	---	----
341	10500	16500
4884	---	----
సూపర్ 10	---	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	16200
షార్క్-1	-----	---
బ్యాడిగి	11000	16500
దేవనూరు డీలక్స్	11000	17500
ఆర్మూరు	10000	12700

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	16800
నెంబరు. 5	11000	15000
273	---	---
341	11000	16800
4884	12000	14300
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14800
బ్యాడిగి 355	10000	16500
దేవనూరు డీలక్స్	10500	15800
తాలుకాయలు	5000	7700


ముగ్గురు మృతికి కారణమైన

బాయిలర్ యజమానికి జరిమానా

కొల్లూరు, తెనాలి క్రైం, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : అనుమతులు లేకుండా పసుపు కొమ్ములు ఉడికించేందుకు పెద్ద బాయిలర్ ఉపయోగించి.. ముగ్గురు మరణానికి కారణమైన యజమానికి జరిమానా విధిస్తూ తెనాలి ప్రధాన సివిల్ జడ్జి ఆక పవన్‌కుమార్ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. కొల్లూరు మండలం ఈపూరులంకలోని సొసైటీ డొంకలో ఎం.నరసింహారావుకి చెందిన పొలంలో పసుపు కొమ్ములు ఉడికించేందుకు బాయిలర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా సుగ్గున అంకలక్ష్మి పెద్ద బాయిలర్‌ని నిర్వహిస్తోంది. 2021 ఫిబ్రవరి 25న ఆ బాయిలర్ ఆకస్మికంగా పేలి.. అక్కడ పని చేస్తున్న కూలీలు మూల్పూరి రాజేష్, ఈపూరి ధనభూషణం, ఈపూరి రవివర్మ మృతి చెందారు. ఈ ఘటనలో మరో ఇద్దరు ఈపూరి కిషోర్, నిక్కు చంద్రశేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గుంటూరు బాయిలర్స్ డిపార్ట్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ యజమాని అంకలక్ష్మిపై కోర్టుకు ఫిర్యాదు చేశారు. నేర నిరూపణ కావడంతో నిందితురాలికి రూ.75 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మూడు నెలల సాధారణ జైలు శిక్ష అమలు చేయాలన్నారు. ఆ జరిమానాలో రూ.20 వేలు వంతున చనిపోయిన వారి కుటుంబాలకు, రూ.5 వేలు వంతున గాయపడిన నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించారు. సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పరిశపోగు సునీల్‌కుమార్ బాయిలర్స్ శాఖ తరుపున వాదనలు వినిపించారు.

జనాభా దామాషా మేరకు ఓబీసీలకు రిజర్వేషన్

● కేంద్ర మంత్రులకు కేసన విజ్ఞప్తి



కేంద్ర మంత్రి పెమ్మసానికి వినతిపత్రం అందజేస్తున్న కేసన

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జనాభా దామాషా మేరకు ఓబీసీలకు చట్టసభల్లో, స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్‌షా, వీరేంద్ర కుమార్, కింజరాపు రామ్మోహన్‌నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ఇతర నేతలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ల పేరిట అగ్రవర్ణ పేదలకు 103వ రాజ్యాంగ సవరణ చేసి మరీ ఇచ్చిన పది శాతం రిజర్వేషన్‌లతోనే 50 శాతం పరిమితి దాటిపోయిందన్న సుప్రీం, అలాంటప్పుడు ఓబీసీల రిజ్వేషన్‌లతోనే మొత్తం రిజర్వేషన్‌లు 50 శాతం మించిపోయాయనటం అసంబద్ధం, సామాజిక అన్యాయమన్నారు. దీనిపై కేంద్ర మంత్రులు సానుకూలంగా స్పందించినట్లు కేసన తెలియజేశారు. సంఘం నేతలు కుమ్మర క్రాంతికుమార్, అన్నవరపు నాగమల్లేశ్వరరావు, శ్రీనివాసరావు , జగదీష్, కాశీ విశ్వేరరావు తదితరులున్నారు.

Om Sri Sai Ram



First Death Aniversery



1940-2024

We pay our heartfelt tribute to a life devoted to selfless services, humanitarian endevours, and spiritual discipline.

SHRI K. NARAYANA RAO

Former President of Sri Sathya Sai Seva Organisations

(Call Gas)

Though a year has passed since his physical departure,
he has not left us—he has merged with Bhagawan Sri Sathya Sai Baba varu,
attaining eternal peace at His divine lotus feet. His noble values, compassion,
and unwavering commitment to service continue to live on and inspire us all.

20 -12 -2025 Saturday Morning At 11:00 Am onwards

Venue

Sri Sathya Sai Spiritual City Sai Bommidala Nagar NH 16 Guntur By Pass - 3

Kovelamudi Ravindra (Nani)

Guntur



పేపర్ గుజ్జు పరిశ్రమకు తరలించనున్న కలప

గణనీయంగా జామాయిల్ సాగు



జామాయిల్ తోట

నూజెండ్ల, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రతికూల వాతావరణం, మార్కెట్‌లో వాణిజ్య పంటలకు గిట్టు బాటు ధర లభించక పోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వైపు మొగ్గు చూపుతున్నారు. ఇందులో ముఖ్యంగా కాగితం గుజ్జు పరిశ్రమకు ఉపయోగ పడే జామాయిల్, సుబాబుల్, సరివి తోటల పెంపకం చేపడుతున్నారు. నూజెండ్ల మండలంలో వీటి సాగు విస్తీర్ణం విస్తృతంగా పెరిగింది. మండలంలో సాగు భూముల 22 వేల ఎకరాల్లో.. ఆహార, వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. జామాయిల్ సాధారణ సాగు విస్తీర్ణంగా ఆరు వేల ఎకరాలు కాగా.. నేడు 6,800 ఎకరాలకు పైగా జామాయిల్ తోటలు విస్తరించాయి. 1,600 ఎకరాల్లో సుబాబుల్ నాలుగు వందల ఎకరాల్లో సర్వి, ఎర్ర చందనం, శ్రీ గంధం మొక్కలు నాటారు. దాదాపుగా సాగు విస్తీర్ణంలో సగం శాతం కలపకు పనికి వచ్చే మొక్కలు నాటడం జరిగింది. వరి ధాన్యం దిగుబడి అంతంత మాత్రంగా ఉండటం, సరైన మార్కెట్ ధర లభించక పోవడంతో.. పొగాకు సాగుపై నియంత్రణ ఉండటం, గతేడాది మిర్చి ధరలు పడిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కాగితపు గుజ్జు పరిశ్రమకు ఉపయోగించే కలపకు డిమాండ్ ఉండటం, రెండు సంవత్సరాలకు అమ్మకానికి వచ్చే విధంగా టిష్ కల్చర్ క్లోనింగ్ మొక్కలు అందుబాటులో రావడంతో రైతులకు ప్రస్తుత సమయంలో మంచి ఆదాయం వస్తోంది. దీంతో ఒక్కొక్క రైతు వందల ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. వినుకొండ ప్రాంతంలో కూడా ఇదే విధమైన పరిస్థితి నెలకొని ఉండటంతో ఈ ప్రాంతంలో సంబంధిత కలపను వినియోగించుకొని పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

"లాహిరిలాహిరిలో.... ఓహో జగమే ఊగెనుగా... తూగెనుగా....ఇలా పాడుకుంటూ...నిండు జాబిల్లి వెదజల్లే పండు వెన్నెలను ఆస్వాదిస్తూ పడవలో జల విహారం చేస్తుంటే....ఆహా ఈ ఊహే ఎంత మధురంగా ఉందో కదా...ఇలా కలలు గనని వారుంటారా...ఈ మధురానుభూతులను ఆస్వాదించాలని కోరుకోని వారుంటారా... ఇప్పుడు ఈ కోరికలు, ఊహలు నెరవేరే సమయం ఆసన్నమైంది. అతి త్వరలోనే సూర్యలంక తీరానికి హౌస్ బోట్ అందుబాటు లోకి రానుంది. బీచ్ బ్యాక్ వాటర్ ప్రవాహాలు ఇందుకు వేదికగా నిలవనుండగా, బోట్‌లోనే ఇంటి తరహా సదుపాయాలన్నీ కల్పించి పర్యాటకులకు సరికొత్త అనుభవాన్ని కల్పించడానికి ఏపీ టూరిజం కార్యాచరణ రూపొందించింది."



తీరం సమీపంలో హౌస్ బోటింగ్ ప్రయాణానికి ప్రతిపాదిత కాలువ

- సూర్యలంక తీరంలో పర్యాటకం కొత్త పుంతలు
- అతిథులకు కేరళ తరహా హౌస్‌బోట్ల అనుభవం
- ఇప్పటికే గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఏపీటీడీసీ
- వచ్చే ఏడాది ప్రథమార్ధంలో అందుబాటులోకి

లాహిరి లాహిరి లాహిరిలో

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

కేరళలో హౌస్ బోట్ పర్యాటకం ద్వారా దేశీ, విదేశీ పర్యాటకులను పెద్ద సంఖ్యలో ఆకర్షిస్తున్నారు. ఇప్పుడు అదే నమూనాలో ఇక్కడ కూడా ప్రవేశపెట్టనున్నారు. తొలి దశలో భాగంగా నాలుగు బోట్లను సిద్ధం చేసి పర్యాటకులకు సరికొత్త అనుభూతి పంచడానికి యంత్రాంగం సిద్ధమైంది. క్షేత్రస్థాయి సర్వేతో పాటు ఫీజిబిలిటీ కూడా అనుకూలంగా ఉండడంతో ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే ఏడాది ప్రథమార్థంలోనే ఈ తరహా సేవలను అందుబాటులోకి తెస్తామని పర్యాటకశాఖ చెబుతోంది

● కార్యాలయం ఎప్పుడు..?

ఓ వైపు పదుల కోట్లతో బీచ్ అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి. ఇంకో వైపు బోట్ టూరిజంపై కదలిక, హోం స్టేపై ప్రత్యేక శ్రద్ధ ఓ విధంగా చూస్తే పర్యాటకం అనేది ప్రభుత్వ ప్రాధమ్యాలలో తొలి వరుసలో ఉంది. ఇన్ని జరుగుతున్నా జిల్లా కేంద్రం బాపట్లలో ఇంత వరకు జిల్లా పర్యాటకశాఖ కార్యాలయం లేకపోవడం విడ్డూరం. ఒక్కరంటే ఒక్కరు కూడా పర్యాటక సిబ్బందిని కేటాయించకపోవడం ఓ ఎత్తు యితే జిల్లా ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఇచ్‌చార్జితో మొక్కుబడిగా పాలన సాగిస్తున్నారు. పర్యాటకం పరంగా ప్రభుత్వం వేస్తున్న అడుగులు భారీగా ఉంటుంటే కనీసం కా ర్యాలయం కూడా లేకపోవడం సరైన సంకేతం కాదనే అభి ప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా కలెక్టర్ వినో ద్‌కుమార్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది.

● హౌస్ బోట్ ప్రత్యేకతలివే...

హౌస్ బోట్‌లో విహరించే పర్యాటకులు తీరం అందాలు వీక్షించడంతో పాటు, సముద్రంలోని మత్స్య సంపదను దగ్గర నుంచి చూడడం వంటి ప్రత్యేక అనుభూతిని పొందవచ్చు. మడ అడవుల వీక్షణం అదనం. సూర్యలంక నుంచి నిజాంపట్నం వరకు దాదాపు 23 కిలోమీటర్ల మేర హౌస్‌బోట్‌లో ప్రయాణించే వీలుంటుంది. వీటిలోనే ప్రత్యేక వంటకాలు సిద్ధం చేస్తారు. సమీప గ్రామాల్లోని ప్రత్యేకతలను పర్యాటకులకు పరిచయం చేస్తారు. రాత్రి సమయంలో కూడా దానిలోనే బస చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. బోట్లలో అందించే సదుపాయాల విషయంలో మూడు కేటగిరీల వారీగా రేట్లు ఫిక్స్ చేసి అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేలా చూడనున్నారు. ప్రభుత్వం హౌస్ బోట్ టూరిజాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తే ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున లభించే అవకాశాలుంటాయి. అలాగే ఈ హౌస్ బోట్లు మినీ వేడుకలకు డెస్టినేషన్ పాయింట్లుగా మారే అవకాశం ఉంటుంది. బర్త్‌డే పార్టీలు, వివాహ వేడుకలు, పరిమిత సెలబ్రేషన్స్ అన్నింటికీ బోట్లే వేదికగా మారడంతో పాటు తీరమే గమ్యస్థానంగా నిలవనుంది

● సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా....

హౌస్ బోట్ టూరిజంపై కదలిక రావడం వెనుక సచివాలయంలో సీఎం చంద్రబాబు ప్రకటన కూడా కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రమాణాలు పాటించని రిసార్టుల నిర్మాణాలను అభివృద్ధి పేరిట ఎంకరేజ్ చేయవద్దని కూడా సీఎం సున్నితంగా హెచ్చరించారు. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో కూడిన రిసార్టులు పర్యాటకులకు అందుబాటులోకి తేవాలని, ఇదే సమయంలో సామాన్యుడికి కూడా నాణ్యతతో కూడిన విహారం అందేలా చూడడం ప్రభుత్వ బాధ్యతని ఆయన గుర్తు చేశారు. బీచ్ అభివృద్ధికి పక్కా ప్రణాళికలతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌కు సూచించారు.

తిరిగిచ్చిన పోలీసు అధికార్లు

(5వ పేజీ తరువాయి)

విచారణ వేగవంతం చేశారు.

ఆ పోలీసుల బదిలీ వెనుక సీఐ హస్తం

కార్ల కేసును ఛేదించడంతో.. చిలకలూరిపేట ఐడీ పార్టీకి చెందిన ఇద్దరు ఏఎస్ఐలు, ఒక హెచ్‌సీ, ఒక కానిస్టేబుల్‌ను బదలీ చేశారు. వీరి బదిలీ వెనుక జిల్లాలోని కీలక స్థానంలో ఉన్న సీఐ పాత్ర ఉందని ప్రచారం జరగుతోంది. కేసు విచారణలో కీలకంగా వ్యహరించిన టీంను బదిలీ చేయడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఒక హత్య కేసును ఛేదించడంలో.. కీలకంగా వ్యవహరించిన ఈ బృందాన్ని డీజీపీ అవార్డులు కూడా అందజేశారు. నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు, చిలకలూరిపేట సీఐ సుబ్బనాయుడు, బదలీ అయిన ఏఎస్‌ఐలు రోషిబాబు, సుబ్బారావు, హెచ్‌సీ శ్రీధర్, కానిస్టేబుల్ ఇర్మియా అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.



ఊటీలా..సిటీ..

● మంచు కురిసే వేళలో...

మంచు కురిసే వేళలో.. మనోహరమైన దృశ్యాలు ఆవిష్కృతమవుతున్నాయి. కొన్ని ప్రాంతాలు ఊటీ అందాలను తలపిస్తుండగా.. మంచు తెరలు రహదారులను.. కమ్మేస్తున్నాయి. గుంటూరు నగరంలో శుక్రవారం ఉదయం 7 గంటల వరకు దట్టమైన మంచి కురిసింది. ఈ సమయంలో ప్రకృతి అందాలు కనువిందు చేశాయి. అలాగే కర్లపాలెం మండల కేంద్రంలో.. జాతీయ రహదారిపై మంచు దుప్పటి పరుచుకుంది. కనీసం 10మీటర్ల దూరం కూడా ఎదురుగా ఏమి వస్తుందో.. కనిపించని పొగమంచు కురిసింది.

- గుంటూరు సిటీ, కర్లపాలెం



గుంటూరు నగరం.. మంచుమయం



గుంటూరు సిటీలో మంచు దుప్పటి..



కర్లపాలెం: దట్టమైన పొగమంచులో.. దీపాల వెలుగులతో వెళ్తున్న బస్సు



హిమ రేణువులతో..చిగురాకు వణికే..



సాలె గూడు చల్లగా..

24న మహ్మద్ రఫీ మ్యూజికల్ నైట్

● బ్రోచర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): భారత సినీ సంగీత ప్రపంచంలో అమరగాయకుడిగా పేరుగాంచిన పద్మశ్రీ మహ్మద్ రఫీ జయంతి కార్యక్రమానికి గుంటూరు నగరం వేదిక కాబోతోంది. ఆయన జయంతిని పురస్కరించుకుని ఈ నెల 24న సాయంత్రం 6గంటలకు గుంటూరులోని శ్రీ వెంకటేశ్వరవిజ్ఞాన మందిరం ప్రాంగణంలో మ్యూజికల్ నైట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ప్రత్యేక చొరవ తీసుకుని కార్యక్రమాన్ని రూపొందించారు. గుంటూరులోని ఎంపవర్ ఫౌండేషన్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆయన ఏర్పాటు చేస్తున్నారు. హిందుస్తానీ శాస్త్రీయ సంగీతాన్ని అభ్యసించిన రఫీ 1941లో 'గుల్‌బలోచ్' అనే పంజాబీ సినిమాతో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. తెలుగులోనూ అద్భుతమైన పాటలు పాడి తెలుగు ప్రజల మనసులు గెలుచుకున్నారు. భారత దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా అన్ని విభాగాల్లో 17 భాషల్లో వేల సంఖ్యలో రఫీ పాటలు పాడారు.

● బ్రోచర్ ఆవిష్కరణ..

మ్యూజికల్ నైట్ బ్రోచర్‌ను ఎమ్మెల్యే నసీర్ శుక్రవారం ఆవిష్కరించారు. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తన సుమధుర స్వరంతో ప్రజలను అలరించిన మహ్మద్ రఫీ జీవితం చిరస్మరణీయమన్నారు. ఆయన ఖ్యాతిని ఇనుమడింపజేసేలా గుంటూరు నగరంలో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన అద్భుత గీతాలతో ప్రజల గుండెల్లో స్థానం పొందిన రఫీకి గుంటూరు ప్రజల తరపున నివాళిగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.



మ్యూజికల్ నైట్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నసీర్ తదితరులు

కార్మిక సిటీకి కల్యాణ శోభ

- వెంకన్న వివాహానికి ముస్తాబైన పిడుగురాళ్ల
- టీటీడీ నుంచి తరలివచ్చిన ఉత్సవవిగ్రహాలు, పూజారులు
- 25 వేల మంది భక్తుల కోసం ఏర్పాట్లు



జానపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన స్వాగత ద్వారాలు



స్వామివారి ఆశీర్వాదం అందుకుంటున్న ఎమ్మెల్యే యరపతినేని, నిఖిల్, డీఎస్పీ జగదీష్ తదితరులు

పిడుగురాళ్ల, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు కార్మిక సిటీ పిడుగురాళ్లకు తరలివచ్చారు. శ్రీవారి కల్యాణ వేడుక కోసం లైమ్‌సిటీ అంగరంగ వైభవంగా ముస్తాబైన వేళ ఉత్సవమూర్తులతో తిరుమల పూజారులు పట్టణానికి వేంచేశారు. పిడుగురాళ్లలోని జానపాడు రోడ్డులోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వివాహ వేదిక కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతులతో కనువిందు చేస్తోంది. తిరుమల తిరుపతిని తలపించే పద్ధతిలో ఏర్పాటు చేసిన గుడి, గోపురం చూపరులను మైమరపిస్తోంది.

పూర్తయిన ఏర్పాట్లు

శ్రీ శ్రీనివాస కల్యాణం వైభవోపేతంగా శనివారం జరుగనున్నది. ఏర్పాట్లను ఎమ్మెల్యే యరపతినేని దగ్గరుండి పర్యవేక్షించారు. దేవదేవుని కల్యాణం తిలకించేందుకు పల్నాడు ప్రాంతం నుంచి 25 వేల మంది భక్తులు రానున్నారు. వారు కల్యాణం తిలకించే విధంగా తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణమంతా విద్యుద్దీపాలంకరణ, వెంకటేశ్వరుని నామస్మరణ ప్రతిధ్వనిస్తుంది.

ప్రత్యేక ఆహ్వానితులు

శ్రీ శ్రీనివాసుని కల్యాణం తిలకించేందుకు గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ కృష్ణారావు మరికొంత మంది పోలీసు, రెవెన్యూ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. కల్యాణం ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, నిఖిల్, గురజాల డీఎస్పీ జగదీష్, సీఐ వెంకట్రావు పరిశీలించారు. నలుగురు డీఎస్పీలు, 25 మందికి పైగా సీఐలు, ఎస్ఐలు, 400 మందికి పైగా పోలీసు సిబ్బంది బందోబస్తులో పాల్గొననున్నారు.

యూరియా.. రూ.450

(5వ పేజీ తరువాయి)

రూ.350కి విక్రయిస్తున్నా క్రిమిసంహారకాలు కొనుగోలు చేయాల్సి వస్తుం దని రైతులు చెప్తున్నారు. తెనాలి, పరిసర గ్రామాల్లో కట్ట యూరియా ధర బుధ, శుక్రవారాల్లో రూ.370 నుంచి రూ.450 వరకు పలికింది. తెనాలి పట్టణంలో అయితే రూ.400 వరకు అమ్మకాలు జరిపారు. గుంటూరు, బాపట్ల జిల్లా పరిధిలోని గ్రామాల్లో యూరియా రూ.410 నుంచి రూ.420 ధరకు కొన్నామని రైతులు చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో రూ.400నుంచి రూ.430వరకు, మండల కేంద్రాల్లో రూ.450 వరకు వసూలు చేస్తున్నారు.

రైతు అవసరాలను ఆసరా చేసుకుని దోపిడీ

రబీ సీజన్‌లో సాగు చేసే పంటలకు ఎకరాకు 5 కట్టలు యూరియా అవసరం. ఈ ప్రకారం ఒక్క తెనాలి పశ్చిమ డివిజన్‌లోనే 22.5 లక్షల యూరియా బస్తాల అవసరం. అయితే ఇందులో సగం కూడా అందుబాటులో లేదు. ఇదే పరిస్థితి బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ ఉంది. అరకొర సరఫరా ఉన్నా అది నల్లబజారుకు తరలిపోతుంది. డీసీఎంఎస్ కేంద్రాలు, పీఏసీఎస్‌లు, రైతు సేవా కేంద్రాలకు సరఫరా తక్కువగా ఇస్తుండటంతో రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అందడంలేదు. రైతుల ఆందోళనను వ్యాపారులు సొమ్ముచేసుకుంటున్నారు. బహిరంగంగానే రైతులు దోపిడీకి గురవుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోంది. నెల క్రితం దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు అధిక ధరలపై చర్యలు తప్పవని, అవసరమైతే లైసెన్సులు కూడా రద్దు చేస్తామని వ్యాపారులను హెచ్చరించారు. ప్రస్తుతం అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్నా.. క్రిమిసంహారక మందులు అంటగడుతున్నా అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా తమకు సంబంధం లేదన్నట్లుగా ఉన్నారు. దీంతో వ్యాపారుల దోపిడీకి అడ్డులేకుండా పోతోంది.

ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలు

● జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా



సెమీ క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా, సీఈఓ జ్యోతిబసు, డాక్టర్ సురేష్‌కుమార్

గుంటూరు సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): క్రిస్మస్‌ను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా అన్నారు. పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, జడ్పీ ఉద్యోగులు సంయుక్తంగా నిర్వహించిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. సమావేశానికి అకౌంట్స్ ఆఫీసర్ పుల్లగూర శామ్యూల్ పాల్ అధ్యక్షత వహించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. భూలోకంలో ఏసుక్రీస్తు 33 సంవత్సరాలు జీవించి ఎన్నో అద్భుత కార్యాలు చేశారన్నారు. సీఈఓ వీర్ల జ్యోతిబసు మాట్లాడుతూ త్యాగం, కరుణ, ప్రేమ ఏసుక్రీస్తు చూపిన మార్గాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ ఏసు క్రీస్తు ఈ లోకానికి మత వ్యాప్తి కోసం రాలేదని ఆయన ప్రపంచానికి మార్గాన్ని చూపారని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌సి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ. క్రీస్తు మార్గం అనుచరణీయమన్నారు. తొలుత పాస్టర్ నెమలికంటి న్యూటన్ కె.సంగితరావు క్రిస్మస్ సందేశాన్ని వాక్య పరిచర్య చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు అతిథులు క్రిస్మస్ ట్రీని ప్రారంభించి.. క్రిస్మస్ కేకును కట్ చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు నంబూరు నిర్మల భారతి, మాజీ అధ్యక్షుడు రామచంద్ర రావు, మహిళా యూనిట్ నాయకురాలు తోట ఉషా దేవి, అత్తోట పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిబార్ 21వ స్నాతకోత్సవం

● 132 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం

పెదకాకాని, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): సిబార్ దంతవైద్య కళాశాల 21వ స్నాతకోత్సవం వైభవంగా శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా ఎస్ఆర్ఎం అమరావతి యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ సి.హెచ్. సతీష్‌కుమార్, అతిథులుగా అమెరికాలోని రట్జర్స్ యూనివర్సిటీ డెంటల్ స్కూల్ ఓరల్ డయాగ్నొస్టిక్స్ విభాగ అధిపతి డాక్టర్ స్టీవెన్ ఆర్ సింగర్, భారత దంత వైద్య మండలి మెంబర్ డాక్టర్ పి.రేవతి పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి స్నాతకోత్సవాన్ని.. సతీష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీహెచ్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. ఇటువంటి అద్భుతమైన కళాశాలలో విద్య నేర్చుకోవడం ఒక మంచి అవకాశమన్నారు. ఫ్యూచర్ రెడీ విద్యార్థులను తయారు చేస్తున్నందుకు సిబార్ కళాశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను మెచ్చుకున్నారు. కళాశాల డీన్ డాక్టర్ ఎల్.కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యార్థులకు దంత వైద్యంలో ఉన్నతమైన విధివిధానాల కోసం.. అన్ని అత్యాధునిక సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమణారెడ్డి గత సంవత్సరం సిబార్ కళాశాల, ఇప్పటి గ్రాడ్యుయేటింగ్ బ్యాచ్ సాధించిన ఘనతలను గురించి అందరికీ తెలియజేశారు. డాక్టర్ స్టీవెన్ ఆర్ సింగర్, డాక్టర్ పి.రేవతి ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బంగారు పతకాలు ప్రదానం చేశారు. ఈ స్నాతకోత్సవంలో మొత్తం 132 మంది విద్యార్థులకు బీడీఎస్, ఎండీఎస్ పట్టాలను అందించారు. కళాశాల డైరెక్టర్స్ డాక్టర్ టి. కృష్ణమోహన్, ఎల్. ప్రణీత్, వైస్ డీన్ డాక్టర్ మన్నె ప్రకాష్, డాక్టర్ బొల్లా నగేష్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సతీష్‌కుమార్, పక్కన డాక్టర్ ఎల్‌కేపీ, స్టీఫెన్ ఆర్ సింగర్ తదితరులు

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



అంగన్వాడీ సిబ్బందికి మొబైల్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నసీర్

అంగన్వాడీల బలోపేతానికి చర్యలు

● తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ చెప్పారు. గుంటూరు తూర్పు కార్యాలయంలో శుక్రవారం ఆయన 139మంది అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ మొబైల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామ ని వెల్లడించారు. దీంతోపాటు చిన్నారులకు ప్రాథమిక విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలకు 5జీ మొబైల్స్ ఇస్తున్నట్లు చెప్పారు. సేవలను పారదర్శకంగా అందించేందుకు ఇదెంతో ఉపయోగపడుతుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.



జ్యోతి వెలిగించి స్పోర్ట్స్ మీట్ ప్రారంభిస్తున్న రవినాయుడు, చిత్రంలో మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు

స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో క్రీడలు అత్యంత కీలకం

● ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవినాయుడు

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనలో క్రీడలు అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదర్శ్ పేరుతో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. రవినాయుడు మాట్లాడుతూ చదువొకటే లక్ష్యంగా ఉన్న ప్రస్తుత టెక్నాలజీ యుగంలో కూడా క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. మేయర్ కోవెలమూ డి రవీంద్ర మాట్లాడుతూ యువత విద్యార్థి దశలో క్రీడలపై ఆసక్తి చూపాలని తెలిపారు. కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణమూర్తి, డైరెక్టర్ పీఎం. ప్రసాద్ మాట్లాడుతూ కబడ్డీ, వాలీబాల్, త్రోబాల్, చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.అఫ్రోజ్ ఖాన్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ మెంబర్ ఎస్.సంతోష్‌కుమార్, కళాశాల అధ్యక్షులు ఎస్వీఎస్ సోమయాజి, ప్రిన్సిపాల్ సీహెచ్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వజ్రాల నర్సిరెడ్డి, కొల్లా సుస్మితా చౌదరి, ఫిజికల్ డైరెక్టర్ కోసూరి రవి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు

గుంటూరు(కార్పొరేషన్), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పబ్లిక్, కమ్యూనిటీ టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సులబ్ సంస్థ ప్రతినిధులు, ప్రజారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం లక్ష్మీపురం, బ్రాడీపేట ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్స్, ఇన్నర్ రింగ్‌రోడ్‌లో అభివృద్ధి పనులు, భారత్‌పేటలో పీజీ ఆర్ఎస్ లో అందిన ఫిర్యాదును పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ తొలుత టాయిలెట్ల శుభ్రత, నిర్వ హణ, నీటి సదుపాయం, వినియోగదారులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, కొన్ని చోట్ల లోపాలు కనిపించడంతో సంబంధిత అధికారు లకు తక్షణమే సరిదిద్దాలని ఆదేశించారు. సిటీ ప్లానర్ డి.రాంబాబు, ఈఈ వేణుగోపాల్, డీఈఈ సతీష్‌కుమార్, ఎస్ఎస్ ఐజాక్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

మూత్రాశయంలో.. అరుదైన ‘పెక్ కణితి’ తొలగింపు!

● శ్రీ ప్రతిమ హాస్పిటల్‌లో క్లిష్టమైన శస్త్రచికిత్స



కోలుకున్న జనార్ధన్‌తో వైద్యులు అర్జున్ ప్రకాశ్, సాయికృష్ణ (ఇన్‌సెట్లో) తొలగించిన పెక్ కణితి

గుంటూరు మెడికల్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మూత్రాశయంలో ఏర్పడిన అరుదైన పెక్ కణితితో బాధపడుతున్న రోగికి శ్రీప్రతిమ హాస్పిటల్‌లో క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి మూత్ర సమస్య నుంచి విముక్తి కలిగిం చారు. వివరాల్లోకి వెడితే.. గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరుకు చెందిన జనార్ధన్ (43)కు మూత్రాశయంలో 9 సెంటీమీటర్ల కణితి ఏర్పడటంతో.. మూత్రకోశం ఒత్తుకుపోయి మూత్ర ధారణ సరిగా జరగడం లేదు. అతడు పలు ఆసుపత్రులను ఆశ్రయించినా, ఇది కేన్సర్ కణితి కాదని తేలడంతో.. సాంకేతిక సమస్యలతో కణితి తొలగించేందుకు వైద్యులు ముందుకు రాలేదు. గత నెలలో శ్రీ ప్రతిమ హాస్పిటల్‌లో యూరాలజిస్ట్ అర్జున్ ప్రకాష్‌ను సంప్రదించారు. బాధితుడి పరిస్థితి చూసి ఆపరేషన్ చేసేందుకు వైద్యులు సిద్ధమయ్యారు. మూత్రాశయం దెబ్బతినకుండా కణితిని తొలగించడం వైద్యులకు సవాల్ వంటింది. ఈ నేపథ్యంలో రేడియాలజిస్టుల సలహాలు తీసుకొని వైద్యులు ఆపరేషన్ చేశారు. రెండున్నర గంటల పాటు జరిగిన సర్జరీలో యూరాలజిస్ట్ డాక్టర్ అర్జున్ ప్రకాశ్, అత్యంత నైపుణ్యంగా కణితిని తొలగించారు. కణితి తొలగింపుతో మూత్రాశయం, మూత్రనాళం సాధారణ స్థితికి మారి బాధితుడికి ఊరట కలిగింది. డాక్టర్ అర్జున్ ప్రకాశ్ మాట్లాడుతూ వైద్య పరిభాషలో ఈ కణితిని పెరి వ్యాస్క్యులర్ ఎపిథీలియాయిడ్ సెల్ ట్యూమర్ (పెకోమా ట్యూమర్)గా పిలుస్తామని తెలిపారు. దేశీయ వైద్య రంగంలో ఇప్పటి వరకు ఇటువంటివి నాలుగు కేసులు మాత్రమే నమోదైనట్లు చెప్పారు. డాక్టర్ బీ.సాయికృష్ణ, డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ శ్రీకర్ పాల్గొన్నారు.

నూతన చట్ట సవరణలతో ఉపాధి హామీ పూర్తిగా నిర్వీర్యం

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కేంద్రం తీసుకొచ్చిన సవరణలతో ఉపాధి హామీ చట్టం భవిష్యత్తులో పూర్తిగా నిర్వీర్యమవుతుందని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు ఆందోళన వ్యక్తం చేశారు. 2025 ఉపాధి చట్టం(గ్రామీణ్) రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బ్రాడీపేట, యూటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సంఘ జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేఎస్ లక్ష్మణరావు పాల్గొని ప్రసంగించారు. ఉపాధి హామీ చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత దేశంలోనూ, రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు ఆర్థిక స్వావలంబన లభించిందన్నారు. మహాత్ముడి పేరు తొలగించి గాడ్సే వారసులమని బీజేపీ నాయకులు నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పని హక్కును కాలరాస్తున్న 2025 బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్‌కుమార్, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కే.ఈశ్వరరావు, నరసింహారావు, ఎన్.వేణుగోపాల్‌రావు, ఎం.హనుమంతరావు, నేతాజీ, పాశం రామారావు, సురేష్, కే.అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

జడ్పీ సిబ్బందికి వస్త్రాలు అందజేసిన చైర్‌పర్సన్

గుంటూరు సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్‌లో పని చేస్తున్న ఉద్యోగులకు చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా క్రిస్మస్ కానుక గా నూతన వస్త్రాలను శుక్రవారం అందజేశారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ అందరూ సంతోషంతో క్రిస్మస్ జరుపుకో వాలని అన్నారు. అందరితో కలిసి చేసుకునేదే క్రిస్మస్ అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ అన్నారు.

ఎదుటివారికి సహాయపడటమే నిజమైన భక్తి

● జీఎంసీలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

● నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



ప్రసంగిస్తున్న మేయర్ రవీంద్ర, వేదికపైన ఎమ్మెల్యే నసీర్, కమిషనర్, కార్పొరేటర్లు, అధికారులు

గుంటూరు(కార్పొరేషన్), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు మార్గం లో ఎదుట వారికి సహాయపడడమే నిజమైన భక్తి అని నగర మేయర్ కోవెల మూడి రవీంద్ర అన్నారు. శుక్రవారం గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సెమి క్రిస్టమస్ వేడుకల్లో ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, డిప్యూటి మేయర్ షేక్ సజీలా, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు. మేయర్ మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల ద్వారా ఏసుక్రీస్తు సందేశాన్ని నేటి తరానికి తెలియచేస్తున్నారన్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా సంక్రాంతి వేడుకలు, సెమి క్రిస్మస్ వేడుకలు, ముస్లిం పర్వదినాలైన బక్రీద్, రంజాలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ మత సామరస్యానికి కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక ప్రజలు క్రిస్టమస్ పండుగను జరుపుకుంటారన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీఎంసీ సెమీ క్రిస్టమస్ వేడుకల నిర్వహణ ద్వారా సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తుందన్నారు. సర్వమత సమ్మేళనంగా భారతదేశం ఉంటుందన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో....



సెమీ క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులకు కేక్ తినిపిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఆర్మ్ రిజర్వ్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొని క్రిస్మస్ సందేశం ఇచ్చా రు. ముందస్తుగా పోలీస్ అధికారులు, సిబ్బందికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపా రు. పాస్టర్ ప్రేమానందం సెమీ క్రిస్మస్ ప్రార్థన కార్యక్రమాన్ని నిర్వహించి, క్రీస్తు సందేశాన్ని అందించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది తమ కుటుంబసభ్యులతో సంతోషంగా క్రిస్మస్ జరుపుకోవాలని, అందరికి ముందస్తుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్నారులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రమణమూర్తి (అడ్మిన్), హనుమంతు, ఎస్బీ సీఐ అల హరి శ్రీనివాస్, సురేష్, సంపంగిరావు, ఏసురాజు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....



మాట్లాడుతున్న జస్టిస్ రఘునందనరావు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుంటూరు బార్ అసోసియేషన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ రావు రఘునందనరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ శాంతి, సమానత్వం, సోదర భావాన్ని అలవర్చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.కళ్యాణ చక్రవర్తి ప్రసంగించారు. పాస్టర్ సుమన్ సుధ క్రీస్తు సందేశం ఇచ్చారు. కార్యక్రమం లో గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వై.శివసూర్యనారాయణ (బబ్లూ), బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

శ్రీసరస్వతి కమిటీ ఎయిడెడ్ స్కూల్లో....

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక సీతారాంనగర్‌లోని శ్రీ సర స్వతీ కమిటీ ఎయిడెడ్ ప్రాథమికోన్నత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఈవో జ్యోతికిరణ్ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆచరణీయమని క్షమాగుణం విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి డీవీ సుబ్బారావు, ఇండియన్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరా వు, బిషప్ శ్యామ్‌సన్ రాబర్ట్, పాఠశాల డైరెక్టర్లు ఉమ్మడిశెట్టి వెంకటేశ్వర్లు, వరలక్ష్మి, డి.శ్రీనివాసరావు, సంకటి సాంబశివరావు, బండి రామ ప్రభు, హెచ్ఎం మానసవీణ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత బాధ్యతగా భావించాలి

● ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్‌రెడ్డి

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రతను ప్రజలందరూ బాధ్యతగా భావించాలని ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ ఎస్ సురేష్‌రెడ్డి కోరారు. ఎన్టీఆర్ బస్టాండ్‌లో ఔట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులకు యాప్రాన్‌లు, డస్ట్‌బిన్‌లు, చీరలు, స్వెట్టర్‌లు, హమాలీలకు దుప్పట్లు, స్వెట్టర్‌లు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం చైర్మన్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ బస్టాండ్‌లలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించటమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ పేరుతో శుభ్రత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. డీపీటీవో సామ్రాజ్యం మాట్లాడుతూ స్వచ్ఛత అనేది సంస్కృతి లో భాగమని, జిల్లాలోని ఐదు డిపోల్లో స్వచ్ఛ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు-1, 2 డిపో మేనేజర్ రామకృష్ణ, సీహెచ్ సునీత, ఏటీఎం సాంబశివ పలువురు ఉద్యోగులున్నారు.



ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, డీపీటీవో సామ్రాజ్యం

వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు పిలుపునిచ్చారు. లాలుపురంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 25న అమరావతిలో జరిగే జయంతి ఉత్సవాలు, విగ్రహ ప్రతిష్ఠ, అనంతరం జరిగే సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.సురేందర్‌రెడ్డి, బిట్రా శివన్నారాయణ, జూపూడి రంగరాజు, ఈదర శ్రీనివాసరెడ్డి, యడ్లపాటి స్వరూ పరాణి, జూపూడి రంగరాజు పాల్గొన్నారు.

గ్రామీణ ఉపాధి హామీపై అనవసర రాజకీయం

గ్రామీణ హామీ పథకానికి పేరు మార్పు, చట్ట సవరణలపై కాంగ్రెస్, కమ్యూనిస్టులు అనవసర రాజకీయం చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ మండిపడ్డారు. ఈ పథకంలో అనేక అవకతవకలు జరిగాయని కేంద్రం గుర్తించిదని అన్నారు. అందుకే పటిష్ఠమైన సవరణలతో కొత్త చట్టాన్ని రూపొందించారని అన్నారు. మహాత్ముడికి బీజేపీ ఇచ్చినంత గౌరవం ఎవరూ ఇవ్వలేదన్నారు. ఆయన పేరుతో కాంగ్రెస్, కమ్యూనిస్టులు దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.

ఉద్యానశాఖ పనితీరుపై సమీక్ష

గుంటూరు సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ఉద్యానశాఖ పనితీరుపై జడ్పీ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ కె.శ్రీనివాసులు పాల్గొని రబీ 2025-26, ఖరీఫ్ 2026, రబీ 2026 (మూడు సీజన్స్) పంట ప్రణాళిక సిద్ధం చేసే విధి విధానాలపై సమీక్ష నిర్వహించారు. అదనపు ఉద్యాన సంచాలకులు ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యాన పంటల విస్తరణ, డ్రిప్, స్ప్రింక్లర్స్ ఇరిగేషన్ పథకాన్ని విస్తరణ చేయడం, ప్రొడక్ట్ పర్ఫెక్షన్, పునరుజ్జీవనం, పంట కోత అనంతర యాజమాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో 26 జిల్లాలకు చెందిన ఉద్యాన అధికారులు, సాంకేతిక అధికారులు పాల్గొన్నారు.

మన సంస్కృతిని భావితరాలకు అందించాలి

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): మన సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని అన్నమయ్య పీఠం, తిరుపతి నిర్వాహకులు శ్రీవిజయ శంకర స్వామిజీ అన్నారు. స్థానిక బృందావన్ గార్డెన్స్, శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీపద్మావతి కల్యాణ మండపం వేదికపై శుక్రవారం సనాతన హిందూ ధార్మిక సమ్మేళనం జరిగింది. ఆయన మాట్లాడుతూ గుంటూరు, పరిసర ప్రాంతాల్లోని దేవాలయాల్లో ప్రతి ఆదివారం అన్నమయ్య పీఠం ద్వారా అనేక సాంస్కృతిక రంగాల్లో ప్రత్యేకంగా చిన్నారులకు శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. ఆలయ పాలకమండలి అధ్యక్ష, ఉపాధ్యక్షులు మస్తానయ్య, లంక విజయబాబు, దయానంద దత్త స్వామిజి, భగ్గేశ్వర్ రిషి, డి.వర్ధని, ఏ భారతీదేవి, ప్రసాదు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన కల్యాణ మహోత్సవాలు

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్థానిక గోరంట్ల, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన సొసైటీ ఆధ్వర్యంలో పది రోజుల పాటు జరిగే దశావతార కల్యాణ మహోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వామికి అభిషేకాలు, అర్చనలు విశేషంగా జరిగాయి. అనంతరం స్వామి మత్స్యావతారంలో దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్ని ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల ఆంజనేయులు పర్యవేక్షించారు.

ఎంఎస్ఎంఈల పార్కుల ఏర్పాటును వేగవంతం చేయాలి : కలెక్టర్

గుంటూరు(తూర్పు), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈల పార్కుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కులు, కామన్ ఫెసిలిటీ సెంటర్లకు అవసరమైన భూముల కేటాయింపునకు పరిశ్రమలు, ఏపీఐఐసీ శాఖలు సమన్వయంతో నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం జయలక్ష్మి మాట్లాడుతూ గత నెల రోజుల కాలంలో 970 దరఖాస్తులు అందగా 734 దరఖాస్తులకు మంజూరు చేయడం జరిగిందని, మిగతావి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో వివిధ పరిశ్రమల ప్రోత్సాహాలకు సంబంధించి 9 క్లైమ్‌లకు రూ. 91,30,672 మంజూరు చేస్తూ కమిటీలో ఆమోదించారు.

సరస్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలి

కాకాని రోడ్డులోని లీఫ్ టుబాకో ట్రెషింగ్ స్థలంలో వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 15వ తేదీ వరకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న సరస్ ఎగ్జిబిషన్ 2026ను విజయవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో పటిష్ట ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు.

రోడ్డు భద్రతా నియమాల అమలుపై ప్రత్యేక డ్రైవ్

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారులపై రోడ్డు భద్రతా నియమాల అమలుపై శుక్రవారం పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు జాతీయ రహదారులపై రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా ప్రయాణిస్తున్న వాహనదారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని, 115 కేసులు నమోదు చేసి, రూ. లక్షా రెండు వేల ఎనిమిది జరిమానా విధించారు. ప్రజల ప్రాణభద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్, అరండల్ పేట సీఐ ఆరోగ్యరాజు, వెను క పట్టుబడిన నిందితులు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గంజాయి అక్రమ రవాణా చేయడమే కాకుండా విక్రయిస్తున్న ఐదుగురు నిందితులను అరండల్ పేట పోలీసులు అరెస్టు చేశారు. సంజీవయ్యనగర్‌కు చెందిన మందా సుదీర్, అడవి తక్కెళ్ళపాడుకు చెందిన గుమ్మా సా యికుమార్, ప్రస్తుతం పెదకాకానిలో ఉంటున్న నల్లచెరువుకు చెందిన షేక్ బాజీ, నెహ్రూ నగర్‌కు చెందిన షేక్ యూసుఫ్, బ్రాడీపేటకు చెందిన కుంచం గోపీచంద్ అనే ఐదుగురు ని అరెస్టు చేసి వారి నుంచి 1.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు వెస్ట్ డీఎస్పీ అరవింద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం అరండల్‌పేట పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచి వివరాలు వెల్లడించారు. ఈనెల 18న మధ్యాహ్నం బ్రాడీపేట ఒకటో లైన్‌లో అరండల్‌పేట సీఐ ఆరోగ్య రాజు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి వారిని అదుపులోకి తీసుకొని వారి నుంచి 1.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కేసులో ప్రతిభ చూపిన అరండల్ పేట సీఐ కె.ఆరోగ్యరాజు, ఎస్ఐ కృష్ణ బాజీ, కానిస్టేబుళ్లు కే చిరంజీవిలు, డేవిడ్, కే సేతులను డీఎస్పీ అరవింద్ అభినందించి రివా ర్డులు అందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తాచాటాలి

గుంటూరు(విద్య), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం పోటీల్లో జిల్లాస్థాయిలో విజయం సాధిం చి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను డీఈవో డాక్టర్ ఎస్కే సలీమ్‌బాష శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ఖుద్దూస్, హవీలా, ఉర్దూ డీఐ ఖాసిం, ఉపాధ్యాయులు వసుంధర, అన్నారావు, ప్రసాద్‌రావు, మంగారావు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానంలో భవిత(ఆక్స్‌ఫర్డ్ స్కూల్), కృష్ణ తులసి (జడ్పీ హెచ్ఎస్ నారాకోడూరు) నిలిచారు. వక్తృత్వంలో కనకపుట్లమ్మ (మంగళగిరి మున్సిపల్ హైస్కూల్), సాక్షి(జడ్పీహెచ్ఎస్ నారా కోడూరు) నిలిచారు. ఈనెల 23వ తేదీన విజయ వాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని డీఈవో వెల్లడించారు.

నల్లపాడు - పేరేచర్ల మధ్యన రైల్వేగేటు మూసివేత

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అత్యవసర రైల్వే ట్రాక్ మరమ్మతులు నిమిత్తం నల్లపాడు-పేరేచర్ల రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న లెవల్‌క్రాసింగ్ గేటు నంబరు. 310/2ని మూడు రోజుల పాటు మూసి వేస్తున్నట్లు గుంటూరు డివిజన్ ప్రజా సంబంధాల అధికారి వినయ్ కాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ ఉద యం 7 గంటల నుంచి 22వ తేదీ రాత్రి 8 గంటల వరకు ఈ గేటు మూసి ఉంటుందన్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని సూచించారు.

34వ డివిజన్‌ను కైవసం చేసుకోవడమే లక్ష్యం

● పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే మాధవి

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో 34వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాల్సిందేనని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. గుంటూరు పశ్చిమ కార్యాలయంలో 34వ డివిజన్ టీడీపీ నేతలకు కార్యకర్తలతో శుక్రవారం ఆమె ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్రమ శిక్షణతో, ఐక్యతతో పని చేయాలని సూచించారు. త్వరలోనే 34వ డివిజన్ లో క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టి, ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, క్లస్టర్ పఠాన్ అస్మా, షేక్ అన్వర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం ఆమె గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల సమస్యలు తెలుసుకుని, వారి నుంచి వినతులు స్వీకరించి, సత్వర పరిష్కారం కోసం ఆదేశాలు జారీ చేశారు.

ప్రధాని మోదీని అవహేళన చేస్తున్న జగన్

● ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రపంచమంతా కొనియాడేలా విశాఖపట్నంలో ‘యోగాంధ్ర’ను నిర్వహించిన ప్రధాని మోదీనే జగన్ అవహేళన చేస్తున్నాడని ఏపీ లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 3 లక్షల కు పైగా ప్రజలు పాల్గొని గిన్నిస్ రికార్డును బద్దలుకొట్టారని, 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఒక చారిత్రాత్మక కార్యక్ర మం అన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన యోగాని జగన్‌రెడ్డి అవహేళన చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సీఎం చంద్రబాబు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటే ముఖ్యమంత్రినే జగన్ అవమానిస్తున్నాడన్నారు. మెడికల్ కాలేజీలపై పీపీపీ విధానంపై జగన్ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు.

చేనేతలు నైపుణ్యాలకు ప్రతిరూపాలు!

● శిల్పారామం సొసైటీ చైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి



‘గాంధీ శిల్ప బజార్’ను ప్రారంభిస్తున్న మంజులారెడ్డి

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): చేనేతలు నైపుణ్యాలకు ప్రతిరూపాలని రాష్ట్ర శిల్పారామం ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ కల్చరల్ సొసైటీ చైర్‌పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి అన్నారు. చేనేత జౌళిశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు శిల్పారామంలో ‘గాంధీ శిల్ప బజార్’ చేనేత, చేతి కళల విక్రయం, ప్రదర్శనశా లను మంజులారెడ్డి ప్రారంభించారు. ఈ నెల 15 నుంచి 25 వరకూ ఈ ప్రదర్శ నశాల జరగనుంది. చైర్మన్ మంజులారెడ్డి మాట్లాడుతూ చేతన కళలను ప్రోత్సహించాలని కోరారు. ఎపిట్కో సీనియర్ కన్సల్టెంట్ ఎస్.గోపాల్ రావు మాట్లాడుతూ చేనేత కళలకు గొప్ప చారి త్రక నేపథ్యం ఉందని గుర్తు చేశారు. జౌళి మంత్రిత్వ శాఖ సహాయ సంచాలకులు అపర్ణ లక్ష్మి మాట్లాడుతూ వివిధ ప్రాంతాల్లోని చేనేత కళాకారులను గుర్తించి వారి నైపుణ్యాలకు పదును పెట్టే విధంగా శిక్షణ చేపడుతున్నామన్నారు. అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం

● అదనపు ఎస్పీ సుప్రజ



క్రీడా జ్యోతిని అందుకుంటున్న అదనపు ఎస్పీ సుప్రజ

గుంటూరు(విద్య),డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని అదనపు ఎస్పీ(క్రైమ్ బ్రాంచి) సుప్రజ అన్నారు. శుక్రవారం స్థానిక వికాస్‌నగర్‌లోని భాష్యం స్కూల్లో నిర్వహించిన స్పోర్ట్స్‌మీట్‌లో ఆమె మాట్లాడారు. అదనపు ఎస్పీ సుప్రజ మాట్లా డుతూ విద్యార్థుల కొందరు అతిగా పోటీ పడుతూ చిన్న ఓటమిని కూడా తట్టుకోలేకపోతుంటే, మరికొందరు ఎందుకులే అన్నట్లు నిర్లిప్తంగా ఉంటున్నారన్నారు. ఈ రెండు ధోరణులు ప్రమా దకరమే నని, దీనికి క్రీడలే సరైన మార్గమన్నారు. సాంబశివపేట, ఆర్టీసీ కాలనీ, ఎస్వీ ఎన్‌కాలనీ, పట్టాభిపురం, నగరాలు బ్రాంచీలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తారని కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ, మండల స్థాయి నుంచి పెద్ద ఎత్తున చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్ర వారం ఆమె టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల స్వ ర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ‘పర్యావరణంలో అవకాశాలు’ అనే నినాదంతో నిర్వ హిస్తారని చెప్పారు. ఈ నినాదం ద్వారా పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి, వ్యాపారోత్పత్తి, వినూత్నతని ప్రోత్సహించడం లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రజలను విస్తృతంగా భాగస్వామ్యం చేయాలని అన్నారు.

హిందూ కళాశాలలో ముగిసిన బోటనీ క్వెస్ట్

గుంటూరు(విద్య), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): స్థానిక హిందూ కళాశాలలో డాక్టర్ టీఎస్ ఆర్ మెమోరియల్ అంతర్ కళాశాలల బోటనీ క్వెస్ట్ శుక్రవారం నిర్వహించారు. పోటీలకు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల క్విజ్, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. క్విజ్‌లో తొలి మూడు స్థానాలు భాష్యం జూనియర్ కాలేజీ విద్యార్థులు, వక్తృత్వ పోటీల్లో ప్రథమ బహుమతి భాష్యం జూనియర్ కాలేజీ విద్యార్థులకు, ద్వితీయ బహుమతి బీహెచ్ విద్యార్థినికి, తృతీయ బహుమతి బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ విద్యార్థులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఆర్ఎస్ పి.రోజ్‌రెడ్డి, కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణ మూర్తి, పిన్సిపాల్ డాక్టర్ ఎన్ విశ్వం తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో ఊరటపై కాంగ్రెస్ నాయకుల హర్షం

గుంటూరు, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీపై సీబీఐ అక్రమంగా దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో ఢిల్లీ కోర్టు తిరస్కరించటంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సత్యమే గెలిచిందంటూ కేంద్ర ప్రభుత్వ కక్షపూరిత చర్యలను నిరసిస్తూ నగరంపాలెంలో నున్న సీజీఎస్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకులు బి.సునీల్, యన్నం సుధీర్‌బాబు, ఇంతియాజ్ ప్రదర్శన నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ మాట్లాడుతూ కక్ష పూరిత రాజకీయాల కోసం కేంద్రప్రభుత్వ సంస్థలను వాడుకోవటం హేయమన్నారు. కార్యక్రమంలో ఆర్.హనుమంతరావు, కంతేటి యలమంద, దిలీప్ తదితరులున్నారు.

బాడీ బిల్డింగ్ పోటీల్లో ఆంధ్ర జిమ్ యువకుడికి ద్వితీయ స్థానం

గుంటూరు(విద్య), డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ కాలేజెస్ బాడీ బిల్డింగ్ పోటీల్లో కొరిటెపాడు ఆంధ్ర జిమ్‌లో శిక్షణ తీసుకున్న యువకుడు షేక్ అబ్దుల్ కరీమ్ ద్వితీయ స్థానం సాధించాడు. ఈ నెల 18, 19 తేదీల్లో జరిగిన పోటీల్లో 70కేజీల విభాగంలో షేక్ అబ్దుల్ కరీమ్ పాల్గొని అద్భుతమై న ప్రతిభ కనభరిచి ద్వితీయ స్థానం పొందారు. అబ్దుల్ కరీం గుడ్ నైట్ డిగ్రీ కళాశాలలో బీ ఎస్సీ చదువుతున్నాడు. విద్యార్థిని ఆంధ్ర జిమ్ డైరెక్టర్ చీఫ్ కోచ్ జమ్ముల శ్రీనివాస్, లూర్దు రాజు మాస్టర్, జేమిలి వేణు, కే సాంబశివరావు, ఎన్ శాంతిరాజు, వెస్లీ, పఠాన్ నజీర్, కే వంశి, ఎం హరిహరన్, ఆశిక్, జే త్రినాథ్, జే యోగేష్‌లు అభినందించారు.

బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,34,180 ▼	1,23,000 ▼	2,21,000 ▼
విజయవాడ	1,36,500 ▼	1,28,000 ▲	2,06,500 ▲
విశాఖపట్నం	1,36,090 ▼	1,23,800 ▲	2,21,000 ▼
రాజమండ్రి	1,34,180 ▼	1,23,000 ▼	2,02,000 ▼
ప్రొద్దుటూరు	1,32,200 ▼	1,21,620 ▼	1,98,000 ▼
ముంబై	1,31,779 ▼	1,20,710 ▼	2,00,067 ▼

ఒడిశాలో పెట్టుబడులు పెట్టండి

» ముఖ్యమంత్రి సీఎం మోహన్ చరణ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఒడిశాలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ పారిశ్రామికవేత్తలను కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన 'ఒడిశా ఇన్వెస్టర్స్ మీట్ కార్యక్రమంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఒడిశాలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను స్థానిక పారిశ్రామికవేత్తలకు వివరించారు. ఈ సమావేశం సందర్భంగా ఒడిశా ప్రభుత్వం రూ.27,650 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 13 కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ పెట్టుబడులతో 15,905 మంది ఉద్యోగ అవకాశాలు ఏర్పడతాయని సీఎం చెప్పారు. మరో 40,000 ఉద్యోగాల కల్పనకు దోహదం చేసే రూ.39,131 కోట్ల పెట్టుబడులకు సంబంధించి కూడా స్థానిక పారిశ్రామికవేత్తల నుంచి ఆసక్తి వ్యక్తమైందని ఆయన ప్రకటించారు.



మార్కెట్లోకి టీవీఎస్ ఆర్బిటర్

టీవీఎస్ మోటార్ కంపెనీ మార్కెట్లోకి సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ టీవీఎస్ ఆర్బిటర్‌ను తీసుకువచ్చింది. 3.1 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో కూడిన ఈ స్కూటర్ 158 కిలోమీటర్ల దూరం ప్రయాణించనుంది. 14 అంగుళాల ఫ్రంట్ వీల్, క్రూయిజ్ కంట్రోల్, 34 లీటర్ల బూట్ స్పేస్, హిల్ హోల్డ్ అసిస్ట్ ఈ ఆర్బిటర్ ప్రత్యేకతలు. ఈ స్కూటర్ ధర ఎక్స్‌షోరూమ్ ధర రూ.1,04,600.

భారత్‌లో అతిపెద్ద స్వతంత్ర విద్యుదుత్పత్తిదారు (ఐపీపీ)ల్లో ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ 2025-26 సంవత్సరానికి గాను గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్‌ను దక్కించుకుంది. సంస్థకు ఈ గుర్తింపు లభించటం వరుసగా ఇది రెండో ఏడాది. సంస్థ ఉద్యోగుల్లో 86%మంది పని చేసేందుకు అత్యుత్తమ ప్రదేశం ఎస్ఈఐఎల్ ఎనర్జీ అని వెల్లడించారు.

శ్రీరామ్ ఫైనాన్స్‌లో ఎంయూఎఫ్‌జీకి

20% వాటా

దేశీయ ఆర్థిక సేవల రంగంలో మెగా డీల్

ఒప్పందం విలువ రూ.39,618 కోట్లు

న్యూఢిల్లీ: భారత ఆర్థిక సేవల రంగంలో భారీ కొనుగోలు ఒప్పందం కుదిరింది. దేశంలో రెండో అతిపెద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (ఎన్‌బీఎఫ్‌సీ) అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో 20 శాతం వాటాను జపాన్‌కు చెందిన మిత్సుబిషి యూఎఫ్‌జే ఫైనాన్షియల్ గ్రూప్ ఇంక్ (ఎంయూఎఫ్‌జీ) రూ.39,618 కోట్లకు దక్కించుకుంది. దేశీయ ఆర్థిక సేవల రంగంలో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద విదేశీ పెట్టుబడి. అంతేకాదు, ఎంయూఎఫ్‌జీకి కూడా భారత్‌లో ఇదే అతిపెద్ద ఇన్వెస్ట్‌మెంట్. ప్రిఫరెన్షియల్ ఈక్విటీ షేర్ల జారీ ద్వారా వాటా విక్రయం జరగనుందని శ్రీరామ్ ఫైనాన్స్ శుక్రవారం వెల్లడించింది. ఎంయూఎఫ్‌జీతో ఒప్పందం దేశీయ బ్యాంకింగ్, ఆర్థిక సేవల రంగం బలమైన మూలాలు, భవిష్యత్ వృద్ధి అవకాశాలపై నమ్మకాన్ని బలపరుస్తుందని తన ప్రకటనలో పేర్కొంది. అలాగే, తమ మూలధన నిధులను, వృద్ధిని బలపరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఎంయూఎఫ్‌జీ పెట్టుబడులకు శ్రీరామ్ ఫైనాన్స్ షేర్‌హోల్డర్లతో పాటు ఆర్‌బీఐ, సీసీఐ (కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా) వంటి నియంత్రణ మండళ్లు కూడా ఆమోదం తెలపాల్సి ఉంటుంది.

4 శాతం పెరిగిన షేరు

జపాన్ కంపెనీతో ఒప్పందం నేపథ్యంలో శ్రీరామ్ ఫైనాన్స్ షేరు ధర బీఎస్ఈలో ఒక దశలో 5.16 శాతం వరకు ఎగబాకి రూ.914.10 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి 3.74 శాతం వృద్ధితో రూ.901.75 వద్ద ముగిసింది. దాంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.6,154.63 కోట్లు పెరిగి రూ.1,69,651.83 కోట్లకు చేరుకుంది.

130 ఏళ్ల క్రితమే భారత్‌కు ఎంయూఎఫ్‌జీ

ఎంయూఎఫ్‌జీ బ్యాంక్ మాతృసంస్థ అయిన ఎంయూఎఫ్‌జీ 130 ఏళ్ల (1894 నుంచే) క్రితం నుంచే భారత్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే 170 కోట్ల డాలర్ల మేర పెట్టుబడులతో పాటు దాదాపు 5,000 ఉద్యోగాలనూ కల్పించిందీ జపాన్ ఆర్థిక దిగ్గజం. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో శాఖను ఏర్పాటు చేసిన తొలి జపాన్ బ్యాంక్ కూడా ఇదే. తాజా డీల్‌తో దేశీయ ఆర్థిక రంగంలో ఎంయూఎఫ్‌జీ మనుగడ మరింత పెరగనుంది. దేశీయ స్టార్టప్‌లకు మద్దతుగా ఈ కంపెనీ 2022లో 30 కోట్ల డాలర్లతో గణేశ ఫండ్‌ను ఏర్పాటు చేసింది. 2023లో డిజిటల్ రుణ సంస్థ డీఎంఐ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో 33.85 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టింది. ప్రస్తుతం ఈ ఎన్‌బీఎఫ్‌సీలోనూ 20 శాతం వాటా కలిగి ఉంది.

రెండో ప్రయత్నమిది: దేశీయ ఎన్‌బీఎఫ్‌సీ రంగంలో భారీ కొనుగోలుకు ఎంయూఎఫ్‌జీ చేసిన రెండో ప్రయత్నమిది. గత ఏడాది సంస్థ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అనుబంధ విభాగమైన హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో 200 కోట్ల డాలర్ల విలువైన వాటా కొనుగోలుకు ప్రయత్నించినప్పటికీ, సఫలం కాలేకపోయింది.

తాజ్ జీవీకేకు

టాటా గ్రూప్ గుడ్‌బై

జీవీకే-భూపాల్ కుటుంబానికే వాటా అమ్మకం

నిర్వహణ మాత్రం టాటా సంస్థ ఐహెచ్‌సీఎల్‌దే

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): టాటా గ్రూప్ హోటల్స్ కంపెనీ 'ది ఇండియన్ హోటల్స్ కంపెనీ లిమిటెడ్ (ఐహెచ్‌సీఎల్).. హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే జీవీకే-భూపాల్ కుటుంబాల నిర్వహణలోని తాజ్ జీవీకే హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ నుంచి తప్పుకుంది. ఈ కంపెనీ ఈక్విటీలో తనకున్న 25.52 శాతం (160 లక్షల షేర్లు) వాటా మొత్తాన్నీ జీవీకే-భూపాల్ కుటుంబానికే విక్రయించింది. ఒక్కోటి రూ.2 ముఖ విలువ కలిగి ఉన్న ఈ షేర్లను జీవీకే-భూపాల్ కుటుంబానికి చెందిన శాలినీ భూపాల్ రూ.370 చొప్పున రూ.592 కోట్లకు కొనుగోలు చేశారు. దీనికి సంబంధించి ఐహెచ్‌సీఎల్-షాలినీ భూపాల్ మధ్య స్పష్టమైన ఒప్పందం కుదిరింది. దీంతో తాజ్ జీవీకే హోటల్స్ ఈక్విటీలో జీవీకే-భూపాల్ కుటుంబాల వాటా 74.99 శాతానికి చేరింది.

నిర్వహణ ఒప్పందం: తాజ్ జీవీకే హోటల్స్ ఈక్విటీ నుంచి తప్పుకున్నా ఆ సంస్థకు చెందిన ఆరు హోటల్స్ నిర్వహణను తన 'తాజ్' పేరుతో ఐహెచ్‌సీఎల్ కొనసాగిస్తుంది. వచ్చే మూలధన భారాన్ని తగ్గించుకోవాలన్న లక్ష్యంలో భాగంగానే తాజ్ జీవీకే హోటల్స్ ఈక్విటీ నుంచి తప్పుకున్నట్లు ఐహెచ్‌సీఎల్ ఎండీ, సీఈఓ పునీత్ చత్వాల్ తెలిపారు.

రూ.5.42 లక్షల కోట్ల సంపద వృద్ధి

» 448 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

ముంబై: వరుసగా నాలుగు రోజులు నష్టాలు చవిచూసిన స్టాక్ మార్కెట్ ప్రామాణిక సూచీలు వారాంతంలో మళ్లీ లాభాల్లోకి మళ్లాయి. శుక్రవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ ఒక దశలో 585.69 పాయింట్ల వరకు ఎగబాకి 85,067.50 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరికి సూచీ 447.55 పాయింట్ల లాభంతో 84,929.36 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 150.85 పాయింట్ల వృద్ధితో 25,966.40 వద్ద ముగిసింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ ఒక్క రోజులో రూ.5.42 లక్షల కోట్లు పెరిగి రూ.471..21 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయ సానుకూల సంకేతాల నేపథ్యంలో మార్కెట్ దిగ్గజాలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సహా పలు బ్లూచిప్ షేర్లలో మదుపరులు వాల్యూ బైయింగ్‌కు పాల్పడటం ఇందుకు ప్రధానంగా దోహదపడింది.

రూపీ హైజంప్

53 పైసలు బలపడిన రూపీ

న్యూఢిల్లీ: భారత కరెన్సీ భారీగా పుంజుకోవడంతో డాలర్ రేటు రూ.90 దిగువకు జారుకుంది. శుక్రవారం ఫారెక్స్ ట్రేడింగ్‌లో డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక దశలో 95పైసలు బలపడి రూ.89.25 వద్దకు దిగివచ్చింది. చివరికి 53 పైసల లాభంతో రూ.89.67 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లు ముడిచమురు ధర 60 డాలర్ల దిగువకు జారుకోవడం, మార్కెట్లు లాభాల్లో పయనించడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడుల రాక రూపాయికి మద్దతుగా నిలిచాయని ఫారెక్స్ వర్గాలు తెలిపాయి.

ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు

» విమానాశ్రయ వ్యాపార విస్తరణపై అదానీ గ్రూప్ ప్రత్యేక ఫోకస్
» ఈ నెల 25న నవీ ముంబై విమానాశ్రయం ప్రారంభం
» అదానీ ఎయిర్‌పోర్ట్స్ డైరెక్టర్ జీత్ అదానీ



ముంబై: విమానాశ్రయాల వ్యాపార విస్తరణపైనా అదానీ గ్రూప్ ప్రత్యేక దృష్టి పెడుతోంది. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ చిన్న కుమారుడు, అదానీ ఎయిర్‌పోర్ట్స్ డైరెక్టర్ జీత్ అదానీ వెల్లడించారు. దేశ వైమానిక, విమానాశ్రయాల రంగం మరో 10-15 ఏళ్ల పాటు ఏటా సగటున 15 నుంచి 16 శాతం చొప్పున అభివృద్ధి చెందనుందని దీంతో ఎయిర్‌పోర్టుల వ్యాపారానికి మంచి భవిష్యత్ ఉంటుందని జీత్ అదానీ చెప్పారు.

మరిన్ని ఎయిర్‌పోర్టులపై నజర్: అదానీ గ్రూప్ ఇప్పటికే ముంబై, అహ్మదాబాద్, లఖ్‌నవూ, గువహతి, తిరువనంతపురం, జైపూర్, మంగళూరు విమానాశ్రయాలను నిర్వహిస్తోంది. ఇందులో ముంబై ఎయిర్‌పోర్టును జీవీకే గ్రూప్ నుంచి కొనుగోలు చేసింది. మిగతా వాటిని ప్రైవేటీకరణలో భాగంగా ప్రభుత్వం నుంచి కొనుగోలు చేసింది. ఇవిగాక ప్రభుత్వం త్వరలో ప్రైవేట్‌పరం చేసే 11 విమానాశ్రయాల కోసం పోటీపడబోతున్నట్టు జీత్ ప్రకటించారు. కాగా కొత్తగా నిర్మించిన నవీ ముంబై ఎయిర్‌పోర్ట్ నుంచి ఈ నెల 25 నుంచి వాణిజ్య పద్ధతిలో విమానాల రాకపోకలు ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. రూ.19,650 కోట్ల పెట్టుబడితో అదానీ గ్రూప్ ఈ ఎయిర్‌పోర్టును నిర్మించింది. ప్రస్తుతం ఏటా రెండు కోట్ల మంది రాకపోకలకు అనుగుణంగా నిర్మించిన నవీ ముంబై ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టును భవిష్యత్‌లో తొమ్మిది కోట్ల మంది రాకపోకలకు అనుగుణంగా విస్తరించబోతున్నట్టు చెప్పారు.

ఏఐ, క్వాంటమ్ నైపుణ్యాల్లో 50 లక్షల మందికి శిక్షణ : ఐబీఎం

న్యూఢిల్లీ : అమెరికా టెక్నాలజీ దిగ్గజం ఐబీఎం.. 2030 నాటికి 50 లక్షల మంది భారతీయ యువతకు కృత్రిమ మేధ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. 'ఐబీఎం స్కిల్స్ బిల్డ్' ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ శిక్షణను అందించనుంది. కాగా ఇందుకోసం ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ)తో ఐబీఎం భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ నైపుణ్యాలు, ఉపాధి సామర్థ్యాలను పెంపొందించేందుకు కట్టుబడి ఉన్నట్లు ఐబీఎం చైర్మన్, సీఈఓ అరవింద్ కృష్ణ తెలిపారు.

డిపాజిట్లపై బ్యాంకులకు ఆర్‌బీఐ ఊరట

» ఇక రిస్క్ ఆధారంగా ప్రీమియం

హైదరాబాద్: ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న బ్యాంకులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) పెద్ద ఓదార్పు ప్రకటించింది. డిపాజిట్ల బీమా కోసం వసూలు చేసే ప్రీమియానికి సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని సవరించి, రిస్క్ ఆధారిత ప్రీమియం విధానాన్ని అమలు చేసేందుకు హైదరాబాద్‌లో జరిగిన ఆర్‌బీఐ డైరెక్టర్ల బోర్డు సమావేశం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అన్ని బ్యాంకులు ప్రతి రూ.100 డిపాజిట్‌కు బీమా కింద 12 పైసలు 'ది డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసీజీసీ)కు ప్రీమియంగా చెల్లిస్తున్నాయి. ఇక ఈ ప్రీమియం అన్ని బ్యాంకులకు ఒకేలా ఉండదు. నష్ట భయం (రిస్క్) ఆధారంగా ఇక ఈ ప్రీమియం వసూలు చేస్తారు. దీంతో ఆర్థికంగా పటిష్ఠంగా ఉన్న బ్యాంకులు తక్కువ ప్రీమియంతో బయటపడనున్నాయి. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులు, ఎదురవుతున్న సవాళ్లపైనా చర్చించినట్టు సమాచారం.

సన్‌షైన్ హాస్పిటల్‌లో కిమ్స్‌కు మరింత వాటా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కృష్ణా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్).. సన్‌షైన్ హాస్పిటల్ ఈక్విటీలో మరో 6.94% వాటా కొనుగోలు చేసింది. దీంతో సన్‌షైన్ హాస్పిటల్ ఈక్విలో కిమ్స్ వాటా 68.59% నుంచి 75.53 శాతానికి చేరింది. స్వతంత్ర వాల్యూయర్ నివేదిక ప్రకారం రూ.148.09 కోట్లతో ఈ 6.94% వాటా కొనుగోలు చేసినట్టు కిమ్స్ వెల్లడించింది. వివిధ దశలుగా జరిగిన ఈ వాటాల కొనుగోలు శుక్రవారంతో ముగిసిందని పేర్కొంది. సన్‌షైన్ హాస్పిటల్ తమ అనుబంధ సంస్థ అయినందున ఈ వాటా కొనుగోలుకు ఏ రెగ్యులేటరీ సంస్థల నుంచి ముందస్తు అనుమతులు అవసరం లేదని పేర్కొంది. హెల్త్‌కేర్ రంగంలో పట్టు పెంచుకోవాలన్న లక్ష్యంతోనే సన్‌షైన్ ఈక్విటీలో వాటా పెంచుకున్నట్టు తెలిపింది.

ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు)



20వ తేదీ			
హైదరాబాద్	650	విజయవాడ	700
వరంగల్	652	గోదావరి	675
చిత్తూరు	688	విశాఖపట్నం	675
		డజను గుడ్లు రూ.	96

ఫామ్‌గేట్ ధర — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	122	విజయవాడ	128
వరంగల్	122	గుంటూరు	133
కరీంనగర్	122	ఒంగోలు	133
మహబూబ్‌నగర్	122	చిత్తూరు	126
కర్నూలు	122	నెల్లూరు	131
విశాఖపట్నం	116	అనంతపురం	131
గోదావరి	128		

స్పోర్ట్స్



ఆఖరి పంచ్ అదుర్స్

30 రన్స్‌తో భారత్ విజయం

3-1తో సిరీస్ కైవసం ● చెలరేగిన తిలక్, హార్దిక్



అహ్మదాబాద్: దక్షిణాఫ్రికాతో ఐదు టీ20ల సిరీస్‌ను భారత్ ఘనంగా ముగించింది. తిలక్ వర్మ (42 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 73), హార్దిక్ పాండ్యా (25 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 63) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా.. బౌలింగ్‌లో స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (4/53) తిప్పేయడంతో భారీ ఛేదనలో సఫారీలు 30 రన్స్ తేడాతో ఓడారు. దీంతో 3-1తో సూర్యకుమార్ సేన సిరీస్‌ను ఖాతాలో వేసుకుంది. మరోవైపు ఈ ఫార్మాట్‌లో భారత్‌కిది వరుసగా 8వ సిరీస్ కావడం విశేషం. శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా భారత్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 231 పరుగులు చేసింది. శాంసన్ (22 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 37), అభిషేక్ (21 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్‌తో 34) శుభారంభం అందించారు. బాష్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 8 వికెట్లకు 201 పరుగులు చేసి ఓడింది. డికాక్ (35 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 65), బ్రెవిస్ (17 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 31) మాత్రమే రాణించారు. బుమ్రాకు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హార్దిక్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా వరుణ్ చక్రవర్తి నిలిచారు.

డికాక్ బాదినా..: భారీ ఛేదనను సఫారీలు కూడా దీటుగానే ఆరంభించారు. కానీ మధ్య ఓవర్లలో స్పిన్నర్ వరుణ్ ధాటికి చకచకా పెవిలియన్‌కు చేరి మూల్యం చెల్లించుకున్నారు. ఓపెనర్ డికాక్ తొలి ఓవర్‌లోనే హ్యాట్రిక్ ఫోర్లతో తన ఉద్దేశాన్ని చాటుకున్నాడు. మరో ఓపెన్ హెన్డ్రిక్స్ (13) ఇబ్బందిపడినా తను మాత్రం మూడో ఓవర్‌లో 6,4,4,4తో 23 పరుగులు రాబట్టాడు. ఈ జోరుకు పవర్‌ప్లేలో స్కోరు 67కి చేరింది. కానీ స్పిన్నర్ వరుణ్ తొలి ఓవర్‌లోనే హెన్డ్రిక్స్‌ను అవుట్ చేయడంతో మొదటి వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఈ దశలో డికాక్‌కు వన్‌డౌన్ బ్యాటర్ బ్రెవిస్ సహకరించాడు. 30 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసిన డికాక్.. వరుణ్ ఓవర్‌లో 6,4 అటు బ్రెవిస్ 6,4తో 23 రన్స్ వచ్చాయి. ఆ వెంటనే హార్దిక్ ఓవర్‌లోనూ బ్రెవిస్ 4,6,4 బాదడంతో 10 ఓవర్లలో స్కోరు 118/1కి చేరింది. అయితే సజావుగా సాగుతున్న సఫారీల ఆటకు బుమ్రా బ్రేక్ వేశాడు. భారీ షాట్లతో చెలరేగుతున్న డికాక్‌ను తను రిటర్న్ క్యాచ్‌తో అవుట్ చేసి జట్టుకు రిలీఫ్‌నిచ్చాడు. తర్వాతి ఓవర్‌లోనే బ్రెవిస్‌ను హార్దిక్ వెనక్కి పంపడంతో మ్యాచ్ భారత్ చేతుల్లోకి వచ్చింది. మార్క్రమ్ (6), ఫెరీరా (0)లను వరుణ్ ఒకే ఓవర్‌లో అవుట్ చేయడంతో మరిక కోలుకోలేకపోయింది. చివర్లో లిండే (16), యాన్సెన్ (14) మెరుపులు ఓటమి అంతరాన్ని తగ్గించాయి.

ఆది నుంచే దూకుడు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత ఇన్నింగ్స్ ఆరంభం నుంచి చివరి వరకు టాప్ గేర్‌లోనే సాగింది. గిల్ స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన శాంసన్‌తో పాటు మరో ఓపెనర్ అభిషేక్ శర్మ సఫారీ బౌలర్లను ఆడేసుకున్నారు. ఇక మధ్య ఓవర్లలో హార్దిక్, తిలక్ వీరంగంతో జట్టు స్కోరు అవలీలగా 220 దాటింది. ఈ జోడీ నాలుగో వికెట్‌కు 44 బంతుల్లోనే 105 పరుగుల భాగస్వామ్యం అందించడం విశేషం. యాన్సెన్ తొలి ఓవర్‌లోనే అభిషేక్ హ్యాట్రిక్ ఫోర్లు, శాంసన్ సిక్సర్‌తో 19 రన్స్ వచ్చాయి. ఇక బార్ట్‌మన్ ఓవర్‌లో శాంసన్ మూడు ఫోర్లు సాధించాడు. యాన్సెన్ ఓవర్‌లో మరోసారి ఈ జోడీ 15 రన్స్ రాబట్టింది. అయితే ఆరో ఓవర్‌లో అభిషేక్‌ను బాష్ అవుట్ చేయడంతో తొలి వికెట్‌కు 63 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత తిలక్ జోరుతో పదో ఓవర్‌లోనే జట్టు స్కోరు 100 దాటింది. ఈ దశలో ఊపు మీదున్న శాంసన్‌ను స్పిన్నర్ లిండే బౌల్డ్ చేయగా, కెప్టెన్ సూర్య (5) ఎప్పటిలాగే నిరాశపర్చాడు. కానీ సఫారీల సంతోషాన్ని హార్దిక్ ఆవిరి చేశాడు. ఎదుర్కొన్న తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన పాండ్యా ప్రతీ బంతిని బాదడమే లక్ష్యంగా సాగాడు. 14వ ఓవర్‌లో వరుసగా 4,6,6,4తో చెలరేగగా తిలక్ సిక్సర్‌తో మొత్తం 27 రన్స్ సమకూరాయి. 30 బంతుల్లో తిలక్ హాఫ్ సెంచరీ పూర్తి చేయగా.. 17వ ఓవర్‌లో 6,4,6తో పాండ్యా 16 బంతుల్లోనే ఈ ఫీట్‌ను అందుకున్నాడు. చివరి ఓవర్‌లో దూబే (10 నాటౌట్) 6,4తో 17 రన్స్ రాబట్టిన భారత్ హార్దిక్, తిలక్‌ల వికెట్లు కోల్పోయింది.

స్కోరుబోర్డు

భారత్: శాంసన్ (బి) లిండే 37, అభిషేక్ (సి) డికాక్ (బి) బాష్ 34, తిలక్ (రనౌట్) 73, సూర్య (సి) మిల్లర్ (బి) బాష్ 5, హార్దిక్ (సి) హెన్డ్రిక్స్ (బి) బార్ట్‌మన్ 63, దూబే (నాటౌట్) 10, జితేశ్ (నాటౌట్) 0; **ఎక్స్‌ట్రాలు: 9; మొత్తం: 20 ఓవర్లలో 231/5. వికెట్ల పతనం:** 1-63, 2-97, 3-115, 4-220, 5-227. **బౌలింగ్:** ఎన్‌గిడి 4-0-29-0, యాన్సెన్ 4-0-50-0, బార్ట్‌మన్ 3-0-39-1, బాష్ 3-0-44-2, ఫెరీరా 2-0-20-0, లిండే 4-0-46-1.

దక్షిణాఫ్రికా: డికాక్ (సి అండ్ బి) బుమ్రా 65, హెన్డ్రిక్స్ (సి) దూబే (బి) వరుణ్ 13, బ్రెవిస్ (సి) సుందర్ (బి) హార్దిక్ 31, మిల్లర్ (సి) శాంసన్ (బి) అర్ష్‌దీప్ 18, మార్క్రమ్ (ఎల్బీ) వరుణ్ 6, ఫెరీరా (బి) వరుణ్ 0, లిండే (బి) వరుణ్ 16, యాన్సెన్ (సి) శాంసన్ (బి) బుమ్రా 14, బాష్ (నాటౌట్) 17, ఎన్‌గిడి (నాటౌట్) 7, **ఎక్స్‌ట్రాలు: 14; మొత్తం: 20 ఓవర్లలో 201/8. వికెట్ల పతనం:** 1-69, 2-120, 3-122, 4-135, 5-135, 6-154, 7-163, 8-177. **బౌలింగ్:** అర్ష్‌దీప్ 4-0-47-1, సుందర్ 4-0-30-0, బుమ్రా 4-0-17-2, వరుణ్ 4-0-53-4, హార్దిక్ 3-0-41-1, అభిషేక్ 1-0-13-0.

1 భారత్ తరఫున టీ20ల్లో వేగంగా (528 బంతుల్లో) వెయ్యి పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా అభిషేక్. సూర్య (573) రికార్డును బ్రేక్ చేశాడు.

2 భారత్ నుంచి పొట్టి ఫార్మాట్‌లో వేగవంతమైన (16 బంతుల్లో) అర్ధసెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గా హార్దిక్. యువరాజ్ (12) టాప్‌లో ఉన్నాడు.

3 అంతర్జాతీయ టీ20ల్లో 2వేల రన్స్+100 వికెట్లు పూర్తి చేసిన మూడో క్రికెటర్‌గా హార్దిక్. అంతకుముందు షకీబల్, నబీ ఉన్నారు.

సెమీస్‌కు సాత్విక్ జోడీ

వరల్డ్ టూర్ ఫైనల్స్



హాంగ్జౌ: భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో హ్యాట్రిక్ విజయాలతో సెమీస్‌కు దూసుకెళ్లింది. గ్రూప్-బిలో భాగంగా శుక్రవారం జరిగిన తమ ఆఖరి, మూడో మ్యాచ్‌లో మూడోసీడ్ సాత్విక్ ద్వయం 17-21, 21-18, 21-15తో చిరకాల ప్రత్యర్థి జంట, పారిస్ ఒలింపిక్స్ కాంస్య పతక విజేత ఆరోన్ యా/సో వూ యిక్ (మలేసియా)ను చిత్తు చేసింది. గంటకుపైగా సాగిన హోరాహోరీ పోరులో తొలి గేమ్ కోల్పోయినా వెరవని భారత జోడీ.. తర్వాతి రెండు గేముల్లో అద్భుతంగా పుంజుకుంది.. దీంతో వరుసగా మూడు విజయాలతో అజేయంగా నిలిచిన సాత్విక్ జంట.. గ్రూప్ టాపర్‌గా సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఈ క్రమంలో భారత్ తరఫున ఈ మెగా టోర్నీలో సెమీస్ చేరిన తొలి పురుషుల డబుల్స్ జంటగా సాత్విక్/చిరాగ్ రికార్డుకెక్కారు.

ఫైనల్లో యువ భారత్

శ్రీలంకపై ఘన విజయం

ఫైనల్లో పాక్‌తో అమీతుమీ

అండర్-19 ఆసియా కప్



దుబాయ్: వైస్-కెప్టెన్ విహాన్ మల్హోత్ర (45 బంతుల్లో 61 నాటౌట్), ఆరోన్ జార్జ్ (49 బంతుల్లో 58 నాటౌట్) చెలరేగడంతో అండర్-19 ఆసియా కప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన సెమీఫైనల్లో యువ భారత్ 8వికెట్లతో శ్రీలంకను చిత్తు చేసింది. ఆదివారం జరిగే ఫైనల్లో పాకిస్థాన్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. మరో సెమీస్‌లో బంగ్లాదేశ్‌పై పాక్ నెగ్గింది. వర్షంవల్ల భారత్-లంక మ్యాచ్‌ను 20 ఓవర్ల చొప్పున కుదించారు. టాస్ కోల్పోయి తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 20 ఓవర్లలో 138/8 స్కోరు సాధించింది. హెనిల్ పటేల్, కనిష్క్ చౌహాన్ చెరో రెండు వికెట్లు తీశారు. ఛేదనలో భారత్ 18 ఓవర్లలో 139/2 స్కోరు చేసి అలవోకగా నెగ్గింది. విహాన్, ఆరోన్ మూడో వికెట్‌కు అభేద్యంగా 114 పరుగులు జోడించారు. దాంతో విహాన్-ఆరోన్‌లకు సంయుక్తంగా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఇక రెండో సెమీఫైనల్‌నూ వర్షం వల్ల 27 ఓవర్ల చొప్పున నిర్ణయించారు. తొలుత బంగ్లా 26.3 ఓవర్లలో 121 రన్స్‌కు కుప్పకూలింది. సులువైన లక్ష్యాన్ని పాక్ 16.3 ఓవర్లలో 122/2 స్కోరుతో ఛేదించింది.

ఆసుపత్రికి సెరెనా యావదాస్తి..

ఈ వార్త నిజమేనా?



లాస్‌ఏంజెల్స్: నిరాశ్రయులకు ఉచిత వైద్యం అందేలా ఓ ఆసుపత్రి నిర్మాణం కోసం టెన్నిస్ దిగ్గజం సెరెనా విలియమ్స్ తన యావదాస్తిని ధారపోసిందంటూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ హల్‌చల్ చేస్తోంది. ఎవరి అండా లేని, ఎలాంటి బీమా సౌకర్యం లేని వారి కోసం అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లో 1200 పడకలతో ఓ ఆసుపత్రి నిర్మాణం చేపడుతోందనీ, ఇందుకోసం సెరెనా 500 మిలియన్ యూఎస్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ. 4,477 కోట్లు) వెచ్చిస్తోందన్నది ఆ పోస్ట్ సారాంశం. రెండోసారి గర్భవతిగా ఉన్న సెరెనా ఆ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తున్నట్టుగా ఆ పోస్ట్‌లో ఫొటో కూడా ఉంది. అయితే, ఈ వార్త నిజమేనా అంటే.. ఇందులో వాస్తవం లేదని తేలింది. సెరెనా 2023లోనే రెండో బిడ్డకు జన్మనివ్వగా.. తాజా ఫొటోలో ఆమె ఇప్పుడు రెండోసారి గర్భవతి అని పేర్కొన్నారు. సెరెనా, ఆమె భర్త అలెక్సిస్ ఒహానియన్ సంపద మొత్తం కలిపినా 430 మిలియన్ డాలర్లుగానే ఉంది. కానీ, తాజా వార్తలో సెరెనా తన సంపదలో 500 మిలియన్ డాలర్లను ఖర్చు చేసినట్టుగా పేర్కొనడం.. ఇంత పెద్ద వార్త అతిపెద్ద మీడియా సంస్థల్లో ఒక్కదాంట్లోనూ రాకపోవడం చూస్తుంటే ఇది తప్పుడు ప్రచారమని స్పష్టమవుతోంది.

కాన్వే 'డబుల్'

కివీస్ 575/8 డిక్లేర్డ్


కాన్వే (227)

మౌంట్ మాంగనుయ్: వెస్టిండీస్‌తో మూడో టెస్టులో ఆతిథ్య న్యూజిలాండ్ ఓపెనర్ డెవాన్ కాన్వే (367 బంతుల్లో 31 ఫోర్లతో 227) డబుల్ సెంచరీతో కదం తొక్కాడు. రచిన్ రవీంద్ర (72 నాటౌట్) అజేయ అర్ధ సెంచరీ చేశాడు. ఫలితంగా ఓవర్‌నైట్ స్కోరు 334/1తో రెండో రోజైన శుక్రవారం ఆటను కొనసాగించిన కివీస్ 575/8 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. కాన్వేకిది టెస్టు కెరీర్‌లో రెండో ద్విశతకం. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన విండీస్.. బ్రాండన్ కింగ్ (55 నాటౌట్), క్యాంప్‌బెల్ (45 నాటౌట్) రాణించడంతో రెండో రోజు ఆట చివరికి 110/0 స్కోరు చేసింది.

హెడ్ అజేయ శతకం

ఆసీస్ రెండో ఇన్నింగ్స్ 271/4
ప్రస్తుత ఆధిక్యం 356

అడిలైడ్: యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో ఆస్ట్రేలియా పటిష్ఠ స్థితిలో నిలిచింది. శుక్రవారం మూడో రోజు ఆట ముగిసే సరికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 271 పరుగులు చేసింది. హెడ్ (142 బ్యాటింగ్) అజేయ శతకం సాధించగా.. కేరీ (52 బ్యాటింగ్) అర్ధసెంచరీతో క్రీజులో ఉన్నాడు. దీంతో ప్రస్తుతం కంగారూల ఆధిక్యం 356 రన్స్‌కు చేరింది. అంతకుముందు ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 286 రన్స్‌కు ఆలౌటైంది. కెప్టెన్ స్టోక్స్ (83), ఆర్చర్ (51) తొమ్మిదో వికెట్‌కు 106 పరుగుల భాగస్వామ్యంతో ఆకట్టుకున్నారు. బోలాండ్, కమిన్స్‌లకు మూడేసి, లియోన్‌కు రెండు వికెట్లు దక్కాయి. దీంతో ఆసీస్‌కు 85 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 371 రన్స్ చేసింది.

రాష్ట్రమంతా 'ముస్తాబు'

▸▸ నేటి నుంచి స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో అమలు

అమరావతి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి మెచ్చిన ముస్తాబు కార్యక్రమం శనివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి రానుంది. ఇప్పటికే పార్వతీపురం మన్యంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు వర్తింపజేస్తూ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కాలేజీలకు ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. కార్యక్రమం అమలుపై ప్రభుత్వం ఎస్‌వోపీ జారీచేసింది.

'ముస్తాబు' ఇలా..

విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత పెంచడం. నీటి సంబంధిత, చర్మ, అంటు వ్యాధుల వ్యాప్తి నివారించడం. విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంచడం. పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో శుభ్రత, ఆరోగ్యం, హుందాగా ఉండటం, స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం.

ఏం చేయాలి?

ప్రతి విద్యార్థి శుభ్రమైన యూనిఫాం, బూట్లు ధరించాలి. గోర్లు కత్తిరించుకోవాలి. జుట్టు శుభ్రంగా, అందంగా ఉండేలా దువ్వుకోవాలి. ముఖం, చెవులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. టాయిలెట్‌కు వెళ్లొచ్చాక, భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవాలి. పరిశుభ్రమైన నీరు తాగాలి. ప్రతి పాఠశాల, జూనియర్ కాలేజీల్లో ముస్తాబు కార్నర్ ఏర్పాటు చేసుకోవాలి. వీలైన చోట అద్దం ఏర్పాటు చేసి పిల్లలు శుభ్రంగా ఉన్నామా...లేదా అని చూసుకునే ఏర్పాటు చేయాలి. అలాగే సబ్బు లేదా హ్యాండ్ వాష్ అందుబాటులో ఉంచాలి. ప్రతి వారం పరిశుభ్రతకు సూచికలు ఏర్పాటుచేసి 'ముస్తాబు స్టార్స్' పేర్లు ప్రదర్శించాలి. విద్యార్థుల్లో కొందరు హైజిన్ లీడర్లుగా వ్యవహరిస్తారు. ప్రిన్సిపాళ్లు, ప్రధానోపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు, టీచర్లు, హాస్టల్ వార్డెన్లు ఈ కార్యక్రమం అమలును పర్యవేక్షిస్తారు. శనివారం కార్యక్రమం ప్రారంభించి 90 రోజుల తర్వాత అమలును సమీక్షించుకోవాలి.

ఉత్తమ దర్యాప్తు అధికారిగా విజయనగరం ఎస్పీకి పురస్కారం

▸▸ ప్రకాశం జిల్లాలో టీడీపీ నేత హత్య కేసు ఛేదింపునకు గుర్తింపు



డీజీపీ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న ఎస్పీ దామోదర్

విజయనగరం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): విజయనగరం ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీస్ శాఖలో ఉత్తమ దర్యాప్తు అధికారిగా అవార్డును అందుకున్నారు. శుక్రవారం ఈ అవార్డును డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా చేతుల మీదుగా తీసుకున్నారు. అమరావతిలో కలెక్టర్లు, ఎస్పీల సదస్సు రెండు రోజులు జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైం డిటెక్షన్ కింద రాష్ట్ర పోలీస్ శాఖ నాలుగు విభాగాల్లో అవార్డులు ప్రకటించింది. ఇందులో విజయనగరం జిల్లాకు చెందిన ఎస్పీ దామోదర్‌కు అత్యుత్తమ పురస్కారం లభించింది. ఇంతకు ముందు ఆయన ప్రకాశం జిల్లాలో ఎస్పీగా పనిచేసినపుడు.. ఈ ఏడాది ఏప్రిల్ 22న టీడీపీ నేత వీరయ్య చౌదరి దారుణ హత్యకు గురయ్యారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఎస్పీ దామోదర్‌తో పాటు 100 టీంలను నియమించారు. ఎస్పీ ప్రత్యేక దర్యాప్తు బృందాలతో విచారణ చేపట్టి కొలిక్కి తెచ్చారు. తర్వాత దామోదర్ ఈ ఏడాది సెప్టెంబరులో విజయనగరం జిల్లాకు ఎస్పీగా వచ్చారు. రఘురామ టార్చర్ విషయంలో పీవీ సునీల్‌కుమార్ కేసును కూడా ఈయనే దర్యాప్తు చేస్తున్నారు.

మరింత బాధ్యతను పెంచింది

డీజీపీ చేతుల మీదుగా అవార్డును తీసుకోవటం చాలాసంతోషంగా ఉంది. ఈ అవార్డు మరింత బాధ్యత పెంచింది. వీరయ్య చౌదరి హత్య కేసును ఆధునిక టెక్నాలజీని వినియోగించి ఛేదించాం. **- ఎస్పీ ఏఆర్ దామోదర్**

'ఉపాధి'.. ఉసూరు

(మొదటి పేజీ తరువాయి)

8 వేల కోట్లు:	ఏటా ఏపీలో వినియోగిస్తున్న ఎంజీ నరేగా నిధులు ఇందులో రాష్ట్ర వాటా 700 కోట్లు
87 వేల కోట్లు:	విభజన తర్వాత ఇప్పటిదాకా ఖర్చుచేసిన ఉపాధి నిధులు ఇందులో రాష్ట్ర వాటా రూ.8 వేల కోట్లు
52 వేల కోట్లు:	గత 12 ఏళ్లలో ఉపాధి శ్రామికులకు చెల్లించిన వేతనాలు
31 వేల కోట్లు:	పుష్కర కాలంలో రాష్ట్రానికి అందిన మెటీరియల్ నిధులు
4 వేల కోట్లు:	సిబ్బందికి వేతనాలు
262 కోట్లు:	గత 12 ఏళ్లలో కల్పించిన పనిదినాలు

ప్రారంభించింది. ఏటా దేశంలోనే ప్రగతిలో మనమే ముందుంటూ వచ్చాం. ఏటా కేంద్రం విడుదల చేసే ఉపాధి నిధుల్లో సింహభాగం ఆంధ్రప్రదేశ్‌కు చేరుతున్నాయి. దేశవ్యాప్తంగా 'ఉపాధి' అవార్డులు కూడా మన రాష్ట్రమే దక్కించుకుంటోంది. విభజన తర్వాత కేంద్రం నుంచి ఏపీకి మొత్తం మొత్తం రూ.87 వేల కోట్లు ఇప్పటివరకు ఉపాధి నిధులు అందాయి. సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, అంగన్‌వాడీ భవనాలు, పంచాయతీ భవనాలు, మినీ గోకులాలు తదితర శాశ్వత ఆస్తులను ఈ నిధులతో సమకూర్చారు. ఇందులోంచి.. శ్రామికుల ఖాతాల్లో భత్యాలు జమ చేశారు.

పని.. నాడు హక్కు..

కేంద్రం తెచ్చిన జీ రామ్ జీ చట్టంతో రాష్ట్రాలపై పెనుభారం పడనున్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. పాత చట్టంలో.. పనులు అడిగిన శ్రామికులకు వెంటనే పనికల్పించారు. 15 రోజుల్లోపే వేతనాలు అందించారు. ఆలస్యమైతే, ఆ కాలానికి పరిహారంతోపాటు నిరుద్యోగ భృతి అందించారు. తాజా చట్టం నార్మేటివ్ విధానాన్ని తీసుకురానుంది. అంటే, రాష్ట్రాలకు ఇంత బడ్జెట్ అని కేటాయిస్తారు. ఆ బడ్జెట్ పరిమితుల్లోనే ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందువల్లే ఉపాధి పథకంలో ఏపీకి స్పీడ్‌కు బ్రేకులు పడనున్నాయని అధికారులు చెబుతున్నారు.

పాత చట్టంలో..

శ్రామికుల వేతనాలు నేరుగా కేంద్రం నుంచి వారి ఖాతాల్లో జమ అయ్యేవి. అందుకోసం రాష్ట్ర వాటా చెల్లించాల్సిన అవసరం లేదు. మెటీరియల్ నిధుల విషయంలో కేంద్రం 75శాతం మంజూరుచేస్తే, రాష్ట్రం 25శాతం భరించేది. ఏటా సుమారు రూ.8 వేల కోట్లకు పైగా కేంద్రం నుంచి ఉపాధి నిధులు రాష్ట్రానికి అందుతున్నాయి. ఇందులో మెటీరియల్ నిధుల కోసం మనం వాడే నిధులు రూ.2500 కోట్ల నుంచి రూ.3వేల కోట్ల వరకు ఉంటాయి. అందులో రాష్ట్ర వాటా రూ.600 కోట్ల నుంచి రూ.750 కోట్ల దాకా ఉంటుంది. మిగిలిన రూ.7 వేల కోట్లకు పైగా రాష్ట్రానికి కేంద్ర నిధులందేవి.

ఇక రాం.. రాం..

కొత్త చట్టం ప్రకారం.. మొత్తం రూ.8 వేల కోట్లకుగాను రాష్ట్ర ప్రభుత్వం రూ.3,200కోట్లు తన వాటాగా చెల్లించాల్సి వస్తుంది. దీంతో కేంద్రం నుంచి కేవలం రూ.4,800 కోట్లు మాత్రమే లభిస్తాయి. దీంతో నిధులకు భారీగా గండిపడుతుంది. అంతేకాకుండా ఇంత మొత్తంలో రాష్ట్ర వాటా చెల్లించాల్సిన రావడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా భారీగా నిధులు అడగడానికి సంశయిస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

పెద్ద తంటాగా మారిన 'వాటా'

గత ఏడేళ్లుగా కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించలేకపోవడం వల్ల పలు పథకాలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితిలో ఏపీ ఉంది. జగన్ హయాంలో జల్ జీవన్ మిషన్ విషయంలో ఇదే జరిగింది. దానివల్ల ఈ పథకం ఫలాలు ఐదేళ్లు సద్వినియోగం చేసుకోలేకపోయాం. కూటమి సర్కారు వచ్చిన తర్వాత కూడా కేంద్ర ప్రాయోజిత పథకాలకు చెల్లించాల్సిన వాటా సమీకరించుకోవడంలో ఆపసోపాలు పడుతోంది. ఈ నేపథ్యంలో ఉపాధి పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించి ఈ పథకాన్ని అమలు చేయడం దుర్లభం అవుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

ఎంజీ నరేగా రాకతో..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీ నరేగా) 2005లో చట్టరూపంలో తెచ్చారు. పనులు కల్పించడంతోపాటుగా ఈ పథకంలో నీటి సంరక్షణ, గ్రామీణ రోడ్లు, భూఅభివృద్ధి, గ్రామాల్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పన చేపట్టారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత పెద్ద గ్రామీణ ఉపాధి పథకంగా ఎంజీ నరేగా పేరుగాంచింది. ఈ పథకం గ్రామాల రూపురేఖలను మార్చేసింది. వ్యక్తిగత ఆస్తులతో పాటు పంచాయతీ ఆస్తుల సమకూర్చడంలో దీని పాత్ర మరువలేనిది.

టీసీఎస్ వచ్చేస్తోంది!

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకుంది. అందులో రూ.1,370 కోట్ల పెట్టుబడి పెట్టి 12వేల మందికి ఉద్యోగాల కల్పనకు ఎంవోయూ కుదుర్చుకుంది. అప్పటివరకూ తాత్కాలికంగా కార్యకలాపాలు నిర్వహించడానికి హిల్-3లోని మిలీనియం టవర్-1లో 4అంతస్తులు, టవర్-2లో 1 అంతస్థు మినహా మిగిలిన మొత్తం టీసీఎస్‌కే ఇచ్చారు. టవర్-1లోని 4అంతస్థుల్లో కాండ్యుయెంట్ కంపెనీ నడుస్తోంది. ఇది కూడా టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు చేతుల మీదుగా 2019లో ప్రారంభమైంది. టీసీఎస్‌కు కేటాయించిన టవర్లలో ఇంటీరియర్ పనులన్నీ పూర్తయ్యాయి.

ఇంటర్ పరీక్షల తేదీల్లో స్వల్ప మార్పులు

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల తేదీల్లో ఇంటర్ బోర్డు స్వల్ప మార్పులు చేసింది. షెడ్యూలు ప్రకారం మార్చి 3న సెకండియర్ విద్యార్థులకు గణితం-2ఎ, సివిక్స్ పేపర్ పరీక్షలు జరగాలి. ఆ రోజున హోలీ సెలవు ప్రకటించినందున దానిని 4వ తేదీకి మార్చారు. మార్చి 20న ఫస్టియర్ విద్యార్థుల పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, లాజిక్ పేపర్-1 పరీక్షలు జరగాలి. ఆ రోజున రంజాన్ వచ్చినందున దానిని తర్వాత రోజు మార్చి 21కు మార్చారు. ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు ఇకపై డ్యూయల్ సర్టిఫికెట్ లభించనుంది. ఉపాధ్యాయ అర్హత పరీక్షల్లో భాగంగా ఈ నెల 11 నుంచి 15వరకు జరిగిన టెట్ పేపర్-1 పరీక్షల ప్రాథమిక కీ విడుదల చేసినట్లు టెట్ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి తెలిపారు.

కమ్మ కార్పొరేషన్‌కు డైరెక్టర్ల నియామకం

ఏపీ కమ్మ సంక్షేమ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా బ్రహ్మం చౌదరిని నియమించిన ప్రభుత్వం తాజాగా 15మంది డైరక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

నరేగా ఆత్మను తీసేశారు

▸▸ నరేగా రూపకర్త జీన్ డ్రేజ్ వ్యాఖ్యలు



హైదరాబాద్, డిసెంబరు 19, (ఆంధ్రజ్యోతి): జీన్ డ్రేజ్. 2005లో యూపీఏ ప్రభుత్వ హయాంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం రూపకల్పనకు కారణమైన వారిలో ఒకరు. అదొక్కటే కాదు. యూపీఏ ప్రభుత్వ కీలక పథకాలకు రూపకల్పన చేసిన జాతీయ సలహా మండలి సభ్యుడు. నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్‌తో కలిసి పుస్తకాలు రచించారు. బెల్జియంలో పుట్టినా భారత్‌ను తన కర్మభూమిగా ఎంచుకొని ఇక్కడే జీవిస్తున్నారు. సామాజిక సంక్షేమం, పేదరికం, లింగ వివక్ష తదితర అంశాలపై పని చేశారు. ప్రస్తుతం జార్ఖండ్‌లో సామాజిక సమస్యల పరిష్కారంపై పనిచేస్తున్నారు. ప్రస్తుత ఎన్‌డీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి, కొత్తగా విజీ రామ్‌జీ చట్టం తేవడంపై ఆయన ఏమంటున్నారన్నది ఆసక్తికరం. ఈ నేపథ్యంలోనే ఆంధ్రజ్యోతి శుక్రవారం ఆయనను ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది. ఆ వివరాలు..

ప్ర: ఎంజీ నరేగా రూపకల్పనలో మీరూ పాలుపంచుకున్నారు. కొత్తగా తెచ్చిన జీ-రామ్‌జీకి పాత చట్టానికి తేడాలేంటి?

జ: మొత్తం ఐదంశాలున్నాయి. 1) నరేగాను రద్దు చేశారు. దీంతో పాత చట్టం, దానికి అనుసంధానంగా ఉన్న మొత్తం పథకాలు, నిబంధనలన్నీ రద్దవుతాయి. 2) కొత్త చట్టం ప్రకారం అమలుచేసే పథకం కేంద్ర ప్రాయోజిత పథకం(సీఎస్ఎస్). ఇది మొత్తం కేంద్రం చేతిలో ఉంటుంది. ఎక్కడ, ఎవరికి, ఎంత నిధులివ్వాలి అన్నది కేంద్రం ఇష్టం. 3) కొత్త చట్టం ప్రకారం కేంద్రానికి బాధ్యత ఉండదు. ఆర్థిక బాధ్యతతో పాటు అన్ని బాధ్యతలు రాష్ట్రాలవే. 4) నిధుల కేటాయింపు కోసం పరిమితి పెడుతోంది. ఆ పరిమితిలో కూడా కేంద్రం 60 శాతం భరిస్తే రాష్ట్రాలు 40 శాతం నిధులు ఇవ్వాలి. ఆ పరిమితి దాటితే 100 శాతం నిధుల్ని రాష్ట్రాలే భరించాలి. 5) కొత్త చట్టం తేవడానికి అనుసరించిన ప్రక్రియ కూడా అభ్యంతరకరం. ఎంపీలకు కూడా ముందుగా చెప్పలేదు. హఠాత్తుగా బిల్లు పెట్టారు. అదేరోజు ఆమోదం పొందేలా చూశారు. 20 ఏళ్ల క్రితం నరేగా తెచ్చినప్పుడు మొత్తం ఒక ఏడాది చర్చల కోసం పెట్టారు. ఇప్పుడు అదేమీ లేదు.

ప్ర: ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్నచోట ఇబ్బందులు, అధికార పార్టీ ఉన్నచోట అంతా సవ్యంగానే ఉంటుందంటారా?

జ: రాజకీయ అవసరాల కోసం కేంద్రం చేతిలో ఉన్న అధికారం దుర్వినియోగం అయ్యే అవకాశాలున్నాయి. ఏ రాష్ట్రానికి ఎంత, ఎందుకు కేటాయిస్తున్నామో కొత్త చట్టం ప్రకారం కారణాలు చెప్పక్కర్లేదు.

ప్ర: రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కోసం 40 శాతం నిధులు పెట్టలేవా?

జ: కొన్ని రాష్ట్రాలు భరించగలవు. కానీ రాష్ట్రాలపై ఈ భారం మోపడం, వాటిపై చట్టపరమైన బాధ్యత బాధ్యత పెట్టడం అసమంజసం. దేశవ్యాప్తంగా పెద్ద స్థాయిలో అమలవుతున్న పెద్ద పథకం ఇదే. కేంద్రమే నిధులిచ్చింది కాబట్టి. కేంద్రం నిధుల సమీకరణకు డబ్బు ప్రింట్ చేసుకోవచ్చు. అప్పులు తెచ్చుకోవచ్చు. రాష్ట్రాలు అలా కాదు. అవి ఒక పరిమితికి మించి అప్పులు తేలేవు. పేద రాష్ట్రాల పరిస్థితి మరీ ఘోరంగా ఉంటుంది.

ప్ర: ఈ చట్టంతో ఉపాధి కల్పించే రోజుల్ని 125కి పెంచారు కదా?

జ: ఇది కేవలం ప్రజల దృష్టి మళ్లించడానికే. దాని వల్ల ఏం ప్రయోజనం ఉండదు.

ప్ర: కొత్తచట్టంపై మీ ప్రధాన అభ్యంతరం ఏంటి?

జ: పాత చట్టంలోని అత్యంత కీలకమైన అంశాన్ని, ఆ చట్టం తేవడానికి ప్రేరకమైన అంశాలను కొత్త చట్టం రద్దు చేసేసింది. దేశవ్యాప్తంగా ఉన్న పేదవారికి, అడిగినన్ని రోజులు, వారు డిమాండ్ చేసినన్ని రోజులు పని ఇవ్వాలనేది పాత చట్టం రూపకల్పనకు ఆత్మ. ఈ కొత్త చట్టం ఆ ఆత్మను రద్దు చేసింది. అంతే కాదు... అడిగినన్ని రోజులు పని ఇవ్వడమే కాదు... పని ఇస్తామన్న హామీ పాత చట్టంలో ఉంది. దాన్ని కూడా కొత్త చట్టం పాతరేసేసింది. కొత్త చట్టంలోని సెక్షన్ 5(1)ప్రకారం ఎప్పుడు, ఎక్కడ పథకం అమలవుతుందనే విచక్షాధికారం కేంద్రం చేతిలో ఉంటుంది. అందుకే కొత్త చట్టం రద్దు చేయాలి.

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★


వినోదాల విందు ఖాయం

రవితేజ కథానాయకుడిగా కిశోర్ తిరుమల తెరకెక్కిస్తున్న చిత్రం 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. డింపుల్ హయాతి, ఆషికా రంగనాథ్ కథానాయికలు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న చిత్రం విడుదలవుతోంది. ఇటీవలె విడుదలైన టైటిల్ గ్లింప్స్, రెండు పాటలు ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. 'రామ్‌ను అనుమానించడమా?.. మగాళ్లు ఎలా ఉండాలి అనేదానికి రోల్ మోడల్ ఆయన', 'వదిన వాళ్ల చెల్లి అంటే నా వైఫేగా' వంటి సంభాషణలు, విజువల్స్, కామెడీ సన్నివేశాలు, సంగీతం అలరించాయి. చాలా రోజుల తర్వాత రవితేజ ఓ కుటుంబ కథతో వస్తుండడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఓ సున్నితమైన అంశాన్ని వినోదాత్మకంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. ఇందులో వింటేజ్ రవితేజను చూస్తారని మేకర్స్ హామీ ఇచ్చారు. పండుగకు వినోదాల విందు ఖాయమని తెలిపారు.



వింటేజ్ లుక్‌లో మెగాస్టార్

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు'. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలవుతోంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా చిరంజీవి కొత్త ఫొటోలను విడుదల చేశారు మేకర్స్. ఈ ఫొటోలలో వింటేజ్ లుక్‌లో చాలా యంగ్‌గా, స్టైలిష్‌గా కనిపిస్తున్నారు ఆయన. చాలా కాలం తర్వాత ఆయన చేయనున్న వినోదాత్మక చిత్రం ఇదే కావడంతో సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం చిరంజీవి అభిమానులకు ఓ విందు భోజనంలా ఉంటుందని మేకర్స్ చెప్పారు. ఆయనను ప్రేక్షకులు ఎలా చూడాలనుకుంటున్నారో అలా చూపించనున్నట్లు తెలిపారు. ఇటీవలె విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్, రెండు పాటలు మంచి ఆదరణ దక్కించుకున్నాయి. త్వరలోనే మూడో పాటను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్‌మెంట్స్, షైన్ స్క్రీన్స్ బ్యానర్లపై చిరంజీవి కుమార్తె సుష్మిత కొణిదెల, సాహు గారపాటి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వెంకటేశ్ ఇందులో అతిథి పాత్రలో కనిపించనుండడం విశేషం. నయనతార కథానాయికగా నటిస్తున్నారు. వీటీవీ గణేశ్ కీలక పాత్రను పోషిస్తున్నారు.







క్రమ శిక్షణ కలిగిన కథానాయకుడు

'సోగ్గాడు' స్వర్ణోత్సవంలో సినీ ప్రముఖులు

నటభూషణ్ శోభన్‌బాబు కథానాయకుడిగా నటించిన 'సోగ్గాడు' చిత్రం 50 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా సురేశ్ ప్రొడక్షన్స్, అఖిలభారత శోభన్‌బాబు సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో స్వర్ణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు చిత్రాల్లో శోభన్‌బాబుతో నటించిన కథానాయికలతో పాటు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ 'శోభన్‌బాబు గారు ఎన్నో చిత్రాల్లో తన విశిష్ట నటనతో ఆకట్టుకున్నారు. 'మానవుడు-దానవుడు' సినిమాలో ఆయన నటన చూస్తే ఆ రెండు పాత్రల్లో నటిస్తోంది ఒక్కరేనా అని అనిపిస్తుంది' అని అన్నారు. నిర్మాత కేఎస్ రామారావు మాట్లాడుతూ 'శోభన్‌బాబు క్రమ శిక్షణ కలిగిన కథానాయకుడు. నిర్మాత ఎవరైనా బడ్జెట్‌లోనే సినిమా పూర్తయ్యేలా చేసేవారు' అని చెప్పారు. గాయని సుశీల మాట్లాడుతూ 'శోభన్‌బాబు గారి సినిమాల్లో పాడిన పాటలు ఇంకా నా మదిలో మెదులుతూనే ఉన్నాయి' అని అన్నారు. రచయిత, మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ మాట్లాడుతూ 'నా స్నేహితుడు కాట్రగడ్డ మురారిని నిర్మాత చేసిన గొప్ప హీరో శోభన్‌బాబు' అని గుర్తు చేశారు. నిర్మాత సురేశ్ బాబు మాట్లాడుతూ '1975లో మా సంస్థకు కమ్ బ్యాక్ ఇచ్చిన సినిమా 'సోగ్గాడు'. ఆయన తన పాత్రలో ఎంతో సహజంగా నటించారు. అందుకే ఈ సినిమా అప్పట్లో ఇండస్ట్రీ రికార్డులు సృష్టించింది' అని చెప్పారు. శోభన్‌బాబు మనవడు డా.సురక్షిత్ మాట్లాడుతూ 'లెజెండ్స్ ఎప్పుడూ మన హృదయాల్లో ఉంటారనే విషయం ఈ స్వర్ణోత్సవంతో స్పష్టమైంది. తాతగారు సినిమాల్లో ఎంత కష్టపడినా..కుటుంబానికి, ఆయన అభిమానులకు తగినంత సమయం కేటాయించేవారు. మాకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకునే స్వేచ్ఛను ఇచ్చారు. అందుకే నేను డాక్టర్ అయ్యాను' అని పేర్కొన్నారు. నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ 'శోభన్‌బాబు గారు ఇండస్ట్రీలో ఆర్థిక మంత్రిలా ఉండేవారు. ప్రతి సినిమాను లెక్కవేసుకొని చేసేవారు' అని చెప్పారు. నటి జయచిత్ర మాట్లాడుతూ 'ఈ సినిమాలో నటించిన జ్ఞాపకాలు ఇంకా మనుసులో అలానే ఉన్నాయి' అని అన్నారు. హీరోయిన్లు జయసుధ, సుమలత, రాధిక శరత్ కుమార్, ప్రభ, రోజా రమణి మాట్లాడుతూ శోభన్‌బాబుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జ్యేష్ట రమేశ్ బాబు, అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి గౌరవ చైర్మన్ రాశీ మూవీస్ నరసింహారావు, చైర్మన్ సుధాకర్ బాబు, కన్వీనర్ సాయి కామరాజు, పూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనవరిలో జమానా



నేటి యువతరం ఆలోచనలకు అద్దం పట్టే కథాంశంతో తెరకెక్కుతోన్న చిత్రం 'జమానా'. సూర్య శ్రీనివాస్, సంజయ్ కుమార్ హీరోలుగా నటిస్తున్నారు. భాస్కర్ జక్కుల దర్శకత్వంలో తేజస్వి అడప, బొద్దుల లక్ష్మణ్, శివకాంత్, శశికాంత్ నిర్మిస్తున్నారు. ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో మేకర్స్ రిలీజ్ డేట్‌ను ప్రకటించి, ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ "జమానా' రొటీన్ సినిమాలకు భిన్నంగా ఉంటుంది. మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్‌తో తెరకెక్కించాం. సినిమా ఆద్యంతం వినోదంతో పాటు మంచి ట్విస్ట్‌లు ఆకట్టుకుంటాయి' అని తెలిపారు. 'జనవరి 30న మా 'జమానా' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం' అని నిర్మాతలు చెప్పారు.

కొత్త తేదీన 'ఇక్కీస్'



బాలీవుడ్ హీ-మ్యాన్ ధరేంద్ర నటించిన చివరి చిత్రం 'ఇక్కీస్' వచ్చే ఏడాది జనవరి ఒకటిన ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ మేరకు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. నిజానికి ఈనెల 25న సినిమా విడుదల కావాల్సింది. అయితే 'అవతార్', 'ధురంధర్' చిత్రాల కారణంగా విడుదల వాయిదా పడింది. తాజాగా మేకర్స్ విడుదల తేదీతో పాటు కొత్త ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి శ్రీరామ్ రాఘవన్ దర్శకత్వం వహిస్తున్నారు. మడాక్ సంస్థ నిర్మిస్తోంది. చిన్న వయసులోనే దేశ అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్రను అందుకున్న వీరుడు, రెండో లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. అరుణ్ ఖేతర్‌పాల్ పాత్రలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ మనవడు అగస్త్య నంద నటిస్తున్నారు. అరుణ్ ఖేతర్‌పాల్ తండ్రి బ్రిగేడియర్ ఎం.ఎల్.ఖేతర్‌పాల్ పాత్రలో ధర్మేంద్ర నటించారు.

ప్రజలు మెచ్చాలి

(మొదటి పేజీ తరువాయి)

చర్చించాలి. కూటమి స్ఫూర్తిని బలంగా నిలపాలి' అని కోరారు. స్థానిక ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపిచ్చారు. పార్టీ నిర్మాణ వ్యవహారాల్లో మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో చేపట్టిన పిఠాపురం ఫార్ములా అనుసరించాలని స్పష్టం చేశారు. తమ తమ నియోజకవర్గాల్లో చేపట్టాల్సిన పనులు, ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలు ఆయనకు ప్రతిపాదనలు సమర్పించారు.

ఎమ్మెల్యేలు ప్రస్తావించిన అంశాలు..నిమ్మక జయకృష్ణ (పాలకొండ): తోటపల్లి ఆధునికీకరణ, పాలకొండ ప్రధాన రహదారి విస్తరణ, కొండలోన గెడ్డ, వడ్డంగా ఎత్తిపోతలకు నిధులు కేటాయించాలి. పాలకొండ మున్సిపాలిటీలో డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించాలి. వీరఘట్టం కొత్త బస్టాండ్ నిర్మాణం, పాలకొండలో మినీ క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టాలి. సీతంపేట మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి పనులు వేగవంతం చేయడంతో పాటు మెడికల్ కాలేజీగా మార్చాలి.

లోకం మాధవి (నెల్లిమర్ల): తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్టు, నానో పార్క్ అభివృద్ధి, ఏఐ సిటీ, ఫిషింగ్ హార్బర్ నిర్మాణం చేపట్టాలి. నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు జలజీవన్ మిషన్ పథకం ద్వారా నిధులు కేటాయించాలి.

పంచకర్ల రమేశ్‌బాబు (పెందుర్తి): సింహాచలం దేవస్థానం పరిధిలోని పంచగ్రామాల సమస్యను పరిష్కరించాలి. ఫార్మా కాలుష్యంతో ఇబ్బందిపడుతున్న తాడి గ్రామాన్ని తరలించాలి. నియోజకవర్గంలో చేపట్టాల్సిన టూరిజం ప్రాజెక్టులు, ఆర్ అండ్ బీ రోడ్డు నిర్మాణానికి సహకరించాలి. ఉపాధి నిధులు పెంచితే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరిన్ని చేపడతాం.

సుందరపు విజయ్‌కుమార్ (ఎలమంచిలి): నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కిడ్నీ సమస్యలు పెరుగుతున్నాయి. వాటిని నివారించడానికి జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా తాగునీరు అందించాలి. ఎలమంచిలి-గాజువాక ప్రధాన రహదారి పూర్తి చేయాలి.

పంతం నానాజీ (కాకినాడ రూరల్): నియోజకవర్గ పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికలు జరక్కపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి. కార్పొరేషన్‌లో గ్రామాలు, వార్డుల విలీనం సమస్యను పరిష్కరించాలి. క్రికెట్ స్టేడియం, బీచ్ సుందరీకరణ, రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టాలి.

గిడ్డి సత్యనారాయణ (పి.గన్నవరం): గోదావరి వరదలు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా లంక గ్రామాలు, వేల హెక్టార్ల పంటలు ముంపుకు గురై, లక్షలాది మంది నిరాశ్రయులవుతున్నారు. గట్టు బలోపేతంతో పాటు వరద నష్టాన్ని ఆరికట్టడానికి గ్రోయిన్ల నిర్మాణం చేపట్టాలి. వైనతేయ నదిపై ఊడిముడి-గంటి పెదపూడి మధ్య నిర్మాణంలో ఉన్న బ్రిడ్జ్‌ను పూర్తి చేయాలి. అయినపల్లి, అప్పనపల్లి, ఆదుర్రు గ్రామాల్లో ఉన్న పుణ్యక్షేత్రాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలి.

దేవ వరప్రసాద్ (రాజోలు): సముద్ర జలాల ప్రభావంతో వేల ఎకరాల్లో కొబ్బరి తోటలు తుడిచిపెట్టుకుపోతున్నాయి. లక్షల చెట్లు మోడువారిపోతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి శంకరగుప్తం డ్రెయిన్ డ్రెడ్జింగ్ చేయాలి. అంతర్వేది ఆలయంతో పాటు నియోజకవర్గంలో పర్యాటకానికి అనేక ప్రాంతాలు అనువుగా ఉన్నాయి. వాటిని టూరిజం స్పాట్లుగా అభివృద్ధి చేయాలి.

వంశీకృష్ణ శ్రీనివాస్ (విశాఖ దక్షిణ): ఎల్లమ్మతోట, వెంకటేశ్వర మెట్ట, అస్సాం గార్డెన్స్, మహారాణిపేటల్లో 22ఏ కింద దేవదాయశాఖ పరిధిలో ఉన్న భూములపై నిషేధం తొలగించేలా చూడాలి. పూర్ణా మార్కెట్, నెహ్రూ బజార్‌ను నూతనంగా నిర్మించాలి. బీచ్ రోడ్డును సుందరీకరించాలి.

మండలి బుద్ధ ప్రసాద్ (అవనిగడ్డ): తెలుగు భాష వాడుక పెంచే విధంగా చూడాలి. నియోజకవర్గంలో రైతాంగం సమస్యలు పరిష్కరించాలి.

నేడు టీడీపీ కేంద్ర కార్యాలయానికి లోకేశ్

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి లోకేశ్ శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వస్తున్నారు. మధ్యాహ్నం 12.30కు కార్యాలయానికి రానున్న లోకేశ్ రాత్రి 8 గంటలకు తిరిగి వెళ్లనున్నారు. ప్రజలు, కార్యకర్తల నుంచి వినతిపత్రాలు తీసుకోవడంతోపాటు పార్టీ నేతలతో ఆయన సమావేశం కానున్నారు.

జాతీయ ప్రయోజనాల కోసమే ప్రాజెక్టులు కడుతున్నాం!

- కేంద్రం సంపూర్ణంగా సహకరించాలి: సీఎం
- ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రితో భేటీ


కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన కేంద్రమంత్రి పెమ్మసాని, రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జాతీయ ప్రయోజనాల కోసమే ఏపీలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని, వాటికి కేంద్రం సంపూర్ణ సహకారాన్ని ఇవ్వాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. శుక్రవారం ఢిల్లీలో ఆయనతో సీఎం సమావేశమయ్యారు. ఇందులో పోలవరం-నల్లమలసాగర్ పథకంపై ప్రధానంగా చర్చ జరిగింది. రూ.58 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును మూడు దశల్లో నిర్మించతలపెట్టామని.. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)ను ఆమోదించాలని చంద్రబాబు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్రావసరాలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు. నల్లమల సాగర్‌పై పాటిల్ స్పందిస్తూ.. దీనిపై తెలంగాణ సహా ఇతర రాష్ట్రాలూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయని పేర్కొనగా.. సీఎం స్వరం పెంచినట్లు తెలిసింది. తెలంగాణ నుంచి ప్రతిపాదనలు వచ్చిన వెంటనే సానుకూలంగా స్పందిస్తున్నారని.. అదే జోరును ఏపీ ప్రతిపాదనలపైనా చూపాలని అన్నారు. ధవళేశ్వరం నుంచి ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలసిపోతున్నాయని.. ఇలా వృధా కాకుండా సద్వినియోగం చేసుకోవడానికే పోలవరం-నల్లమల సాగర్ పథకానికి రూపకల్పన చేశామని చంద్రబాబు వివరించారు. సముద్రంలో కలసిపోయే వరద జలాలపై దిగువ రాష్ట్రంగా ఏపీకి సంపూర్ణ హక్కులు ఉంటాయన్నారు. వరద జలాలతో ప్రాజెక్టు కట్టుకుంటే ఎగువ రాష్ట్రాలకు వచ్చే నష్టమేమిటని నిలదీశారు. కృష్ణా ట్రైబ్యునల్-2 తరహాలో గోదావరి జలవివాదాల ట్రైబ్యునల్-2ను కూడా వ్యవస్థీకరించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా నీటి వివాదాలు తగ్గుతాయని చెప్పారు. ట్రైబ్యునల్ ఏర్పాటుకు పాటిల్ సానుకూలంగా స్పందించారు. విభజన హామీల్లో భాగంగా ఆమోదం పొందిన ప్రాజెక్టులకు తక్షణమే ఆర్థిక సాయం చేయాలని, పెండింగ్ అంశాలపై ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించాలని కోరారు. ఏపీకి నీటి భద్రత అత్యంత కీలక అంశమన్నారు.

కర్ణాటక వేగంగా భూసేకరణ చేస్తోంది..

సుప్రీంకోర్టులో వ్యాజ్యం ఉన్నప్పటికీ.. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యాం ఎత్తును 519.6 మీటర్ల నుంచి 523.23 మీటర్ల ఎత్తుకు పెంచేందుకు చర్యలు చేపడుతోందని, భూసేకరణ పనులు వేగవంతంగా చేస్తోందని, దానిని నిలువరించాలని పాటిల్‌ను చంద్రబాబు కోరారు. ఎత్తు పెంపును దిగువ, ఎగువ రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయన్నారు. అయితే సుప్రీంకోర్టులో కేసు ఉన్నందున కర్ణాటక వేగం పెంచకపోవచ్చని పాటిల్ అభిప్రాయపడ్డారు.

గరిష్ఠ స్థాయిలో పోలవరం..: పోలవరం ప్రాజెక్టును గరిష్ఠంగా 45.72 మీటర్ల కాంటూరు దాకా నిర్మించుకునేందుకు అనుమతులివ్వాలని, రెండో దశ అంచనాలను ఆమోదించాలని చంద్రబాబు కోరారు. కాలువల విస్తరణ పనుల అంచనా వ్యయం పెరిగిందని.. ఈ ఖర్చును కూడా ప్రాజెక్టు అంచనా వ్యయంలో కలపాలన్నారు. పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర పర్యావరణ-అటవీ శాఖ జారీచేసిన స్టాప్ వర్క్ ఆర్డర్ గడువు వచ్చే ఏడాదితో ముగుస్తుందని గుర్తు చేశారు. పదే పదే స్టాప్‌వర్క్ ఆర్డర్ గడువు పెంచుకోవడం కంటే.. శాశ్వతంగా ఎత్తివేయడమే మంచిదన్నారు. అయితే ఇతర రాష్ట్రాలతో ముడిపడిన అంశమైనందున స్టాప్ వర్క్ ఆర్డర్‌పై ఈసారి రెండేళ్లదాకా సడలింపు ఇస్తామని పాటిల్ హామీ ఇచ్చారు. సాగునీటి ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి కోరారు. పుష్కర ప్రాజెక్టు, నేరడి బ్యారేజీపై సత్వరం నిర్ణయాలు తీసుకోవాలన్నారు.

అమరావతి ఇక ఆగదు

- క్రెడాయ్ సదస్సులో చంద్రబాబు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా పుంజుకుంటున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశానికే గర్వకారణమైన ప్రపంచస్థాయి నగరంగా అది అవతరించబోతుందంటూ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో జరిగిన క్రెడాయ్ సదస్సులో సీఎం మాట్లాడారు. అమరావతి అభివృద్ధి పట్ల తన దార్శనికతను ఈ సందర్భంగా ఆయన పంచుకున్నారు. అమరావతి ప్రయోజనాలు, భవిష్యత్తు ప్రణాళికలను పంచుకున్నారు. అమరావతి నిర్మాణం ఇక ఆగదని, గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దుతామన్నారు. గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఒక తరంలో ఒకసారి మాత్రమే అవకాశం లభిస్తుందనేందుకు అమరావతి సూచిక అన్నారు. కేంద్రం అమరావతి నిర్మాణానికి పూర్తి మద్దతు ఇస్తోందని తెలిపారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థలతో పాటు ఐఐటీ, విట్, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలు అమరావతిలో కొలువు తీరుతున్నాయని, యువతకు భారీగా ఉద్యోగవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

నానోలాట్ విజయం రైతుల శ్రమకు ఫలితం..!

- అరకు కాఫీ విజయాన్ని షేర్ చేసినందుకు కృతజ్ఞతలు
- ఆనంద్ మహీంద్ర ట్వీట్‌పై సీఎం

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): అరకు కాఫీ విజయ ప్రస్థానంపై ఆనంద్ మహీంద్ర చేసిన ట్వీట్‌పై చంద్రబాబు స్పందించారు. అరకు నానోలాట్ సిరీస్‌కు స్పందన.. రైతుల శ్రమకు దక్కిన ఫలితమని అన్నారు. అరకు కాఫీ విజయ ప్రస్థానాన్ని అందరికీ తెలిసేలా చేసినందుకు మహీంద్రకు సీఎం కృతజ్ఞతలు తెలిపారు. అరకు నానోలాట్ సిరీస్‌పై ఆనంద్ మహీంద్ర ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవలే అరకు కాఫీ నానోలాట్ సిరీస్‌ను లాంచ్ చేసింది. ఇది స్పెషాల్టీ కాఫీలో స్వచ్ఛమైన రూపం. కేజీ రూ.10 వేలతో ఉన్న నానోలాట్, భారతీయ అరబికా కాఫీ సాధించిన అత్యధిక ధరల్లో ఒకటి. ఈ విజయం గిరిజన రైతుల కష్టానికి.. నాంది ఫౌండేషన్ దూరదృష్టికి నిదర్శనమని మహీంద్ర చేసిన ట్వీట్‌కు సీఎం స్పందించారు.


అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళి అర్పిస్తున్న మంత్రులు అచ్చెన్న, సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు

వైసీపీ ఓ ఫేక్ పార్టీ

- వాజపేయి బాటలోనే దేశాభివృద్ధి.. విగ్రహావిష్కరణ సభలో అచ్చెన్న

శ్రీకాకుళం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): 'వైసీపీ ఒక ఫేక్ పార్టీ. ఆ పార్టీ నాయకులు మెడికల్ కాలేజీల విషయంలో కొత్త నాటకాలాడుతున్నారు' అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలో శుక్రవారం మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అచ్చెన్న మాట్లాడారు. 'గతంలో 108 వాహనాలను పీపీపీ విధానంలో అరబిందో సంస్థకు కట్టబెట్టి రూ.వేల కోట్లు దోచుకున్న చరిత్ర వైసీపీది. వైసీపీ ఎంపీలే పీపీపీ విధానం బాగుందని ఢిల్లీలో కేంద్రానికి లేఖలు రాసి ఇక్కడ మొసలి కన్నీరు కారుస్తున్నారు. వాజపేయి విధానాలే దేశాభివృద్ధికి పునాది వేశాయి. వాజపేయి స్ఫూర్తితోనే నేడు మోదీ సుపరిపాలన అందిస్తున్నారు' అని అచ్చెన్న అన్నారు. కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు కూన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఓపెన్ వర్సిటీకి అనుమతులు ఇవ్వండి

- యూజీసీకి ఇన్‌చార్జి వీసీ విజయభాస్కర్ లేఖ

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటుకు తెలంగాణ ఓపెన్ యూనివర్సిటీ అడ్డంకిగా మారింది. ఈ నేపథ్యంలో ఏపీలోని స్టడీ సెంటర్లు, సిబ్బందిని పరిగణనలోకి తీసుకొని తెలంగాణతో సంబంధం లేకుండా తమకు రావాల్సిన వాటా ప్రకారం అనుమతులు ఇవ్వాలని కోరుతూ యూజీసీకి ఏపీ ఓపెన్ యూనివర్సిటీ ఇన్‌చార్జ్ వీసీ విజయభాస్కర్ శుక్రవారం లేఖ రాశారు. రాష్ట్ర విభజన జరిగినా పదో షెడ్యూలులో ఉన్న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విభజన ప్రక్రియ పూర్తికాలేదు. అయినా పదేళ్ల గడువు ముగిసిందనే కారణంతో 2024-25 విద్యా సంవత్సరం నుంచి హైదరాబాద్‌లోని ఉమ్మడి వర్సిటీ ఏపీలోని స్టడీ సెంటర్లకు సేవలను నిలిపివేసింది. దీంతో గత రెండేళ్లుగా ఏపీ విద్యార్థులకు దూర విద్య దూరమైంది. సేవలు అందించేది లేదని తెలంగాణ ప్రభుత్వం తేల్చిచెప్పడంతో ఏలూరులో ఓపెన్ వర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుమతుల కోసం యూజీసీకి లేఖ రాశారు. అయితే ఏపీ స్టడీ సెంటర్లు, సిబ్బందిని చూపించి తెలంగాణ వర్సిటీ ఇప్పటికే అనుమతులు తెచ్చుకోవడంతో మళ్లీ విడిగా అనుమతులు ఇవ్వలేమని యూజీసీ స్పష్టం చేసింది. 2026-27 నుంచి ఏపీకి అనుమతులు ఇస్తామని తెలిపింది.

జాతీయ నదుల అనుసంధానంలో నల్లమలసాగర్‌ను పరిశీలించండి

- 23న ఎన్‌డబ్ల్యూడీఏ భేటీలో ప్రతిపాదించనున్న రాష్ట్రం!

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జాతీయ నదుల అనుసంధాన పథకంలో పోలవరం-నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకోవడాన్ని పరిశీలించాలని రాష్ట్రప్రభుత్వం కోరనుంది. ఈ నెల 23వ తేదీన ఢిల్లీలో కేంద్ర నదీ జలాల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) సమావేశం జరుగనుంది. ఈ భేటీలో నల్లమల సాగర్‌పై ప్రతిపాదించాలని ఏపీ నిర్ణయించింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చంపల్లి నుంచి కావేరి అనుసంధానానికి మొగ్గు చూపుతోంది. అయితే.. అక్కడ గోదావరి జలాల లభ్యత లేదు. గోదావరి జలాల్లో కేటాయించిన వాటాలో 147 టీఎంసీలను ఛత్తీ‌స్‌గఢ్ వాడుకోవడం లేదని.. వాటిని గోదావరి-కావేరి అనుసంధానానికి వినియోగించుకుంటామని కేంద్రం చెబుతోంది. దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం.. ఇటీవల ఈ నీటిని వాడుకునేందుకు వీలుగా ప్రాజెక్టులను ప్రతిపాదించింది. ఆంధ్రప్రదేశ్ దీనినే గుర్తుచేస్తూ.. ఇచ్చంపల్లి నుంచి అనుసంధానం వద్దని స్పష్టం చేస్తోంది. ధవళేశ్వరం గుండా ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృధాగా కలుస్తున్నాయని.. అందుచేత పోలవరం నుంచి కావేరికి అనుసంధానం చేపట్టాలని.. ఇందుకు నల్లమలసాగర్ పథకాన్ని అందుకు వినియోగించుకుంటే ప్రయోజనం ఉంటుందని కేంద్రానికి విన్నవించనుంది. వాస్తవానికి ఎన్‌డబ్ల్యూడీఏ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు, జల వనరుల మంత్రులు హాజరు కావలసి ఉన్నా.. అంతర్రాష్ట్ర జల విభాగం చీఫ్ ఇంజనీర్లనే పంపాలని రెండు రాష్ట్రాలూ నిర్ణయించాయి.

వృధా జలాల వాడకంపై అభ్యంతరం ఎందుకు?

- పోలవరం-నల్లమల సాగర్‌కు అనుమతులు ఇవ్వాలి: నిమ్మల



న్యూఢిల్లీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో కలిసిపోతున్న గోదావరి వృధా జలాలను దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వాడుకుంటామంటే ఎవరికి ఏ అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో శ్రమశక్తి భవన్‌లో సమావేశం అయ్యారు. అనంతరం మీడియాతో మంత్రి నిమ్మల మాట్లాడారు. 'ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు జరపాలి. ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలు అందరూ బాగుండాలనేదే సీఎం చంద్రబాబు అభిమతం. తెలంగాణలోని అంతర్గత రాజకీయ పరిస్థితుల నేపథ్యం పోలవరం- నల్లమల్ల సాగర్ వివాదానికి కారణమై ఉండవచ్చు. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం, సీతమ్మ సాగర్ తదితర ప్రాజెక్టుల నిర్మాణంలో ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ అడ్డు పడలేదు. అలాంటప్పుడు దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్ వృధా జలాలను వాడుకుంటామంటే సహకరించాల్సిన అవసరం ఉంది' అని నిమ్మల తెలిపారు. కాగా, పోలవరం ప్రాజెక్టులో వివిధ పనులకు పెండింగులో ఉన్న అనుమతులు వచ్చేలా చూడాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు.


కేంద్ర మంత్రి గడ్కరితో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆర్థిక ఒత్తిడిలో ఉన్నాం.. ఆదుకోండి!

(మొదటి పేజీ తరువాయి)

ఆదుకోవాలని కోరారు. వివిధ కేంద్ర మంత్రులతో సమావేశాల వివరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై ఉభయులూ చర్చించారు.

'పూర్వోదయ' గ్రోత్ ఇంజన్‌గా ఏపీ

రాష్ట్రం 'పూర్వోదయ' గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని నిర్మలా సీతారామన్‌తో సీఎం అన్నారు. పార్లమెంటు ప్రాంగణంలోని ఆర్థిక మంత్రి కార్యాలయంలో ఆమెతో సమావేశమయ్యారు. 'విద్య, నైపుణ్యకల్పన, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ, హౌసింగ్, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులకు పూర్వోదయ నిధులు అందించాలి. ఈ పథకం కింద ప్రాధాన్య క్రమంలో చేపట్టే ప్రాజెక్టులకు పాలనాపరమైన నిబంధనలను సరళీకృతం చేయాలి. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా దీని నిధులను వినియోగించుకునే వెసులుబాటు ఇవ్వాలి. సాస్కీ కింద మంజూరైన వివిధ ప్రాజెక్టులను సత్వరం చేపట్టండి. విశాఖలో యూనిటీ మాల్ నిర్మాణం, అఖండ గోదావరి కింద చేపట్టిన హేవ్‌లాక్ బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు, గండికోట పర్యాటక ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలో మూడు వర్కింగ్ వుమెన్ హాస్టళ్ల నిర్మాణాల పూర్తికి నిధులివ్వండి. వీటితో పాటు సాగునీటి ప్రాజెక్టులు, రాష్ట్ర, జిల్లా రహదారుల నిర్మాణం, ఎంఎస్ఎంఈ పార్కులు, హౌసింగ్, వైద్యారోగ్య మౌలిక సదుపాయాల కల్పనకు అదనపు నిధులివ్వండి. ఈ పనుల కోసం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.10,054 కోట్లు మంజూరు చేయండి' అని విజ్ఞప్తి చేశారు.

సీమకు ఉద్యానవన ప్యాకేజీ..

రాయలసీమలో ఉద్యానవన అభివృద్ధి ప్యాకేజీకి ఆర్థిక సాయం కోరుతూ నిర్మలకు చంద్రబాబు వినతిపత్రం అందజేశారు. 'ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ ఉన్న 18 పంటలను సాగు చేస్తున్నాం. సీమ జిల్లాల్లో విస్తరించిన 93 ఉద్యానవన క్లస్టర్లతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 33.7 లక్షల మంది రైతులకు ప్రయోజనం కలుగుతోంది. ఎగుమతులకు వీలైన ఉద్యాన ఉత్పత్తులు పెద్దఎత్తున ఈ ప్రాంతంలో పండుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 8.48 లక్షల హెక్టార్ల హార్టీకల్చర్ సాగును 2029 నాటికి 12.28 లక్షల హెక్టార్లకు విస్తరించాలని నిర్ణయించాం. ఈ ప్రాంతంలో నీటి వనరులను మెరుగుపరచడంతో పాటు ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతికి రోడ్లు, రైలు, ఓడరేవులు, ఎయిర్ కార్గో సహా లాజిస్టిక్స్ పార్కుల వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉంది' అని తెలిపారు. అలాగే రాష్ట్రంలోని కరువు పీడిత ప్రాంతాలకు గోదావరి వరద జలాలను తరలించడానికి తలపెట్టిన పోలవరం-నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుకు సహకారం అందించాలని కోరారు. మూడు దశలుగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకయ్యే వ్యయాన్ని వివరిస్తూ మంత్రికి లేఖ సమర్పించారు. ప్రాజెక్టు ప్రాథమిక రిపోర్టును కేంద్ర జల శక్తి శాఖకు అందించామని.. దీనికి ఆమోదం తెలిపిన వెంటనే డీపీఆర్‌ను సమర్పిస్తామని తెలిపారు.

జల్‌జీవన్ మిషన్‌లో కేంద్రం వాటా విడుదల చేయండి

శ్రమశక్తి భవన్‌లో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జల్ జీవన్ మిషన్ అమలు కోసం రాష్ట్రానికి అదనంగా రూ.1,000 కోట్లు కేటాయించాలని విన్నవించారు. రాష్ట్రప్రభుత్వ వాటాగా రూ.524.41 కోట్లు ఖర్చు చేశామని, కేంద్ర వాటా నిధులను కూడా విడుదల చేయాలని కోరారు. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (పీఎంకేఎస్‌వై)-ఆర్ఆర్ఆర్ పథకం కింద చెరువులు, కాలువల పునరుద్ధరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని.. దీనికి సంబంధించి కేంద్రం వాటా నిధులు వెంటనే విడుదల చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సామర్థ్యం గణనీయంగా పెంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.

షిప్ బిల్డింగ్ క్లస్టర్ అభివృద్ధికి సహకరించండి..

దుగరాజపట్నాన్ని నేషనల్ మెగా షిప్ బిల్డింగ్ క్లస్టర్‌గా త్వరితగతిన ఆమోదించాలని కేంద్ర షిప్పింగ్ మంత్రి సోనోవాల్‌కు సీఎం విజ్ఞప్తి చేశారు. నేషనల్ మెగా షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ అభివృద్ధికి పూర్తిగా సహకరించాలని కోరారు. 'చిప్ టు షిప్' విజన్‌కు అనుగుణంగా నౌకానిర్మాణ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటుకు 3,488 ఎకరాల భూమి సమకూర్చేందుకు రాష్ట్రప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు. ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ (టీఈఎఫ్ఆర్) సిద్ధమైందని.. నౌకా నిర్మాణానికి అనుబంధ ఎంఎస్ఎంఈ యూనిట్లు, కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో సమగ్ర క్లస్టర్‌గా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో తొలిదశలో రూ.1,361 కోట్లతో జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడల్లో చేపట్టిన 4 ఫిషింగ్ హార్బర్లకు అదనపు నిధులు కేటాయించాలని మంత్రికి విన్నవించారు. జువ్వలదిన్నె హార్బర్‌కు మాత్రమే కేంద్రం నుంచి రూ.138.29 కోట్లు మంజూరయ్యాయని, మిగిలిన మూడింటికి ఇంకా సాయం అందలేదని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వం రూ.782.29 కోట్లు ఖర్చు చేసిందని, ఫేజ్-1 పూర్తికి ఇంకా రూ.440.91 కోట్లు అవసరమన్నారు. ప్రకాశం జిల్లా వాడ్రేవు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి సాగరమాల పథకం కింద రూ.150 కోట్లు మంజూరు చేయాలని కోరారు. మొత్తం రూ.590.91 కోట్లు అందించాలని అభ్యర్థించారు. కాగా.. చంద్రబాబు ఢిల్లీలో క్రెడాయ్ జాతీయ కాన్‌క్లేవ్‌లో కూడా పాల్గొన్నారు. విశాఖ, విజయవాడల్లో మెట్రో రైలు ప్రాజెక్టులను ఆమోదించాలని కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు చంద్రబాబు విన్నవించారు. నెల్లూరు జిల్లాలో బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ప్రాజెక్టు శంకుస్థాపనకు హాజరుకావాలని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రి హర్దీప్‌సింగ్ పురీకి సీఎం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులోని కేంద్ర మంత్రి కార్యాలయంలో ఆయనతో భేటీ అయ్యారు.

దేశం కోసం బీజేపీతోనే

- నితిన్ నబీన్ నియామకం భేష్: సీఎం
- బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో భేటీ

న్యూఢిల్లీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆయన బీజేపీని మాత్రమే బలోపేతం చేయడం కాకుండా దేశాన్ని కూడా ముందుకు తీసుకెళ్తున్నారని చెప్పారు. దేశం కోసం బీజేపీతో కలిసి పనిచేస్తామన్నారు. ఇటీవల బీజేపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడైన నితిన్ నబీన్‌తో శుక్రవారం ఢిల్లీలోని బిహార్ భవన్‌లో సీఎం దాదాపు 20 నిమిషాలు భేటీ అయ్యారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో కలిసి మీడియాతోనూ మాట్లాడారు. యువకుడైన నితిన్ బిహార్ ఎన్నికల్లో వరుసగా గెలుస్తూ వస్తున్నారని.. ఆయన ఈ పదవి చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. మోదీ భారత్ బ్రాండ్‌ను ప్రపంచవ్యాప్తంగా చాటి చెబుతున్నారని.. భారత్‌కు గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు.


బీజేపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబీన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం చంద్రబాబు

జగన్ అక్రమాస్తుల కేసులు మళ్లీ మొదటికి..!

హైదరాబాద్, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు సంబంధించిన అక్రమాస్తుల కేసులు మళ్లీ మొదటికి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టు ప్రధాన న్యాయాధికారి టి.రఘురాం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కె.పట్టాభిరామారావు నియమితులయ్యారు. శుక్రవారం ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులిచ్చారు.

జగన్‌ను కీర్తిస్తూ కోర్టు వద్ద చెవిరెడ్డి పాట

విజయవాడ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణంలో నిందితుడిగా ఉన్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి కోర్టుకు వచ్చిన ప్రతిసారి ఏదో విధంగా హల్‌చల్ చేస్తూనే ఉన్నారు. శుక్రవారం చెవిరెడ్డిని రిమాండ్ పొడిగింపు నిమిత్తం సిట్ పోలీసులు విజయవాడ జైలు నుంచి కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టులోకి వెళ్లే సమయంలో జగన్‌ను కీర్తిస్తూ ఆయన పాట పాడుతూ ముందస్తుగా పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు.

కల్తీ నెయ్యి కేసులో సుబ్రహ్మణ్యానికి చుక్కెదురు

తిరుపతి(నేరవిభాగం), డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): కల్తీ నెయ్యి కేసులో టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ విభాగం మాజీ జీఎం సుబ్రహ్మణ్యం బెయిల్ పిటిషన్‌ను నెల్లూరు ఏసీబీ కోర్టు కొట్టివేసింది. పది రోజుల కిందట ఆయన తరఫున నెల్లూరు ఏసీబీ కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలైంది. దానిపై గత మంగళవారం విచారణ జరిగింది. సిట్ తరఫున ఏపీపీ జయశేఖర్ వాదనలు వినిపించారు. వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేసిన ఏసీబీ కోర్టు న్యాయాధికారి శుక్రవారం నిర్ణయం ప్రకటించారు. ఏపీపీ వాదనలతో ఏకీభవిస్తూ.. సుబ్రహ్మణ్యం బెయిల్ పిటిషన్‌ను కొట్టివేశారు.

విచారణకు అర్జున్‌రెడ్డి హాజరు

గుడివాడ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, వారి కుటుంబసభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టుల కేసులో.. వైసీపీ అధ్యక్షుడు జగన్ సమీప బంధువు అర్జున్‌రెడ్డి శుక్రవారం విచారణకు హాజరయ్యారు. ఈ నెల 8న ఇచ్చిన 41ఏ నోటీసుల మేరకు అర్జున్‌రెడ్డి విచారణకు వచ్చారని, తదుపరి విచారణ కొనసాగుతుందని గుడివాడ టూటౌన్ సీఐ హనీశ్ తెలిపారు.

మద్యం నిందితులకు 2 వరకూ రిమాండ్ పొడిగింపు

విజయవాడ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న తొమ్మిది మందికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. విజయవాడ, గుంటూరు జిల్లా జైళ్లలో ఉన్న కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెరుకూరి వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్య, నవీన్‌కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్, అనిల్ చోక్రా, రోణక్ కుమార్‌ను సిట్ పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. వారికి జనవరి 2 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ న్యాయాధికారి పి.భాస్కరరావు ఆదేశాలు ఇచ్చారు.

మాజీ ఎంపీ గోరంట్లకు నోటీసులు

తాడేపల్లి టౌన్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): మంత్రి లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో వైసీపీ నాయకుడు, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు తాడేపల్లి పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన ఓ ప్రెస్‌మీట్‌లో లోకేశ్‌పై ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని, తాడేపల్లికి చెందిన టీడీపీ కార్యకర్త నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి తాడేపల్లి సీఐ కల్యాణ్‌రాజు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మాజీ ఎంపీ శుక్రవారం తాడేపల్లి పోలీసు స్టేషన్‌కు వచ్చి నోటీసు తీసుకున్నారు.

టీటీడీ కాంప్లెక్స్‌లో వైసీపీ నేత హల్‌చల్

తిరుపతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): వైసీపీ అధికార ప్రతినిధి పసుపులేటి సురేశ్... టీటీడీ కాంప్లెక్స్‌లో మద్యం మత్తులో తూగుతూ ఉన్న వీడియోలు వైరల్‌గా మారాయి. టీటీడీకి చెందిన శ్రీదేవి కాంప్లెక్స్‌లో పట్టపగలే ఆయన ఒళ్లు తెలియకుండా మద్యం మత్తులో తూలడం, పక్కనే బీరు బాటిల్ ఉండడం, వాంతులు చేసుకోవడం.. ఆయనకు మరొకరు సాయం చేస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయి. దీంతో అందులో ఉన్నది తాను కాదంటూ సురేశ్ వీడియో విడుదల చేశారు. కూటమి ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందువల్లే కుట్రపూరితంగా మార్ఫింగ్ చేసిన వీడియోను వైరల్ చేశారని ఆరోపించారు.

పరకామణిని ప్రక్షాళన చేయండి

- ఏఐ తదితర సాంకేతికతలను వినియోగించండి
- ఈ మేరకు రెండు దశల్లో సంస్కరణలు చేపట్టండి
- టీటీడీకి హైకోర్టు కీలక ఆదేశాలు... విచారణ 26కు వాయిదా

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): తిరుమల పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను సమూలంగా ప్రక్షాళన చేయాలని టీటీడీని హైకోర్టు ఆదేశించింది. కానుకల లెక్కింపులో ఏఐ, అత్యాధునిక యంత్రాలను వినియోగించడం ద్వారా మానవ ప్రమేయాన్ని తగ్గించవచ్చని సూచించింది. హుండీల సీలింగ్, రవాణా, డీ సీలింగ్, లెక్కింపు, ఖాతాల నిర్వహణ విషయంలో పాత విధానాలనే అనుసరించడం సరికాదని అభిప్రాయపడింది. దీనివల్ల దొంగతనాలు, అవినీతి, నిధుల దుర్వినియోగానికి అవకాశం కలుగుతోందని తెలిపింది. పరకామణికి సంబంధించి రెండు దశల్లో సంస్కరణలు చేపట్టాలని, ఇందుకోసం తక్షణ, శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని టీటీడీని ఆదేశించింది. తక్షణ సంస్కరణలో భాగంగా., హుండీ సీలింగ్, రవాణా, లెక్కింపు విషయంలో తక్షణం చేపట్టాల్సిన భద్రతా చర్యలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని నిర్దేశించింది. శాశ్వత సంస్కరణలో భాగంగా కానుకలను వర్గీకరించడం, విదేశీ కరెన్సీని గుర్తించడం, విలువైన లోహాలు, రాళ్లు వేరు చేసేందుకు ఏఐ, అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, దీనికోసం సాంకేతిక నిపుణులను నియమించుకోవాలని సూచించింది. టీటీడీకి సహాయం అందించేందుకు ఆయా రంగాల్లో అపార అనుభవం ఉన్న శ్రీవారి భక్తులు ప్రపంచవ్యాప్తంగా అధిక సంఖ్యలో ఉన్నారని పేర్కొంది. శాశ్వత ప్రణాళికపై ఎనిమిది వారాల్లోపు ముసాయిదా రూపొందించి, దానిని కోర్టుకు సమర్పించాలని టీటీడీకి స్పష్టం చేసింది. నిందితుడు రవికుమార్, అతని కుటుంబ సభ్యుల ఆస్తులు వేరొకరికి బదలాయింపు, రిజిస్ట్రేషన్ వివరాలను సీల్డ్ కవర్‌లో వారంలోపు సమర్పించాలని ఏసీబీ డీజీని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు.

ఉత్తర్వుల్లో ఏముందంటే...: "శ్రీవారికి హుండీలో భక్తులు వేసే కానుకలు, వారి విశ్వాసానికి ప్రతీకగా భావించాల్సి ఉంటుంది. ఆర్థిక విలువ కంటే వాటిని భక్తులు ఎంత భక్తి భావంతో సమర్పించారనేదే చూడాలి. దర్శనం, పూజలు, సేవలు, నైవేద్యం, ప్రసాదాల తయారీ, కానుకల లెక్కింపును టీటీడీ పాలకమండలి చూస్తుంది. వీటిల్లో ఏదైనా లోపం జరిగితే, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. ధర్మకర్త మండలి సాక్షాత్తూ దైవం తరపున బాధ్యతలు నిర్వహిస్తోంది. భక్తుల మత పరమైన మనోభావాలను పరిరక్షించాల్సిన నైతిక, ధార్మిక బాధ్యత దీనిపై ఉంది. ఇందులో ఎలాంటి లోపం జరిగినా ధర్మకర్తల మండలి తన బాధ్యతను నిర్వర్తించడంలో విఫలమైనట్లే"నని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

అంతర్జాతీయ సైన్స్ ఒలింపియాడ్స్-2025లో

- నారాయణ విద్యార్థుల ప్రతిభ... 13 పతకాలు సొంతం

హైదరాబాద్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సైన్స్ ఒలింపియాడ్స్-2025లో నారాయణ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకున్నారు. వివిధ విభాగాల్లో ప్రాతినిధ్యం వహించిన 27 మందిలో 13 మంది పతకాలు సాధించారు. వీరిలో ఏడుగురు స్వర్ణ, ఆరుగురు రజత పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ సింధూర నారాయణ ఆయా విద్యార్థులను అభినందించి మాట్లాడారు. సరైన మార్గదర్శకత్వం, పట్టుదల ఉంటే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అద్భుతాలు సృష్టిస్తారని చెప్పారు. మరో డైరెక్టర్ శరణి నారాయణ మాట్లాడుతూ.. ఈ విజయం వెనుక ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణతో పాటు అధ్యాపకుల నిరంతర తోడ్పాటు ఉందన్నారు.

రాష్ట్రంలో కొత్తగా 'హరిత గోపాలం'

- నీటి వసతి ఉన్న భూముల్లో గడ్డి పెంపకం
- ఉపాధి హామీ(వీబీజీ-రామ్‌జీ)తో అనుసంధానం

అమరావతి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పశుగ్రాసం కొరత తీర్చే లక్ష్యంతో 'హరిత గోపాలం' పేరుతో పశుగ్రాసాలను పెంచే నర్సరీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(వీబీజీ-రామ్‌జీ) కింద పశుసంవర్ధకశాఖ సమన్వయంతో పశు గ్రాసాలను అభివృద్ధి చేయనుంది. ఈ మేరకు గ్రామీణాభివృద్ధిశాఖ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. వ్యక్తిగత, సామాజిక, సంస్థాగతస్థాయిలో పశుగ్రాస క్షేత్రాలు, నర్సరీల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వనుంది. నీటి వసతి ఉన్న వ్యక్తిగత, ప్రభుత్వ ఖాళీ భూముల్లో బహువార్షిక పశుగ్రాసం సాగుకు అనుమతివ్వనున్నారు.

రాయితీపై ఆలయాలకు దేవతా విగ్రహాలు

- తెలుగు రాష్ట్రాలకు టీటీడీ సువర్ణావకాశం

తిరుమల, డిసెంబరు19(ఆంధ్రజ్యోతి): హిందూ ఆలయాలకు మైక్‌సెట్, గొడుగులు, పంచలోహ, రాతి విగ్రహాలతో పాటు శేషవస్త్రాలను రాయితీపై ఇవ్వనున్నట్టు టీటీడీ ప్రకటించింది. నిబంధనలకు అనుగుణంగా డీడీతో పాటు పూర్తిచేసిన దరఖాస్తులను కార్యనిర్వాహణాధికారి, టీటీడీ పరిపాలన భవనం, కేటీ రోడ్డు, తిరుపతి అనే చిరునామాకు పంపాలని సూచించింది. అదనపు సమాచారం కోసం భక్తులు 0877- 2264276 నంబరులో సంప్రదించవచ్చని తెలిపింది. విగ్రహాలు.. రాయితీలు ఇలా.. శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల రాతి విగ్రహాలను 5 అడుగుల వరకు టీటీడీ ఉచితంగా అందిస్తుంది. మిగిలిన దేవతా విగ్రహాలను 75 శాతం రాయితీపై వివిధ వర్గాల వారికి అందజేయనుంది. వీటిని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికైతే పూర్తిగా ఉచితంగానే అందిస్తారు. పంచలోహ విగ్రహాలైతే తెలుగు రాష్ట్రాలోని ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి 90 శాతం, ఇతర వర్గాలకు 75శాతం రాయితీ అందిస్తారు. దేవతామూర్తుల రాతి, పంచలోహ విగ్రహాల పేర్లు, కొలతలతో కార్యనిర్వాహణాధికారి, టీటీడీ పేరుతో ఆలయ అభ్యర్థన లేఖ పంపాలి. తహసీల్దార్ లేదా అసిస్టెంట్ కమిషనర్ సిఫారసు లేఖ, ఆలయ బ్లూ ప్రింట్ ఏ4 సైజ్‌లో, అవసరమైన విగ్రహాల డ్రాయింగ్, ఒరిజినల్ ఆలయ ఫొటో, దరఖాస్తుదారు ఆధార్‌ను జత చేయాలి. ఎంఈవో లేదా డీఈవోలతో ఆమోదం పొందిన విద్యాసంస్థలకు సరస్వతీ దేవి రాతి విగ్రహాన్ని 50 శాతం రాయితీతో ఇస్తారు. మఠాలు, ట్రస్టులు, ఆశ్రమాలకూ 50 శాతం రాయితీతో దేవతామూర్తుల విగ్రహాలను అందించనున్నారు.

టీ నక్సల్స్ ఇంకా అడవుల్లో ఎందుకు?

- లొంగుబాటుకు డెడ్‌లైన్ మార్చి 31: తెలంగాణ డీజీపీ

హైదరాబాద్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఇతర రాష్ట్రాలకు చెందిన మావోయిస్టులు మన దగ్గరకు వచ్చి లొంగిపోతుంటే.. మన రాష్ట్రానికి చెందిన మావోయిస్టు అగ్రనేతలు ఇంకా అడవుల్లోనే ఎందుకు ఉంటున్నారని డీజీపీ శివధర్‌రెడ్డి ప్రశ్నించారు. మావోయిస్టుల లొంగుబాటు, అరెస్టులకు సంబంధించి కేంద్రం, రాష్ట్రాల మధ్య డెడ్‌లైన్లు వేర్వేరుగా ఉండవని డీజీపీ చెప్పారు. ఒకటే డెడ్‌లైన్ అని, అది వచ్చే ఏడాది మార్చి 31 అని స్పష్టం చేశారు. అప్పటి వరకు లొంగుబాటుకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జనజీవన స్రవంతిలో కలవాలని సూచించారు. లేదంటే ఆ తర్వాత పరిస్థితులు ఇప్పటిలాగా ఉండవని మావోయిస్టులను హెచ్చరించారు. శుక్రవారం 41 మంది మావోయిస్టులు, 24 ఆయుధాలు, మందుగుండు సామగ్రితో డీజీపీ కార్యాలయంలో శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు లొంగిపోవడానికి వస్తున్న మావోయిస్టులకు సురక్షిత మార్గం కల్పిస్తున్నామన్నారు. శుక్రవారం లొంగిపోయిన 41 మందిలో ఇద్దరు మాత్రమే తెలంగాణ రాష్ట్ర కమిటీకి చెందిన వారున్నారని, ఇంకా 36 మంది అజ్ఞాతంలోనే ఉన్నారని తెలిపారు. వారిలో ఆరుగురే తెలంగాణ వారని, మిగతా 30 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారని వివరించారు.

ప్రాంతీయ భాషలను దెబ్బతీస్తే ఉపేక్షించేది లేదు

- అన్ని భాషలనూ గౌరవించాలి: నటుడు ప్రకాశ్‌రాజ్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఉత్తర భారతంలో చాలా రాష్ట్రాల వారికి హిందీ మాత్రమే వచ్చని, ఇతర భాషలు రావని.. దీంతో వాళ్లు దక్షిణాది రాష్ట్రాలపై హిందీని బలవంతంగా రుద్దాలని ప్రయత్నిస్తున్నారని సినీ నటుడు ప్రకాశ్‌రాజ్ అన్నారు. దక్షిణాదిభాషలను, సంస్కృతిని దెబ్బతీయాలని చూస్తూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. జూబ్లీహిల్స్‌లో శుక్రవారం 'దక్షిణ భారత భాషలు : గుర్తింపు, రాజకీయాలు' అనే అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో ఆయన పాల్గొన్నారు. సీనియర్ సంపాదకుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ..దేశంలో భాష ఒక గుర్తింపుగానే కాకుండా రాజకీయ మౌలిక సదుపాయంగా పనిచేస్తుందన్నారు.

గోదావరి పుష్కరాలకు 3 వేల కోట్లు.!

- ఏడాదిన్నర ముందుగానే ఏర్పాట్లకు సన్నాహాలు
- ఆరు జిల్లాల్లో 500కు పైగా స్నాన ఘాట్లు
- పది కోట్ల మందికి పైగా వస్తారని అంచనా
- అందుబాటులో 5 వేల బస్సులు.. 2,800 రైళ్లు ఉంచాలని నిర్ణయం
- కార్యదర్శుల కమిటీతో సీఎస్ తొలి సమీక్ష

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): పన్నెండేళ్లకోసారి వచ్చే గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. 2027 జూన్‌లో జరిగే పుష్కరాలకు ఏడాదిన్నర ముందు నుంచే ప్రణాళికలు వేస్తోంది. ఏలూరు, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి, అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో 500 పైగా ఘాట్‌లు సిద్ధం చేయాలని భావిస్తున్నారు. 2015 పుష్కరాల్లో 485 స్నాన ఘాట్‌లను అప్పటి టీడీపీ ప్రభుత్వం నిర్మించింది. వీటిలో కొన్నింటికి మరమ్మతులు చేస్తే సరిపోతుంది. మరికొన్నింటికి పునర్నిర్మించాల్సి ఉంది. ఈసారి మొత్తం పుష్కరాల నిర్వహణకు దాదాపు రూ. 3 వేల కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 2015లో సుమారు రూ. 1,400 కోట్లు ఖర్చు చేయగా, ఇందులో కేంద్రం కొంత మేర సహాయం అందించింది. ఈసారి కేంద్రం నుంచి మెజార్టీ వాటా రప్పించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇక 2015లో 4.50 కోట్ల మంది భక్తులు పుష్కర స్నానాలు ఆచరించగా, 2027 పుష్కరాలకు 10 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీనికి అనుగుణంగానే ఏర్పాట్లు చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పాత ఘాట్లు ఎలా ఉన్నాయో తనిఖీ చేయాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. కొత్త ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించింది. ముందుగా ఘాట్ల నిర్మాణ పనుల టెండర్లకు సిద్ధమవుతోంది. అలానే పుష్కరాలు జరిగే ఆరు జిల్లాల్లో ప్రముఖ దేవాలయాలకు భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో.. దానికి తగ్గట్లు ఏర్పాట్లకు ఇప్పటి నుంచే అంచనాలు వేస్తున్నారు. ఆయా ఆలయాల్లో మరమ్మతులతో పాటు భక్తుల సౌకర్యార్థం కొత్త నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందుకు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్లను ప్రభుత్వం కోరింది. పిండ ప్రదానాలకు ప్రత్యేక ఘాట్లు సిద్ధం చేయాలని నిర్ణయించింది. పురోహితులను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తోంది.

రవాణా సౌకర్యాలపైనా కసరత్తు

పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం 5 వేల బస్సులు, దాదాపు 2,800 రైళ్లు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని సీఎస్ కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 12 తేదీ వరకూ 12 రోజుల పాటు జరిగే పుష్కరాలపై ఏర్పాటైన కార్యదర్శుల కమిటీ శుక్రవారం సచివాలయంలో ఆయన అధ్యక్షతన సమావేశమైంది. సీఎస్ మాట్లాడుతూ, "ఏర్పాట్ల పర్యవేక్షణకు మంత్రుల బృందం, కార్యదర్శుల బృందంతో పాటు రాష్ట్ర ఆరోగ్య శాఖ కమిషనర్ జి.వీరపాండియన్‌ను ప్రభుత్వం ప్రత్యేక అధికారిగా నియమించింది. ఇప్పటి నుంచే ఆయా శాఖలు, జిల్లాల వారీగా తగిన కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలి. జిల్లా స్థాయిలో కూడా కలెక్టర్లు కమిటీలను ఏర్పాటు చేసుకుని పనులను పర్యవేక్షణ చేయాలి. ఘాట్లను గుర్తించడం, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, వైద్య శిబిరాలు, భద్రత, జనసమూహ నిర్వహణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర సేవల సమన్వయంపై వివరణాత్మక డీపీఆర్‌లను కలెక్టర్లు సిద్ధం చేసి పంపాలి" అని ఆదేశించారు. గోదావరి నది అల్లూరి జిల్లా గుండాల వద్ద రాష్ట్రంలోకి ప్రవేశిస్తుందని, అక్కడ మొదటి స్నానఘాట్ ఉంటుందని దేవదాయ శాఖ సెక్రటరీ హరిజవహర్ లాల్ తెలిపారు.

24 మీటర్లు దాటితేనే బహుళ అంతస్తులు

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణాల్లో 24 మీటర్ల ఎత్తు దాటిన భవన నిర్మాణాలనే ఇక నుంచి బహుళ అంతస్తులుగా గుర్తించనున్నారు. ఆ మేరకు మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ.. ఏపీ బిల్డింగ్ నిబంధనలను సవరిస్తూ శుక్రవారం తుది నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇప్పటివరకు 18 మీటర్లు ఎత్తు దాటిన భవనాలనే బహుళ అంతస్తులుగా గుర్తిస్తున్నారు. స్థిరాస్తి, వ్యాపార సంఘాల విజ్ఞప్తి మేరకు 24 మీటర్లు దాటిన భవనాలను బహుళ అంతస్తులుగా గుర్తించేలా అగ్నిమాపక చట్టంలో సవరణల ఆధారంగా మున్సిపల్ భవన నిర్మాణాల నిబంధనల్లోనూ మార్పులు చేశారు.

22 నుంచి పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణ

విజయవాడ సిటీ, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నూతనంగా ఎంపిక చేసిన పోలీసు కానిస్టేబుళ్లకు సివిల్, ఏపీఎస్పీ విభాగంలో ఈ నెల 22 నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నట్లు డీజీపీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని 21 పోలీస్ ట్రైనింగ్ కాలేజీలు(పీటీసీ), జిల్లా శిక్షణ కేంద్రాలు(డీటీసీ), బెటాలియన్ ట్రైనింగ్ కేంద్రాలు(బీటీసీ)లలో ఈ శిక్షణ ప్రారంభమవుతుందని వివరించారు. అభ్యర్థులు 21న వారికి కేటాయించిన శిక్షణ కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు. దీనికి సంబంధించిన వెబ్‌సైట్‌ను డీజీపీ ప్రారంభించారు.

జనవరిలో జాబ్ క్యాలెండర్

- ఉద్యోగాలు సాధించడానికి అకడమిక్స్‌తో ఇండస్ట్రీ అనుసంధానం
- నైతిక విలువలపై చట్టం తెచ్చే యోచన
- మహిళలను అందరూ గౌరవించాలి
- విద్యావంతులు, యువకులు రాజకీయాల్లో రావాలి: లోకేశ్
- 'హలో లోకేశ్'లో విద్యార్థులతో ముఖాముఖీ



రాజమహేంద్రిలో ప్రభుత్వ కాలేజీ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విద్యార్థులతో మంత్రి లోకేశ్ ముఖాముఖి

రాజమహేంద్రవరం, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి లోకేశ్ అన్నారు. ఐదేళ్లలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో శుక్రవారం ఆయన విస్తృత పర్యటన చేశారు. ఆర్ట్స్ కాలేజీలో ప్రారంభోత్సవాలు చేసి విద్యార్థులతో హలో లోకేశ్ కార్యక్రమంలో ముఖాముఖి నిర్వహించారు. ఆదికవి నన్నయ్య వర్సిటీలో పలు భవనాలు ప్రారంభించారు. అనంతరం రాజమండ్రి, రాజానగరం నియోజకవర్గాల కార్యకర్తల సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఆర్ట్స్ కాలేజీలో హలో లోకేశ్ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. 150 కేసులు వేసినా 150 రోజుల్లో డీఎస్సీ పూర్తి చేశామని, 16 వేలమందికి ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. ఇటీవల 6 వేలమందికి కానిస్టేబుల్ ఉద్యోగాలిచ్చామని చెప్పారు. గూగుల్ డేటా సెంటర్, రిలయన్స్ డేటా సెంటర్ రానున్నాయని, ప్రఖ్యాత ఐటీ సంస్థ కాగ్నిజెంట్‌లో 25 వేల ఉద్యోగాలు ఇస్తామని తెలిపారు. 2047కి వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని మోదీ పనిచేస్తున్నారని, మనం స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. విద్యావంతులు, యువకులు రాజకీయాల్లో రావాలని అన్నారు.

పరిశ్రమలకు పనికొచ్చేలా విద్య

"ప్రతి విద్యార్థి జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి. దానికి సాధన చేయాలి. డిగ్రీ చదివే సమయంలోనే ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి. గ్రాడ్యుయేట్ అయి బయటకు వచ్చినపుడు ఉద్యోగం విషయంలో కొంచెం ఇబ్బంది పడుతున్నారు. దానికి ప్రధాన కారణం ఇండస్ట్రీ అకడమిక్‌తో అనుసంధానం కాకపోవడమే. సర్వేపల్లి రాధాకృష్ణ వంటి గొప్పవారు పాఠాలు చెప్పిన కాలేజీ ఇది. 173 ఏళ్ల చరిత్ర ఉంది. రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి వికేంద్రీకరణ అనే స్టాండ్ తీసుకున్నాం. ఒక్కో జిల్లాలో ఒక్కో పరిశ్రమ రావాలి. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యూవబుల్ ఎనర్జీ, చిత్తూరు, కడపలలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, వైద్య పరికరాలను ప్రోత్సహిస్తున్నాం. గోదావరి ప్రాంతాల్లో ఆక్వాను ప్రోత్సహించాలి. చదువు కూడా ఆయా పరిశ్రమలకు పనికి వచ్చేలా ఉండాలి. సుమారు 22 క్లస్టర్లు ఉన్నాయి. ఇండస్ట్రీని అకడమిక్‌కు కనెక్ట్ చేయనున్నాం. ప్రధాని మోదీ పీఎం ఇంటర్న్‌షిప్ రూపొందించారు. అందులో గతంలో మనం కొంచెం వెనకబడ్డాం. విద్యార్థిగా యూరప్‌లో ఎండాకాలం సెలవుల్లో పనిచేశాను. రియల్ లైఫ్ ఎర్నింగ్ వచ్చింది. అదేలక్ష్యంగా పనిచేస్తున్నాం" అని అన్నారు.

విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి..

నైతిక విలువలపై పుస్తకాలు

స్త్రీలను గౌరవించాలని పదేపదే చెబుతున్నారే కానీ సోషల్ మీడియాలో ఇబ్బంది ఉంది. మరి ఎలా? - విద్యార్థిని శ్రీదేవి

లోకేశ్: చెల్లీ.. సమాజంలో ఒక మహిళను అవమానిస్తే ఎంత బాధపడుతుందో నేను కళ్లారా చూశాను. నా తల్లిని అవమానించినప్పుడు ఎంత ఇబ్బంది పడ్డారో చూశా. మహిళలను ఎలా గౌరవించాలో ఇంట్లో మనకు అమ్మానాన్న నేర్పించారు. దానిని ఒక ఉద్యమంగా చేయాలనే ఆలోచన ఉంది. చాలా మంది ఎదుటి వ్యక్తిని కించపరిచేటప్పుడు గాజులు తొడుక్కున్నావా.. చీరకట్టావా.. అమ్మాయిలా ఏడవద్దు అని అంటుంటారు. వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. నైతిక విలువలు చాలా అవసరం. చాగంటి కోటేశ్వరరావు ప్రసంగాలు లక్షలాది మంది వింటారు. అటువంటి వ్యక్తికి క్యాబినెట్ ర్యాంకు ఇచ్చి సలహాదారుగా పెట్టుకున్నాం. కరికులమ్‌తో పాటు నైతిక విలువల మీద మీద పుస్తకాలు రూపొందిస్తున్నాం. ప్రతి శనివారం క్లాస్ ఏర్పాటు చేస్తాం. ఒక చట్టం తీసుకొస్తే బావుంటుందని బలంగా నమ్ముతున్నా. సినిమాలు, టీవీ షోలలో కూడా మహిళను కించపరుస్తూ ఒక మాట అన్నా సీరియస్ యాక్షన్ ఉండే విధంగా ఒక చట్టం తీసుకురావాలని ఉంది.

ఇంట్లో లాండ్రీ పనులు చేశాం

మీది ఎరేంజ్డ్ మ్యారేజ్ కదా.. ఇవాళ లవ్ మ్యారేజ్‌లు సక్సెస్ కావడం లేదు.. మీ జీవితం ఎలా ఉంది? - ఓ విద్యార్థి

లోకేశ్: మాది పెద్దలు కుదిర్చిన వివాహం. నాకు పెళ్లయి 19 ఏళ్లయింది. పెళ్లయిన తర్వాత అమెరికాలో కొంతకాలం ఉన్నాం. లాండ్రీ పనులు ఇద్దరం కలిసి చేశాం. లైఫ్‌లో ప్రతిదీ గివ్ అండ్ టేక్‌గా ఉండాలి. ఇవాళ జనరేషన్‌లో ప్రతీ చిన్న విషయానికి డిజగ్రిమెంట్లు వస్తున్నాయి. తల్లిదండ్రులు, అవ్వాతాతలను చూసి నేర్చుకోవాలి. ప్రపంచంలో అతి తక్కువ విడాకుల కేసులు మన దేశంలోనే.

ట్రోల్ చేసినా పట్టించుకోలేదు

మీరు లావుగా ఉండేవారు. మిమ్మల్ని గతంలో కొందరు ట్రోల్ చేసినప్పుడు బాధపడ్డారా? ఏదైనా ఒత్తిడికి గురయ్యారా? ఇవాళ చాలా ఫిట్‌గా ఉన్నారు. - విద్యార్థి కార్తికేయ

లోకేశ్: లైఫ్ ఈజ్ జర్నీ.. ఈజ్ నాట్ డెస్టినేషన్. సమాజంలో సాధించాలని గోల్ పెట్టుకుని పరిగెట్టాను. ట్రోల్ చేసినా పట్టించుకోలేదు. నేను భయపడలేదు. సమస్యలను మనం చాలెంజ్‌గా తీసుకోవాలి.

అమ్మ కొట్టిందా? విద్యార్థిని హర్షవర్థిని

లోకేశ్: అమ్మే నా స్థాయికి కారణం అమ్మ దగ్గర నుంచి చాలా నేర్చుకోవాలి.. అమ్మకు చెప్పలేని పని ఏదీ చేయకూడదు.. ఇది చాగంటి చెప్పారు. చిన్నప్పుడు తప్పు చేస్తే అమ్మ గట్టిగానే కొట్టేది. అమ్మ ప్రేమ అన్ కండిషనల్. అమ్మ వద్ద క్రమశిక్షణ నేర్చుకున్నా. అమ్మే నా స్థాయికి కారణం.

మిమ్మల్ని ఎవరైనా ర్యాగింగ్ చేశారా? - విద్యార్థి భరత్

లోకేశ్: నీవే నన్ను ర్యాగింగ్ చేస్తున్నట్టు ఉన్నావు (నవ్వుతూ). ర్యాగింగ్ లేదు. ఫ్రెండ్లీగా సరదాగా ఉండేవాళ్లం. నా లైఫ్ పార్టనర్ బ్రాహ్మణి ఉంది. అనవసరంగా చిచ్చు పెట్టకురా బాబు. ఆమె నా ఫస్ట్ అండ్ లాస్ట్ క్రష్.

సభకు వ్యాఖ్యాతగా వ్యవహరించిన లెక్చరర్ ఎన్.శ్రీనివాస్.. సార్ అని లోకేశ్‌ను పిలవగా.. 'గురువు గారూ లోకేశ్ అని పిలవండి. సార్ అని సంభోదించడం కరెక్ట్ కాదు' అని అన్నారు.

చట్టాన్ని ఉల్లంఘించినవారిని వదలం

'ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు బాగా తెలుసు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎవరినీ కూటమి ప్రభుత్వం వదలిపెట్టదు' అని లోకేశ్ అన్నారు. రాజమహేంద్రవరం చెరుకూరి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. 'రాష్ట్రంలో ఒక సైకో ఉన్నాడు. అభివృద్ధిలో పాల్గొన్నవారిని కూడా అరెస్ట్ చేస్తానంటున్నాడు. జగన్ రెడ్డి బెదిరింపులు మరోసారి ఆయన నైజాన్ని బయటపెట్టాయి. చంద్రబాబును 53 రోజులు ఇక్కడే జైలులో పెట్టాడు. ఏం సాధించారు. అరెస్ట్ చేస్తే మేం భయపడాలా? నీ కంటే ముందు చాలా మంది పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. వారందరి పరిస్థితి ఏమైందో అందరూ ఆలోచించాలి. పార్టీని భూస్థాపితం చేస్తామని కొందరు ప్రగల్భాలు పలికారు. తెలుగుజాతి ఉన్నంతవరకూ టీడీపీ ఉంటుంది. నేతలపై ఉన్న అక్రమ కేసులు ఎత్తివేయాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో చెప్పాం. టీడీపీలో అలక జబ్బు ఒకటి ఉంది. ఎమ్మెల్యేతో ఏవైనా ఇబ్బందులు ఉంటే కార్యకర్తలు అలక వహించడం కాదు. నాలుగు గోడల మధ్య పోరాడి పరిష్కరించుకోండి. అంతకూ వినకపోతే నాకు చెప్పండి' అని అన్నారు.

జగన్... యువతపై ఎందుకీ ద్వేషం?

ఐటీ కంపెనీల ఏర్పాటును వ్యతిరేకిస్తూ వైసీపీ తీసుకున్న వైఖరిని మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. 'ఏపీ యువతకు సుమారు లక్ష ఉద్యోగాలు కల్పించే టీసీఎస్, కాగ్నిజెంట్, సత్త్వ, రహేజా ఐటీ పార్కులను అడ్డుకునేందుకు వైసీపీ ప్రజా ప్రయోజన వాజ్యాలను దాఖలు చేసింది. జగన్... రాష్ట్ర యువత భవిష్యత్తుపై మీకు ఎందుకింత ద్వేషం' అని ప్రశ్నించారు.

రెవెన్యూలో ప్రజల సంతృప్తి పెరగాలి

- అవినీతి ఆరోపణలు రాకుండా పనిచేయండి
- సర్వీసు సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం
- 'రెవెన్యూ' సంఘాలకు మంత్రి అనగాని హామీ

అమరావతి, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రెవెన్యూ, సర్వే ఉద్యోగులపై తీవ్ర అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ఆ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాలకు వచ్చే ప్రజా ఫిర్యాదుల విషయంలో సంతకాల కోసం ఎందుకు ఒత్తిడి చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగని ఎక్కడైనా నిబంధన కానీ, ఉత్తర్వులు కానీ ప్రభుత్వం ఇచ్చిందా? అని ప్రశ్నించారు. అవినీతికి తావులేకుండా పనిచేసి ప్రజా సంతృప్తి స్థాయిని పెంచాలని సూచించారు. ప్రజల సంతృప్తిస్థాయి పెరిగితే.. రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో మాట్లాడి ఉద్యోగుల సర్వీసు సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ రెవెన్యూ, సర్వే ఉద్యోగ సంఘాలు, వాటి సంయుక్త కార్యాచరణ కమిటీల ప్రతినిధులు శుక్రవారం సచివాలయంలో మంత్రి అనగానిని కలిశారు. తమకు పదోన్నతులు కల్పించాలని కోరారు. రీ సర్వే పనుల్లో ఉండే తాము ప్రతి రోజూ సచివాలయానికి వెళ్లి హాజరు వేయించుకోవడం కష్టంగా ఉందని, ఎక్కడ పనిలో ఉంటే అక్కడే హాజరు వేసుకునేలా అవకాశం కల్పించాలని విన్నవించారు. ఇతర శాఖల విధులు అప్పగిస్తున్నారని, దీనివల్ల రెవెన్యూ పనులు నిలిచిపోతున్నాయని తెలిపారు. గ్రామ సచివాలయం పరిధిలో తమకు ఓ కంప్యూటర్‌ను ఏర్పాటు చేస్తే 'ఈ-ఆఫీస్' ఫైలు పనులు చేసుకుంటామన్నారు. తమవి 'టెక్నికల్ పోస్టులు'గా గుర్తించాలని సర్వే ఉద్యోగ సంఘం నేతలు కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి సిబ్బందిపై అవినీతి ఆరోపణలు ఎందుకొస్తున్నాయని ప్రశ్నించారు. గ్రామ సచివాలయల్లో ప్రజలు రెవెన్యూ అంశాల్లో పరిష్కారం కోరుతూ దరఖాస్తులు ఇస్తే సర్వేయర్, వీఆర్‌వోల సంతకాలు, ఇన్షియల్ కావాలని ఎందుకు ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఇలా చేయమని ఏ రూల్‌లో ఉంది? మీరెందుకు ఇలా చేస్తున్నారని మంత్రి ప్రశ్నించారు. అవినీతి ఆరోపణలకు ఆస్కారం లేకుండా పనిచేసి గ్రామ స్థాయిలో ప్రజల సంతృప్తిని పెంచేలా కృషిచేయాలని మంత్రి కోరారు.

అమరజీవి జలధార

- వాటర్‌గ్రిడ్‌కు పొట్టిశ్రీరాములు పేరు
- జేజేఎం పనులకు పెరవలిలో నేడు పవన్ శంకుస్థాపన

అమరావతి, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును అందరూ తలచుకునేలా కూటమి సర్కార్ చర్యలు తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు ఉద్దేశించిన జల్‌జీవన్ మిషన్(జేజేఎల్) వాటర్‌గ్రిడ్ పథకానికి అమరజీవి జలధార అని నామకరణం చేశారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని చివరి శ్వాస వరకు పోరాడిన పొట్టి శ్రీరాములు పేరును ప్రతి ఒక్కరూ తలచుకునేలా ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్ణయించారు.

అమరజీవి జలధార పోస్టర్ విడుదల

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించిన పనులకు శనివారం నిడదవోలు నియోజకవర్గం పెరవలి గ్రామంలో పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేయనున్నారు. శుక్రవారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పోస్టర్ విడుదల చేశారు. ఐదు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఐదు ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఉమ్మడి ప్రకాశం, చిత్తూరు, పల్నాడు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఈ ప్రాజెక్టులు అమలు చేస్తున్నారు. రూ.7910 కోట్లతో వచ్చే 30 ఏళ్లలో రూ.1.21 కోట్ల మంది దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే ప్రకాశం జిల్లాకు సంబంధించిన పనులకు మార్కాపురంలో శంకుస్థాపన చేశారు. శనివారం పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, ఏలూరు, కోనసీమ జిల్లాల పరిధిలో రెండు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. రూ.3050 కోట్లతో 23 నియోజకవర్గాల పరిధిలో 68 లక్షల మంది దాహార్తి తీరనుంది.

రాష్ట్రానికి మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే!

- ఖరగ్‌పూర్-కటక్-విశాఖపట్నం-అమరావతి
- 446 కి.మీ. మేర నిర్మించేందుకు ప్రతిపాదన

గుంటూరు, డిసెంబరు 19 (ఆంధ్రజ్యోతి): లాజిస్టిక్ హబ్‌గా అమరావతి రాజధానిని తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర-దక్షిణ రోడ్డు కనెక్టివిటీని ప్రతిపాదించింది. ఖరగ్‌పూర్-కటక్-విశాఖపట్నం-అమరావతి యాక్సెస్ కంట్రోల్డ్ నూతన గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించి డీపీఆర్‌ను రాష్ట్ర రోడ్డు, రవాణ శాఖ రూపొందిస్తోంది. దీనిని సాధ్యమైనంత త్వరగా కేంద్ర ఉపరితల, జాతీయ రహదారుల శాఖకు నివేదించి, ఆమోదం తీసుకొని టెండర్లు పిలవనుంది. సుమారు 446 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన ఈ రోడ్డు ఎలైన్‌మెంట్‌తో సరుకు రవాణ సులభతరంగా మారుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఈ ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ హైవే అమరావతి అవుటర్ రింగురోడ్డుకు కూడా కనెక్టివిటీ ఉంటుంది. ప్రస్తుతం కోల్‌కతా-చెన్నై ఎన్‌హెచ్-16 నానాటికి పెరిగిపోతున్న వాహనాల రద్దీని తట్టుకోలేకపోతున్నది. ఈ క్రమంలో అమరావతికి ఖరగ్‌పూర్, కటక్, విశాఖపట్నంతో కనెక్టివిటీని పెంచేందుకు ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొంటూ కేంద్రానికి నివేదించనున్నారు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే ఎలైన్‌మెంట్‌ను నూజివీడు, ఏలూరు, పోలవరం, అడ్డతీగల, చింతపల్లె, పాడేరు, సుంకి, పార్వతీపురం మన్యం మీదుగా కటక్, ఖరగ్‌పూర్ వరకు ప్రతిపాదించారు. ఎలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు, సవరణలు చేసి కేంద్రానికి నివేదించనున్నారు. కాగా, ప్రస్తుతం ఒంగోలు-కత్తిపూడి మధ్యన ఎన్‌హెచ్-16కి ప్రత్యామ్నాయంగా ఉన్న ఒంగోలు-కత్తిపూడి వయా చీరాల జాతీయ రహదారిని నాలుగు వరుసలకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలను పంపించింది. ఇది కూడా లాజిస్టిక్స్ రవాణాకు ఊతమిస్తుంది.

మదనపల్లెలో కిలో టమాటా 50

- దిగుబడిపై పొగమంచు దెబ్బ.. పెరిగిన డిమాండ్

మదనపల్లె టౌన్, డిసెంబరు 19(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా మదనపల్లె మార్కెట్‌లో ఒకటో రకం టమాటా కిలో రూ.50 పలికింది. ప్రస్తుత అన్ సీజన్‌లో లాభాలు రుచి చూడడం రైతులకు కాస్త ఊరటనిచ్చే అంశం. ఏటా మార్చిలో మొదలయ్యే టమాటా సీజన్ జూలైతో ముగిసేది. ఈమధ్య కాలంలో జిల్లాలోని మదనపల్లె, ములకలచెరువు మార్కెట్లకు నిత్యం 1000 నుంచి 2000 టన్నుల సరుకు విక్రయానికి వచ్చేది. ప్రస్తుతం అన్‌సీజన్ నడుస్తుండగా నాలుగు నెలలుగా ఈ మార్కెట్లకు రోజుకు 100-200 టన్నులు మాత్రమే విక్రయానికి వస్తున్నాయి. నవంబరులో మదనపల్లె మార్కెట్‌లో కిలో గరిష్ఠంగా రూ.66, కనిష్ట ధర రూ.25 పలికింది. తర్వాత ధరలు తగ్గుతూ రూ.35కు చేరుకున్నాయి. మళ్లీ ఈనెల 12 నుంచి పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం 102 టన్నులు రాగా, నాణ్యమైన టమాటా గరిష్ఠంగా కిలో రూ.50 ధర పలికింది. రెండో రకం టమాటా కనిష్ఠంగా కిలో రూ.28 ధర పలికింది. ములకలచెరువు మార్కెట్‌కు 128 టన్నులు రాగా, కిలో రూ.46 పలికింది. పొగమంచు కారణంగా టమాటా పంట దెబ్బతింటుండటంతో దిగుబడి తగ్గిపోయింది. ఢిల్లీ, కలకత్తా, తదితర ప్రాంతాల వ్యాపారులు రాకతో డిమాండ్ పెరిగి టమాటా ధర పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt.Ltd., Aamoda Press, Door no.1078, Vengalayapalem village, Guntur Rural Mandal, Guntur, Editor: N.Rahul Kumar Phone No: (0863)2512379,2512376, RNI no.APTEL/2003/9781. Managing Director : Vemuri Radha Krishna. Founder: K.L.N.Prasad.